30-01Pg1exHMNWJQEBPR:Layout 1 1/30/23 12:34 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM



సిఎం జగన్ నేడు ఢిల్లీకి 2వ
హురియత్ కేంద్ర కార్యాలయానికి సీల్ 5వ



విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
30-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 360, పేజీలు : 10+6 వెల : 6.50




ఒడిశా మంత్రిపై ఎఎస్ఐ

## కాల్పులు

### ఛాతీలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు

### చికిత్స పొందుతూ మంత్రి మృతి

**భువనేశ్వర్, జనవరి 29:** ఎఎస్ఐ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఒడిశా ఆరోగ్యశాఖమంత్రి నబకిషోర్‌దాస్ మృత్యువుతో పోరాడ్తూ తుది శ్వాస విడిచారు. ఝార్సుగుద జిల్లా బ్రజ్‌రాజ్ నగర్‌లోని గాంధీస్క్వేర్‌లో ఆదివారం ఉదయం నబకిషోర్‌దాస్‌పై ఆ రాష్ట్రానికి చెందిన ఎఎస్ఐ కాల్పులు జరిపాడు. ఓ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రి కారులోనుంచి దిగగానే ఎఎస్ఐ తుపాకీ తీసి నాలుగైదు రౌండ్ల కాల్పులు జరిపాడు. కిషోర్ ≫2

## టాప్ సిఎం నవీన్!

### రెండు మూడు స్థానాల్లో కేజ్రీవాల్, మమత

### తాజా సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలోని 30రాష్ట్రాల్లో ఉత్తమ, పరిపాలనా దక్షత కలిగిన సిఎంలను ఎంపికచేసే సర్వేలో ఒడిశాకు చెందిన నవీన్‌పట్నాయక్ ముందువరుసలో ఉన్నారు. ఈ 30 రాష్ట్రాల్లోను 14 రాష్ట్రాలు భారతీయ జనతాపార్టీ సొంతంగాను లేదా మిత్ర పక్షాల సాయంతో ప్రభుత్వాల్లో నడు ≫2

### ◉ గ్రామీణాభివృద్ధిలో

# ఉపాధి హామీ కీలకం

### ప్రతి పైరుకోసం బోరు ఏర్పాటు

### పటిష్టంగా మురుగునీటి పారుదల

### రహదారులకు వెంటనే మరమ్మతులు: సిఎం జగన్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ఉపాధి హామీకి పథకానికి కీలకంగా అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పథకం పరిధిలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నాడు, నేడు, రైతు భరోసా కేంద్రాలు, విలేజీ క్లినిక్‌లు తదితరపనులకు అవకాశం ఎక్కువగా ఇస్తోంది. గ్రామీణ కార్మికులు కచ్చితంగా పనిదినాలు కల్పించే దిశలో ఉపాధిహామీని అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంలో ఉపాధి హామీ పనులు అత్యంత నాణ్యాతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. పటిష్టమైన రహదారుల నిర్మాణం, మంచినీటి సరఫరా, గ్రామాల్లో పారిశుద్ద్యం, స్వచ్ఛా సంకల్పం కార్యక్రమాలు అన్ని నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో సాగునీటి కొరతను అధిగమించేందుకు చిన్న, సన్నకారు రైతాంగానికి చెందిన భూముల్లో జలకళ కింద బోర్లు విస్తారంగా వేయాలన్నారు. ఇందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున రిగ్గు అందుబాటులో ఉండాలన్నారు.

గ్రామీణ వికాసానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమంలో కార్యచరణలోఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్దిష్టవ్యవధిలో పూర్తికావాలన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ రహదారులను దారుణంగా



నిర్వహించిందన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణంలోను అలసత్వం ప్రదర్శించిందన్నారు. ఇందుకు భిన్నంగా మన ప్రభుత్వం చేపట్టిన రహదారుల పనులు వేగవంతంగా పూర్తికావాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, జగనన్న పచ్చతోరణం, వైఎస్సార్ జలకళ, గ్రామీణ ప్రాంతాల్లో క్లాప్ కింద కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మ ≫2




## మార్చి రెండోవారంలో

# అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు మార్చి రెండో వారంలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. తొలుత ఈ సమావేశాలను ఫిబ్రవరి నెలాఖరుకు ప్రారంభించి మూడు వారాలకుపైగా నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో మార్చి3.5 తేదిల్లో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ జరుగనుంది. ఈ హడావిడిలో ప్రభుత్వ అధికార యంత్రాంగం ఉంటుంది. ఈ క్రమంలో ఫిబ్రవరిలో సమావేశాలకు కొంత అధికారికపరమైన సహకారం లభించకపోవచ్చు. అందువలన గ్లోబల్ సమ్మిట్ తరువాతనే శాసన సభ సమావేశాలను పూర్తి స్థాయిలో చేపట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందంటున్నారు. మార్చి రెండవ వారంలో సమావేశాలను మొదలు పెట్టి నెలాఖరు వరకు కొనసాగించాలని ప్రభుత్వం అభిప్రాయడుతుంది. ఇందుకు అనుగుణంగా తాజా కార్యచరణను రూపొందిస్తున్నట్లు సమాచారం.

ఇందుకు సంబంధించి ప్రభుత్వరంగ శాఖల నుంచి నివేదికలను సీఎస్ కోరినట్లు సమాచారం ఈ సారి అసెంబ్లీ సమావేశాల్లో న్యాయశాస్త్ర సూచనలకు అనుగుణంగా రూపొందించిన పరిపాలనా వికేంద్రీకరణ బిల్లులతో సహా పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నది.



ఆదివారం శాంతిపురంలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

## జగన్ పాలనలో పెరిగిన ఆత్మహత్యలు

### టిడిపి నేత నారా లోకేష్

**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధిక ధరలు, పన్నులతో సిఎం జగన్‌రెడ్డి పేదవాళ్ల రక్తాన్ని పీల్చుతున్నారని రానున్న ఎన్నికల్లో ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం ≫2

## మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ కన్నుమూత



వట్టి వసంత్‌కుమార్ (ఫైల్)

**తాడేపల్లిగూడెం,జనవరి29,ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ (70) శనివారం అర్ధరాత్రి విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసారు. ఆదివారం ఉదయం ఆయన మృత దేహాన్ని స్వగ్రామమైన భీమడోలు మండలం పూళ్ల సమీపంలోని పల్లపూరు గ్రామానికి తీసుకువచ్చారు. పలువురు ప్రముఖులు, అభిమానులు వసంత్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లాలోని సుప్రసిద్ధమైన రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన

### పలువురు ప్రముఖుల నివాళులు

తాత పసల సూర్యచంద్రరావు 1952లో అలంపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా పని చేసారు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా సేవలు అందించారు. వసంత్ తండ్రి వట్టి వెంకటరంగ పార్ధసారధి డిసిసిబి ఛైర్మన్‌గా సేవలందించారు. అగ్రికల్చర్ బి.ఎస్.సి., ఎం.బి.ఎ. పూర్తి చేసిన వసంత్ కొంతకాలం అధ్యాపకునిగా పని చేసారు. రాజశేఖర్ రెడ్డి సహచరునిగా కాంగ్రెస్ పార్టీ రాజకీ ≫2


రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మల సంక్షేమం కోసం మన జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక..

వరుసగా మూడో ఏడాది..

"జగనన్న చేదోడు"

రాష్ట్ర వ్యాప్తంగా 3,30,145 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 330.15 కోట్ల ఆర్థిక సాయాన్ని పల్నాడు జిల్లా, వినుకొండలో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఈ 3 ఏళ్లలో కేవలం ఈ పథకం ద్వారా మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 927.39 కోట్లు..

ఒక్కొక్కరికీ, ఇప్పటి వరకు అందించిన సాయం రూ. 30,000

షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలకు ఏటా రూ. 10,000 చొప్పున నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటికే ఒక్కొక్కరికి రూ. 30,000 ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..




లంచాలకు, వివక్షకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా, గ్రామ/వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితా డిస్‌ప్లే చేసి, సోషల్ ఆడిట్ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక..

ప్రతి ఒక్కరికీ అర్హత ఉంటే మిస్ కాకుండా సాయం అందాలని తపన పడుతున్న జగనన్న ప్రభుత్వం..

అర్హులై ఉండి పొరపాటున, ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ జూన్, డిసెంబర్‌లలో లబ్ధిని అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం..

జగనన్న చేదోడు పథకం క్రింద ఇప్పటి వరకు అందించిన లబ్ధి..

| సంవత్సరం | లబ్ధిదారుల సంఖ్య | సాయం రూ. కోట్లలో |
|---|---|---|
| 2020-21 | 2,98,122 | 298.12 |
| 2021-22 | 2,99,116 | 299.12 |
| 2022-23 | 3,30,145 | 330.15 |
| మొత్తం | | 927.39 |

జగనన్న చేదోడుకు సంబంధించిన సహాయం, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1902 కు కాల్ చేయండి..

వెనుకబడిన తరగతుల సంక్షేమం - జగనన్న ప్రభుత్వ లక్ష్యం...

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు

గమనిక: "జగనన్న చేదోడు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 30 జనవరి, 2023 నాడు ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా వినుకొండలో బటన్ నొక్కి ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం శ్రీనగర్‌లో జోడోయాత్రలో రాహుల్ తదితరులు

# పెరిగిన ఆత్మహత్యలు

≫నారా లోకేష్ శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా మహిళలు, రైతులతో జరిగిన సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతుల మోట్లకు మీటర్లు తగిలించి రైతుల మెడకు ఉరితాళ్ళు వేస్తున్నారన్నారు. సిఎం జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో పాడి రైతులు కుదేలయ్యారన్నారు. సహకార డెయిరీలను మూసేశారన్నారు. 650కోట్ల ఆస్తులు గల చిత్తూరు డెయిరీని అమూల్ సంస్థకు కట్టబెట్టారన్నారు. ఆ సంస్థపై ఎందుకంత ప్రేమ? అని ప్రశ్నించారు. పాడి రైతుల పేరిట మూడు వేల కోట్లు అప్పులు తీసుకుని అమూల్‌కు కట్టబెడుతున్నారని విమర్శించారు. సంగం, విజయ, విశాఖడెయిరీలను సైతం అమూల్‌కు కట్టబెట్టలని చూస్తున్నారన్నారు. పాడి రైతులకు అన్ని విధాలా గతంలో చంద్రబాబునాయుడు అండగా నిలిచారన్నారు. మరలా అధికారంలో వస్తే రైతులకు రెండురూపాయలకే కిలో గడ్డిని సరఫరా చేస్తామన్నారు.

**రోడ్లపై తిరగాలంటే మహిళలకు భయం**

సిఎం జగన్‌రెడ్డి పాలనలో మహిళలు రోడ్లపై తిరగాలంటే భయపడుతున్నారని నారా లోకేష్ పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో 900మంది మహిళలపై దాడులు జరిగాయని, దిశ చట్టం ఏమైందని ప్రశ్నించారు. అధికారంలో వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన సిఎం జగన్‌రెడ్డి తన బినామీలతో జె బ్రాండ్ మద్యాన్ని విక్రయిస్తూ మహిళల తాళిబొట్లు తెంచుతున్నారని ఆరోపించారు. సిఎం జగన్‌రెడ్డి డోపిడీ విధానాలతో పేద, మధ్యతరగతి మహిళలు ఇబ్బందులకుగురవుతున్నారన్నారు.

# చికిత్సకు స్పందిస్తున్న తారకరత్న

## బెంగళూరు నారాయణ.. నిమ్‌హాన్స్ వైద్యుల పర్యవేక్షణలో తారకరత్న

## ఆస్పత్రికి చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్.. కల్యాణ్‌రామ్

## కర్ణాటక ఆరోగ్యశాఖమంత్రి సుధాకర్.. వైద్య నిపుణులతో భేటీ !

**కుప్పం, జనవరి 29 ప్రభవార్త:** సినీనటుడు నందమూరి తారకరత్న బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో తీవ్ర గుండెపోటుకుగురై చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఆదివారం ఉదయం తారకరత్న సోదరులు నటులు జూనియర్ ఎన్టీఆర్, నందమూరి కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ సతీమణి నందమూరి ప్రణీత, నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణిలు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. అక్కడ నుంచి నేరుగా నారాయణ హృదయాలయ ఆస్పత్రికి కర్ణాటక సిఎం బొమ్మై సూచనలతో కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్‌తో సహ జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు చేరుకున్నారు. నారాయణ హృదయాలయ వైద్యులతో చర్చించారు. తారకరత్నకు నారాయణ హృదయాలయ వైద్యులతో పాటు నిమ్‌హాన్స్‌కు చెందిన వైద్య నిపుణులు చికిత్స అందిస్తున్నారు. తారకరత్నను కలిసిన అనంతరం జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యుడిగా అన్నను చూశానన్నారు.అన్న తారకరత్న చికిత్సకు సహకరిస్తున్నారని అయితే ప్రమాదం నుంచి బయట పడినట్లు చెప్పలేమన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు. నారాయణ, ఎన్‌హెచ్ ఆస్పత్రుల వైద్యులు అన్నకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన కూడా పోరాడుతున్నారు. వైద్యంతో పాటు ఆయన ఆత్మబలం, మనోబలంతో పాటు అభిమానులు, తాతగారి ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు. త్వరలోనే అన్న త్వరగా కోలుకుని ఇదివరకు లాగే అందరితో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామన్నారు. నటుడు కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ అందరి అభిమానంతో తమ్ముడు త్వరగా కోలుకుని అందరి ముందుకు రావాలని మీరంతా దేవుణ్ణి ప్రార్థించాలని కోరారు. కాగా చిన్నపేగునుంచి అధికరక్తస్రావం అవుతుండడంతో పలుశరీర భాగాలకు రక్త ప్రసరణ ఆగినట్లు వైద్యులు పేర్కొన్నట్లు తెలిసింది. మరోవైపు మెదడుకు సంబంధించి సైతం తారకరత్నకు నిమ్‌హాన్స్ వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకు ముందు ఆదివారం ఉదయం నటుడు బాలకృష్ణ సైతం మీడియాతో మాట్లాడారు. ఇంటర్నల్ బ్లీడింగ్ కారణంగా స్టంట్ వేయడం లేదని వైద్యులు చాలా జాగ్రత్తగా మానిటరింగ్ చేస్తూ చికిత్స అందిస్తున్నారని తెలిపారు. విన్నటితో పోల్చితే ఇవాళ్టికి తారకరత్న మెరుగయ్యాడని మీ ప్రార్థనలు ఫలించి తారకరత్న త్వరగా కోలుకుంటాడని పేర్కొన్నారు.

**తారకరత్న ఆరోగ్యంపై కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

సినీనటుడు నందమూరి తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. స్వయంగా కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్ ద్వారా తారకరత్నకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీస్తున్నారు. ఆదివారం తారకరత్న సోదరులు, నటులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకోగా కర్ణాటక సిఎం ఆదేశాలతో కర్ణాటక ఆరోగ్య మంత్రి సుధాకర్ వారికి స్వాగతం పలికి వారితో పాటు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి వెళ్లారు. తారకరత్న ఆరోగ్యంపై వైద్యులతో చర్చించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న ఆరోగ్యంపై కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు తారకరత్న ఆరోగ్యంపై తెలుసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. నిమ్‌హాన్స్ నుంచి ప్రత్యేక వైద్యులను రప్పించి మంచి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నామన్నారు.



బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్

# ఒడిశా మంత్రిపై ఎఎస్ఐ కాల్పులు

≫ దాస్ ఛాతీలోకి బుల్లెట్లు దూసుకుపోయాయి. అధికారులు వెంటనే ఆయణ్ని ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో భువనేశ్వర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన ఐసియులో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన గుండెతోపాటు ఎడమ ఊపిరితిత్తిలో రక్తస్రావమైందని, దాంతో ఆయణ్ని బతికించేందుకు చేసిన చివరి ప్రయత్నాలు విఫలమయ్యాయని వైద్యులు తెలిపారు. ఎఎస్ఐ జరిపిన కాల్పుల్లో మంత్రి పక్కన ఉన్న ఓ పోలీస్ అధికారితోపాటు ఓ యువకుడికి కూడా బుల్లెట్ గాయాలైనట్లు తెలుస్తోంది. మంత్రిపై కాల్పులు జరిపిన ఎఎస్ఐ పేరు గోపాల్‌దాస్ అని అధికారులు తెలిపారు. అతడు యూనిఫాంలో ఉండి కాల్పులు జరిపాడని అధికారులు పేర్కొన్నారు. అయితే, అతడు కాల్పులు జరిపిన కారణమేమిటన్నది ఇంకా తెలియదు. ఎఎస్ఐని స్థానిక ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై క్రైంబ్రాంచ్‌లోని సీనియర్ అధికారులతో దర్యాప్తునకు ఆదేశించారు. కిషోర్‌దాస్ కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. కిషోర్‌దాస్ 2019 ఎన్నికల్లో ఝార్సుగుడ నుంచి బిజెడి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతకుముందు కిషోర్‌దాస్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. ఎన్నికలకు కొన్ని రోజులముందే ఆయన బిజెడిలో చేరారు.

# వసంత్ కుమార్ కన్నుమూత

≫యాలలో కొనసాగారు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాల పాటు ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గాలలో అనేక కీలక శాఖలకు మంత్రిగా వట్టి వసంత్ కుమార్ పని చేసారు. గ్రామీణాభివృద్ధి, పర్యాటక, యువజన సర్వీసులు శాఖ మంత్రిగా పదవులు నిర్వర్తించారు.

**డిప్యూటీ సిఎం కొట్టు దిగ్భ్రాంతి**

మాజీ మంత్రి వసంత కుమార్ మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వసంత్ ఎనలేని సేవలు అందించారని సంతాప సందేశంలో పేర్కొన్నారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక కీలక శాఖలకు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి జిల్లా అభివృద్ధికి విశేషమైన కృషి చేసారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం తనకుందన్నారు. వసంత్‌మృతితో తాను వ్యక్తిగతంగా మంచి మిత్రుడిని కోల్పోయానని విచారం వ్యక్తం చేసారు. జిల్లా రాజకీయాలకు ఆయన మృతి తీరని లోటని నివాళులు అర్పించారు. వసంత్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

**జర్నలిస్టుల స్నేహశీలి : సోమసుందర్**

మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ జర్నలిస్టుల స్నేహశీలి అని ఐ.జె.యు. జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వాధ్యక్షుడు డి.సోమసుందర్ అన్నారు. వసంత్ మృత దేహాన్ని ఆదివారం ఆయన స్వగ్రామం మల్కిమహ్మద్‌పురం (పల్లపూరు)లోని ఆయన నివాసంలో సోమసుందర్ సందర్శించి ఏపీయూడబ్ల్యూజే తరపున ఘనంగా నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ మీడియాతో ఎంతో స్నేహ, సౌభ్రాతృత్వభావనతో ఉండేవారని, రాజశేఖర్ రెడ్డి హయాంలో జర్నలిస్టు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో ఏపీయూడబ్ల్యూజే చేసిన కృషికి నిరంతరం తోడ్పాటు ఇచ్చారని గుర్తు చేసారు. మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ మృత దేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు. సీనియర్ నేతలు కె.వి.పి.రామచంద్రరావు, ఎన్.రఘువీరారెడ్డి, పితాని సత్యనారాయణ, పిల్లి సుభాష్ చంద్రబోస్; ఉండవల్లి అరుణ్ కుమార్, కొట్టు విశాల్ తదితరులు వసంత్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# సిఎం జగన్మోహన్‌రెడ్డి నేడు ఢిల్లీకి

**విజయవాడ,జనవరి 29,ప్రభవార్త ప్రతినిధి:** సిఎం జగన్ నేడు,రేపు ఢిల్లీ పర్యటించబోతున్నారు. ఈ నెల 31 సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి నివాసం నుండి బయలుదేరి 6.45కు ఢిల్లీ చేరుకోనున్నారు. అక్కడ 1 జనపథ్‌లోని అధికారిక నివాసంలో రాత్రికి బస చేస్తారు. మంగళవారం ఉదయం 10.30 నుండి 5.30 గంటల వరకు ఢిల్లీ లీలా ప్యాలెస్ హోటల్‌లో దౌత్యవేత్తలతో జరుగనున్న ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశం-కర్టెన్‌రైజర్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 6.05 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి రాత్రి 8.50 గంగటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.31 ఉదయం నుంచి మధ్నాహం వరకు సీఎం జగన్ పల్నాడులో పర్యటిస్తారు. చేదోడు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 3గంటలకు తాడేపల్లి చేరుకుని కొంత విరామం అనంతరం ఢిల్లీ బయలు దేరతారు.

# టాప్ సిఎం నవీన్!

≫ స్తోంది. తాజాగా ఇండియా టుడే, సిఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్ సర్వేలో పండిమంది ముఖ్యమంత్రుల్లో ఆరుగురిపట్ల అత్యంత ఎక్కువ సంతృప్తితో ఉన్నట్లు తేలింది. బిజెపి చెందిన రాష్ట్రాల సిఎంల పనితీరుపై సంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆ తర్వాత బిజెపి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పాలిస్తున్న మూడు రాష్ట్రాల్లో బిజెపి జూనియర్‌భాగస్వామిగా ఉంది. ఇవి కూడా టాప్ రెండుస్థానాల్లో ఉన్నాయి. ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్ మొదటిస్థానంలో ఉంటే ఆయన ప్రాంతీయ పార్టీ బిజు జనతాదళ్‌ను కొనసాగిస్తున్నారు. ఢిల్లీ సిఎం ఆమ్ ఆద్మీపార్టీ సుప్రీమో అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో ఉన్నాడు. రాష్ట్రంలో ఆయనకు బహుళ మెజార్టీ ఉన్నట్లుతేలింది. 69.2 శాతంమంది ఆయన పనితీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. అదే కేజ్రీవాల్‌కు ఆగస్టులోనిర్వహించిన సర్వేలో 58.9శాతం మాత్రమే రేటింగ్‌వచ్చింది. ఇక ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో బిజెపి పరంగా యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ పనితీరుపట్ల పూర్తి సంతృప్తి వ్యక్తంఅయింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమంతా బెనర్జీ ఢిల్లీ, సిఎం కేజ్రీవాల్ లకు రెండుమూడుస్థానాలు లభించాయి. ఉత్తమ ముఖ్యమంత్రిగా వరుసగా నాలుగోసారి సిఎం యోగి నిలిచినట్లు బిజెపి నేత సత్యకుమార్ ట్వీట్‌చేసారు. తర్వాతస్థానాల్లో నితీష్‌కుమార్ కూడా నిలిచారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:29/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 173649
2nd Prize Rs.7000/- 58525
3rd Prize Rs.3500/-
06267 13293 35203 49372 66050
68465 73053 87388 98430 99096
4th Prize Rs.200/-
0283 2522 3044 3346 5593 6451 7239
7531 8380 9944
5th Prize Rs.100/-
1692 3464 3579 3910 4244 4612 5212
5236 5366 8715
6th Prize Rs.50/-
0058 1141 2636 4073 5902 7035 9046
0172 1149 2655 4128 6052 7160 9071
0219 1387 2874 4145 6054 7501 9291
0334 1481 3079 4213 6135 7593 9427
0338 1521 3113 4386 6255 7630 9548
0394 1528 3115 4584 6309 7706 9638
0395 1653 3121 4657 6376 7977 9719
0550 1744 3266 4780 6463 8038 9880
0675 1801 3507 4943 6507 8359 9957
0806 1869 3510 5228 6612 8439 9995
0874 1881 3525 5303 6697 8674
0878 1925 3708 5610 6772 8685
0908 1999 3754 5648 6819 8768
1045 2263 3872 5663 6944 8896
1108 2567 3959 5762 7017 8985

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 936482
2nd Prize Rs.7000/- 37477
3rd Prize Rs.3500/-
02287 08089 18483 23057 66932
68745 68772 69111 70789 83382
4th Prize Rs.200/-
2080 2809 4668 5646 6163 6479 6588
8502 8634 9774
5th Prize Rs.100/-
2741 2955 3250 4358 5160 6735 7025
8379 8399 9308
6th Prize Rs.50/-
0058 1549 3129 4300 6493 8302 9174
0071 1570 3218 4451 6730 8323 9426
0109 1575 3348 4583 6771 8420 9434
0120 1613 3476 4710 6913 8436 9452
0161 1844 3551 4819 7115 8477 9541
0176 1858 3615 4849 7164 8520 9566
0250 1963 3754 4999 7278 8542 9604
0519 2109 3766 5187 7325 8589 9686
0616 2386 3825 5199 7601 8606 9820
0701 2446 3838 5390 7621 8693 9927
0793 2463 3957 5492 7783 8873
0907 2767 4052 5547 7802 8991
1103 2796 4140 6029 7903 9032
1121 2820 4181 6139 7941 9113
1309 3004 4206 6377 8272 9127

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:29/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 364894
2nd Prize Rs.7000/- 55083
3rd Prize Rs.3500/-
02684 13664 16602 32617 39180
60641 62667 64412 68516 71474
4th Prize Rs.200/-
0092 0152 0171 2548 3840 4850 5381
6239 7537 7881
5th Prize Rs.100/-
0204 0751 1177 2540 2739 3413 3414
5782 6594 8279
6th Prize Rs.50/-
0199 1670 3009 4803 6294 7442 8838
0272 1721 3125 4994 6483 7516 8996
0348 1785 3200 4999 6537 7668 9093
0351 1810 3647 5065 6681 7771 9150
0379 2411 3669 5236 6685 7791 9215
0394 2459 3682 5239 6716 7861 9424
0663 2547 3700 5292 6972 7962 9428
0749 2597 3724 5306 7056 8092 9455
0913 2642 3808 5340 7086 8121 9491
1034 2681 3847 5384 7174 8446 9561
1089 2688 3910 5528 7213 8636
1091 2755 3975 6070 7286 8644
1182 2863 4346 6122 7299 8700
1517 2923 4472 6170 7302 8717
1524 2939 4584 6214 7418 8721

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 863125
2nd Prize Rs.7000/- 62129
3rd Prize Rs.3500/-
00028 25812 31231 32357 37878
38275 41339 43869 55101 87263
4th Prize Rs.200/-
1186 2014 2808 3219 3222 4056 4147
5027 9039 9192
5th Prize Rs.100/-
0448 1229 2588 3491 3688 4899 5667
6784 6853 8531
6th Prize Rs.50/-
0080 1653 2871 4451 6307 7593 9081
0124 1657 2887 4597 6541 7697 9215
0176 1696 2915 4637 6542 8038 9225
0196 2054 2930 4845 6553 8114 9233
0231 2075 3248 4908 6573 8153 9299
0451 2097 3345 4978 6669 8159 9609
0568 2273 3530 4990 6728 8209 9648
0726 2334 3619 5042 6747 8220 9701
0800 2411 3895 5168 6794 8280 9724
0946 2429 3928 5322 7101 8329 9749
1176 2515 3943 5592 7195 8352
1329 2673 4058 5637 7217 8390
1415 2745 4132 5680 7330 8433
1526 2775 4320 5872 7344 8792
1564 2813 4349 6071 7436 9036

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:29/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 234267
2nd Prize Rs.7000/- 33270
3rd Prize Rs.3500/-
05482 23208 27463 43106 63215
68809 73395 73985 76504 97945
4th Prize Rs.200/-
0584 0785 4229 4857 5578 5665 6367
8523 9351 9883
5th Prize Rs.100/-
1367 1408 1930 3169 3250 4749 5133
5568 5687 6312
6th Prize Rs.50/-
0013 1856 3565 4605 5619 6799 9141
0091 1947 3571 4632 5796 6840 9147
0217 1973 3679 4707 5875 6960 9377
0235 2264 3718 4764 6037 7182 9419
0403 2363 3889 4890 6123 7347 9493
0547 2554 3896 4906 6161 7408 9557
0571 2665 3963 5049 6240 7577 9580
0659 2771 4022 5071 6408 7822 9669
1052 2824 4087 5199 6420 8089 9853
1175 3185 4234 5217 6555 8141 9890
1195 3187 4260 5297 6581 8256
1261 3246 4287 5406 6720 8470
1582 3257 4344 5497 6739 8588
1602 3272 4513 5515 6780 8848
1836 3559 4543 5541 6796 9037

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 457328
2nd Prize Rs.7000/- 14759
3rd Prize Rs.3500/-
26270 30790 30966 33346 50887
65469 68600 74404 77855 78323
4th Prize Rs.200/-
0010 0256 0924 1164 1606 1697 4770
5599 8916 9017
5th Prize Rs.100/-
0029 0505 1116 2784 5353 6618 6654
7143 8338 8781
6th Prize Rs.50/-
0200 1632 3662 4826 6602 7557 9047
0235 1633 3778 4986 6759 7625 9297
0384 1796 3813 5455 6802 7877 9363
0552 1853 3821 5458 6836 7897 9409
0565 2553 3939 5496 6837 8059 9435
0737 2591 3999 5554 6850 8139 9442
0769 2623 4117 5778 6874 8177 9619
1137 2911 4150 5784 6895 8189 9626
1187 3185 4194 5871 7154 8233 9636
1315 3193 4220 6108 7161 8442 9902
1389 3235 4338 6225 7176 8557
1481 3387 4525 6345 7193 8559
1573 3426 4581 6449 7233 8610
1615 3515 4784 6543 7311 8891
1620 3599 4812 6569 7433 8912

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:29/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 341811
2nd Prize Rs.7000/- 81010
3rd Prize Rs.3500/-
09234 16093 20297 34363 44151
64395 65231 84642 92911 95354
4th Prize Rs.200/-
0816 1131 1238 1573 1616 2854 4658
6891 6983 9025
5th Prize Rs.100/-
0728 0885 1053 2466 4499 5121 5148
5960 9222 9361
6th Prize Rs.50/-
0115 1368 3227 4889 5998 7549 8924
0265 1457 3359 4937 6064 7649 8925
0424 1459 3363 4974 6156 7704 8940
0440 1708 3737 5126 6202 7805 9013
0579 1840 3826 5138 6242 7816 9028
0592 2316 3953 5368 6415 7842 9212
0635 2365 3988 5451 6567 7866 9580
0745 2425 4035 5665 6782 8117 9871
0754 2429 4141 5698 6796 8172 9923
0887 2586 4183 5714 7064 8209 9968
0896 2653 4184 5772 7092 8217
0969 2661 4331 5847 7100 8251
1019 2699 4353 5873 7244 8352
1128 2785 4386 5884 7313 8395
1340 3120 4854 5985 7383 8753

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 983443
2nd Prize Rs.7000/- 10735
3rd Prize Rs.3500/-
05008 10532 18191 28837 39691
52284 56478 73633 80976 86016
4th Prize Rs.200/-
0009 1882 3177 3286 5095 5815 7793
9144 9699 9799
5th Prize Rs.100/-
0619 1617 3272 5602 5816 6193 7402
8238 8479 9926
6th Prize Rs.50/-
0414 1836 3069 4772 7063 8861 9399
0617 1900 3338 5035 7191 8890 9442
0792 2080 3399 5071 7200 8981 9446
0838 2211 3691 5131 7223 8987 9498
0874 2234 3718 5239 7260 9010 9552
0926 2332 3757 5615 7283 9060 9658
0988 2396 3829 5797 7390 9152 9663
1095 2425 3832 6131 7486 9182 9730
1096 2507 4131 6373 7599 9211 9744
1208 2684 4135 6420 7829 9214 9993
1357 2718 4299 6506 8040 9221
1482 2792 4324 6533 8216 9241
1524 2847 4374 6678 8509 9298
1544 2976 4588 6870 8589 9333
1832 3029 4619 6985 8637 9393

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:29/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 728722
2nd Prize Rs.7000/- 53450
3rd Prize Rs.3500/-
06197 15386 44431 45592 64117
68244 70696 73817 92914 96795
4th Prize Rs.200/-
1411 1805 4096 6394 7358 7526 7531
7658 8504 8984
5th Prize Rs.100/-
0513 0673 2033 2345 3831 5734 5812
7394 7725 9206
6th Prize Rs.50/-
0262 1283 2507 4396 5954 7711 9103
0429 1440 2520 4436 6281 7764 9228
0485 1529 2561 4639 6287 7878 9322
0796 1585 2726 4708 6539 8012 9420
0814 1631 2896 4860 6738 8053 9427
0829 1641 3176 4940 6781 8203 9497
0924 1675 3447 5057 6810 8237 9761
0938 1711 3559 5151 6933 8407 9909
0946 1717 3724 5157 7130 8500 9940
1010 1812 3886 5250 7316 8618 9960
1061 1818 3891 5260 7422 8715
1128 1993 3971 5511 7479 8851
1182 2257 3977 5568 7555 8895
1237 2378 4250 5595 7564 8937
1239 2443 4281 5640 7585 8940

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 847327
2nd Prize Rs.7000/- 63731
3rd Prize Rs.3500/-
17999 26123 31146 58290 75837
77827 82559 84720 87849 94945
4th Prize Rs.200/-
1908 2368 2937 4431 5865 6569 7681
9136 9518 9649
5th Prize Rs.100/-
0086 3567 3643 4311 7355 8130 8256
8342 8884 9262
6th Prize Rs.50/-
0034 1406 2835 5068 6167 7835 9298
0057 1528 2873 5168 6269 7880 9456
0155 1620 2965 5322 6290 7924 9480
0165 1817 3077 5383 6605 8086 9610
0190 1819 3385 5494 6645 8106 9643
0320 1880 3423 5541 6730 8233 9670
0359 1902 3472 5554 6808 8251 9693
0482 2255 3479 5596 6903 8413 9786
0835 2264 3668 5605 6913 8446 9904
1007 2332 3719 5828 7046 8605 9973
1010 2469 3727 5936 7114 8679
1011 2650 3900 5961 7297 8741
1082 2719 4246 5981 7598 8919
1243 2731 4693 6022 7718 9223
1353 2804 4993 6068 7784 9279

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:29/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 351760
2nd Prize Rs.7000/- 84221
3rd Prize Rs.3500/-
16882 27103 27935 38202 49439
51324 62475 73627 84579 95912
4th Prize Rs.200/-
4479 5293 5404 5518 5537 6630 7664
8006 8866 9768
5th Prize Rs.100/-
1117 2902 4089 4198 4853 4872 6384
8127 8286 9861
6th Prize Rs.50/-
0155 1271 3273 4629 5929 7274 8620
0157 1596 3436 4658 5953 7554 8663
0249 1608 3447 4699 6176 7563 8829
0452 1674 3537 4741 6195 7630 9078
0458 1681 3606 4796 6336 7667 9317
0527 1926 3634 4879 6350 7785 9563
0538 2111 3728 4901 6490 7847 9637
0544 2118 3849 4994 6703 7856 9745
0570 2192 3909 5084 6851 7894 9808
0710 2233 3963 5129 6878 7927 9895
0869 2253 4042 5223 6883 8144
0936 2298 4295 5479 6976 8374
0991 2415 4452 5499 6987 8477
1142 2696 4526 5735 7041 8548
1217 3078 4558 5848 7238 8602

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 237148
2nd Prize Rs.7000/- 72958
3rd Prize Rs.3500/-
15436 26243 37539 48512 59159
59459 61735 72482 83336 94367
4th Prize Rs.200/-
0770 1889 2116 2492 5440 6028 6838
7390 7652 9321
5th Prize Rs.100/-
2869 2932 4898 4916 6743 6791 8573
8619 8779 9795
6th Prize Rs.50/-
0752 2079 3024 4719 6447 7611 8930
0788 2146 3090 4944 6595 7674 9021
0907 2181 3252 4994 6633 7887 9221
0922 2211 3273 5118 6673 7904 9285
0948 2217 3483 5277 6682 7963 9597
1060 2357 3598 5550 6693 8110 9606
1174 2370 3672 5577 6862 8165 9634
1235 2478 3673 5656 6915 8332 9744
1534 2484 3795 5828 6919 8408 9822
1721 2691 3837 5920 7028 8590 9930
1760 2762 3945 5944 7122 8600
1762 2804 4277 5966 7287 8656
1844 2843 4554 6102 7497 8723
1869 2972 4601 6317 7585 8749
1875 3021 4636 6444 7605 8910

# ఉపాధి హామీ కీలకం

≫త్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర కార్యక్రమాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు పలు కీలకాదేశాలు జారీ చేసారు.ఎక్కడైనా ప్రాధాన్యతా క్రమంలో ఉపాధి హామీని చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైఎస్సాఆర్ హెల్త్‌క్లినిక్, వైఎస్సాఆర్ డిజిటల్ లైబ్రరీల నిర్మాణాల పూర్తికి ఉపాధి హామీ పథకం పరిధిలో పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.అమూల్ పాల సేకరణ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగన కార్యచరణతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.బీఎంసీయూలను పూర్తి చేయాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రయారిటీ క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగిన కార్యచరణతో ముందుకు సాగాలన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంపై సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహిస్తూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, ప్రాసెస్టలపై అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.వివిధ గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ప్రత్యేక సర్వే ద్వారా గుర్తించిన అధికారులు అటువంటి ప్రాంతాలు దాదాపు 500ల వరకు గతంలో అధికారుల ఇచ్చిన నివేదికలను అనుసరించి పురోగతి తెలిపాలన్నారు..ఇక్కడ సాయిల్ బయెట్రీట్‌మెంట్,వెట్ ల్యాండ్ ట్రీట్‌మెంట్, వేస్ట్ స్టెబిలైజేషన్ పాండ్స్ తదితర పద్దతుల్లో శుద్ధికి ప్రణాళికను అధికారులు సిఎం జగన్మోహనరెడ్డి అధికారులు నివేదికలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. నిర్దేశిత పనులను వెంటనే చేపట్టాలన్నారు. వీటన్నింటిని పూర్తి చేయడానికి వ్యవధిని నిర్దేశించుకుని. పనులు పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. కమ్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ నిర్వహణపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.నివాస ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందాలన్నారు.ఎఫ్ఎస్‌టీపీ ప్లాంట్లు ఏర్పాటుపైన ప్రణాళికను సీఎం జగన్‌కు అధికారులు వివరించారు.వీటి నిర్వహణపైన దృష్టి పెట్టాలన్నారు.వైఎస్సార్ జలకళపైన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక రిగ్గును అప్పగించాలన్నారు. ఆ రిగ్గ ద్వారా రైతులకు బోర్లు వేయాలన్నారు. దీని వల్ల బోర్లు వేసే క్రమంగా ముందుకు సాగుతుందన్నారు. బోరువేసిన వెంటనే మోటారును బిగించాలన్నారు. రోడ్ల నిర్మాణ,నిర్వహణ చాలా కీలకంశంగా గుర్తించాలని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.గత ప్రభుత్వ హయంలో రోడ్ల నిర్మాణాన్ని, మరమ్మత్తులను పూర్తిగా గాలికొదిలేసారన్నారు. విస్తారమైన వర్షాలు కారణంగా తమ ప్రభుత్వం వచ్చిన తరువాతరోడ్లు బాగా దెబ్బతిన్నాయన్నారు. వాటిని తక్షణం మరమ్మత్తులు చేయించి,ఉపయుక్తంలోకి తీసుకుని వచ్చామన్నారు.గత ప్రభుత్వం క్రమం తప్పకుండా చేయాల్సిన రోడ్లు నిర్వాహణను వదిలేయడంతో అన్ని రోడ్లను ఒకే సారి నిర్మించి,మరమ్మత్తు చేయాల్సివచ్చిందన్నారు. ఈ సారి రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలన్నారు. భవిష్యత్తులో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వాహణపై అత్యుత్తమ కార్యచరణ ఉండాలన్నారు. ఏదశలో కుడా నిర్లక్ష్యానికి గురికాకుండా క్రమం తప్పకుండా మెయింటైనెన్స్ పనులు నిర్వహించాలన్నారు.

జగనన్న కాలనీల్లో రక్షిత మంచినీటి సరఫరా జరుగాల్సివుందన్నారు. ఇందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేనాటికి అక్కడ మౌలిక సదుపాయాలు ఏర్పాటుపైన ధ్యాస పెట్టాలన్నారు. గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వాహణపై ప్రత్యేక శ్రద్దను పెట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. జగనన్న కాలనీల్లో అంతర్గత దారులు, ఇతర మౌలిక సదుపాయాలు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.ఈ కాలనీలన్ని ప్రత్యేక ఊర్లుగా అభివృద్ధి చెందాలన్నారు. పాఠశాలలు, విలేజీ క్లినిక్కులు,ఇతర సదుపాయాలు, ముఖ్యంగా డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా ఉండాలన్నారు.జాతీయ స్థాయిలో ఇప్పటికే లక్ష్యాలను అదిగమించి ఉపాధి హామీని నిర్వహిస్తున్నామన్నారు.

జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ(అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను,అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం,పారిశుద్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీలంటే ఇళ్ల సుముహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు.ఇవి మున్ముందు గ్రామాలు,నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్థ విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా కార్యచరణను చేపట్టాలన్నారు.ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.

**వారం - వర్జ్యం**

**30-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
నవమి మ.01-50; కృత్తిక రా.01-23
వర్జ్యం మ.12-58 ల 02-37
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

**వార్తాఫలం**

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మిథునం:** భూ వివాదాలు తీరుతాయి. ప్రారంభించిన పనులు పూర్తవుతాయి.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆదాయానికి మించిన ఖర్చులు.

**సింహం:** సాహస నిర్ణయం అమలు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ వున్నా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**తుల:** స్థిరాస్తి కొనుగోలు చేసే సూచనలు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృశ్చికం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు.సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** సోదరుల మధ్య ఐక్యత లోపిస్తుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.120కోట్లతో ఎస్వీ మ్యూజియంలో 3డి ప్రదర్శన




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం, ఆనందనిలయంలో కొలువైన మూడునామాల శ్రీవేంకటేశ్వరుని లక్షలాదిమంది భక్తులు వీక్షించినంత అనుభూతి కలిగేలా తిరుమలలోని పురాతన ఎస్వీ మ్యూజియం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మ్యూజియంలో వడ్డీకాసుల వేంకటేశ్వరుడి వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపేందుకు టాటా సంస్థ సహకారంతో 120కోట్ల అంచనాలతో అభివృద్ధి పనులు మొదలయ్యాయి. పురాతనకాలం నాటి కళాకృతులు, యుద్ధసామాగ్రి, పాత్రలు, దేవదేవుడికి అలంకరించి కొంతకాలంగా భద్రపరిచిన ఆభరణాలను 3డి విధానంలో వీక్షించి అనుభూతిచెందేలా ఎంతగానో తీర్చిదిద్దుతున్నారు. శ్రీవారి ఆభరణాల విశిష్టత తెలిపేలా ఎస్వీ మ్యూజియాన్ని టిటిడి సరికొత్తగా తీర్చిదిద్దుతోంది. తిరుమలలోని ఎస్వీ మ్యూజియంలో వేలాది పురాతన కళాకృతులు ఉన్నాయి. వీటన్నింటినీ గురించి భక్తులకు తెలిపేందుకు వీలుగా కంటెంట్‌ను టాటా సంస్థకు అప్పగించారు. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులు ఇష్టదైవం వెంకన్న దర్శనానంతరం ఖచ్చితంగా మ్యూజియం సందర్శించేలా తీర్చిదిద్దుతున్నారు. మ్యూజియంలో గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి,రెండవ అంతస్థుల్లో కళాకృతులు ప్రదర్శనకు ఉంచనున్నారు. ఇప్పటికే ఈ పనులు విషయంపై పూర్వ టిటిడి ఇఒలు అనిల్‌కుమార్‌సింఘాల్, డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పూర్వ జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు,ప్రస్తుత ఇఒ ఎవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులు మరింత వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. మ్యూజియంలో కొన్ని వందల సంవత్సరాలక్రిందటి పురాతన విలువైన వస్తువులు ఉండటంతో వీటిని భవిష్యత్ తరాలవారికి తతెలిసేలా భద్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. నిత్యం ఏడుకొండల వేంకటేశ్వర స్వామినిఆనందనిలయంలో దర్శించుకున్న భక్తులకు అదే అనుభూతి కలిగించేలా మ్యూజియం అభివృద్ధి చేయడం వల్ల ఆలయంలో చిన్నచిన్న అసౌకర్యానికి గురైన భక్తులకు ఆ లోటు కనిపించకుండా అనుభూతి చెందేలా మ్యూజియం ఉండేలా చూస్తున్నారు. దాదాపు నాలుగువేలవరకు పురాతన వస్తువులు మ్యూజియంలో ఉన్నాయి.

వీటన్నిటినీ ఎనిమిది గ్యాలరీల్లో ఉంచి ప్రదర్శనకు సిద్ధం చేస్తున్నారు. ఏడుకొండలవాడికి రాజులకాలం నుంచి బ్రిటీష్ ప్రభువులు ,భక్తులు పలురకాలుగా కానుకలుగా సమర్పించుకున్న బంగారు,వజ్ర ఆభరణాలను కూడా మ్యూజియంలో 3డి విధానంలో ప్రదర్శించనుండటం ప్రత్యేకతగా నిలవనుంది. దశావతారాల ప్రతిరూపాలు కూడా ఇందులో పొందు పరుస్తున్నారు. ప్రస్తుతం ఎస్వీమ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నారు. ప్రతిరోజూ కూడా స్వామివారి ఆభరణాల 3డి ఇమేజ్ ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. మరి రానున్న వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఈ మ్యూజియంను అధునాతనంగా తీర్చిదిద్దే పనులు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నారు.

# చేనేతల సమస్యలపై సమావేశం

**మంగళగిరి, జనవరి 29, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాలతో ఆదివారం సీఎంఒ అధికారులు చేనేతల అంశంపై చేనేత విభాగానికి చెందిన పలువురు నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేతకు సంబందించిన పలు అంశాలపై చర్చించడం జరిగిందని తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సింగరి సంజీవ్‌కుమార్, మంగళగిరి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పోతుల సునీత, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి,పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మీ, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (13-02-23): PX19GOL3535440 అక్కయ్యపాలెం జీఎల్ (13-02-23): PI90GOL3540223, 3500208, 3607441, 3599584 అమలాపురం (13-02-23): P5T2GOL3586947, 3659885, 3557580, 3618390, 3553328, 3660633, 3528125, 3635057 అనకాపల్లి (13-02-23): P570GOL3635581, 3558975, 3605831, 3605964, 3601037, 3601090, 3558797, 3535151 అనంత్‌పూర్ (13-02-23): P567GOL3584033, 3541511, 3530400, 3618600, 3646966, 3612178 చీరాల (13-02-23): P6R9GOL3635918, 3501019, 3500906, 3539621, 3539362, 3594520, 3634796, 3587616, 3633788, 3504310, 3601514, 3574445, 3499253, 3651409 కడప (13-02-23): P583GOL3612815, 3605739 ధర్మావరం (13-02-23): P6Z7GOL3511594 ద్వారకానగర్ జీఎల్ (14-02-23): PI52GOL3535351, 3566122, 3554463, 3660437, 3632727, 3553822, 3496773, 3577997, 3568539 ఏలూరు (14-02-23): P566GOL3626935, 3634805, 3629828, 3632692, 3530138, 3629636, 3551633, 3629623, 3554420, 3634466 గిద్దలూరు (14-02-23): PU35GOL3522638, 3640266, 3586913 గుడివాడ (14-02-23): P563GOL3634865, 3505782, 3573290, 3499944, 3559732, 3585895 గూడూర్ (14-02-23): P5N7GOL3555339, 3613299, 3654056 గుంటూర్ (14-02-23): P443GOL3501950, 3500519, 3567925, 3629752, 3527310, 3584842, 3614278, 3523156, 3545011, 3568053, 3567991, 3544765, 3584869, 3602223, 3606386 హెచ్‌బీ కాలనీ జీఎల్ (14-02-23): PI58GOL3571655, 3613312, 3539883, 3518183, 3560423, 3559024 హిందూపూర్ (14-02-23): P4J6GOL3551031, 3515678, 3620170, 3647289, 3605561, 3620494, 3640139, 3620628 జగ్గయ్యపేట (14-02-23): P6I2GOL3645197 జంగారెడ్డిగూడెం (15-02-23): PU29GOL3573762, 3564473, 3600868, 3544368, 3584413, 3593658, 3606452, 3528055, 3652680 కాకినాడ (15-02-23): P469GOL3620710, 3516958, 3573677 కంచర పాలెం జీఎల్ (15-02-23): PI54GOL3641648, 3629640, 3646494, 3506457, 3642251, 3636171, 3636472, 3636392 కాశీబుగ్గ (15-02-23): P6X9GOL3552075, 3606145, 3552176, 3551850 కావలి (15-02-23): P6L6GOL3607156, 3607386, 3640170, 3606672, 3566724, 3552363, 3566575 కొత్తపేట గుంటూరు (15-02-23): P73FGOL3530233, 3644981, 3645073, 3553687, 3499647, 3552437 కూర్మన్నపాలెం జీఎల్ (15-02-23): PI57GOL3539816, 3647004, 3551368, 3621522, 3529937, 3530071, 3611823, 3579921 కర్నూలు (15-02-23): P482GOL3560873, 3566803, 3560854, 3506200, 3619467, 3606677, 3579623, 3560815, 3605558, 3565237 మదనపల్లె (16-02-23): P6Q8GOL3554901, 3554947, 3614258 మధురవాడ జీఎల్ (16-02-23): PI93GOL3594279, 3515960, 3633036, 3632847, 3547126, 3575328, 3580586 మార్కాపూర్ (16-02-23): PW03GOL3518592, 3546110, 3546064, 3546164, 3572203 మర్రిపాలెం జీఎల్ (16-02-23): PI94GOL3651689, 3657899, 3657456, 3558710, 3621449, 3613340, 3605711, 3504834, 3541122, 3540943, 3545123, 3614342, 3595720, 3541442 నంద్యాల (16-02-23): P4J5GOL3645902, 3552812, 3641567, 3638744, 3574845, 3619743, 3558557, 3552612, 3552723 నరసారావ్‌పేట్ (16-02-23): P6W7GOL3500492, 3594444, 3594791, 3594623, 3509557, 3515707 నెల్లూరు (16-02-23): P468GOL3639714, 3547254, 3512724, 3512783, 3513007, 3557916, 3638639, 3546963, 3547398, 3513066, 3625872, 3512915, 3500820, 3547020, 3647587, 3599282, 3599203, 3608574, 3517865, 3557873, 3608510, 3575564, 3575595, 3572021, 3512678, 3551582 నెల్లూరు జీఎల్ (17-02-23): P19IGOL3546796, 3638454, 3618121, 3558456, 3540557, 3540491, 3510947, 3510866, 3580402, 3558370, 3606106, 3606300, 3540620, 3580643 కొత్త గాజువాక జీఎల్ (17-02-23): PI53GOL3506921, 3613476, 3639534, 3499520 పాత గాజువాక జీఎల్ (17-02-23): PB47GOL3601536, 3607727, 3645492, 3511433, 3639570, 3510419, 3512137, 3595520, 3574681, 3509334, 3500926, 3512205, 3512186, 3584355 ఒంగోలె (17-02-23): P564GOL3504861, 3647425, 3645256, 3564735, 3605339, 3653787, 3647262, 3592815, 3574512, 3592707 పాలకొల్లు (17-02-23): P6Y1GOL3510645, 3510595 పెద్దవాల్టైర్ జీఎల్ (17-02-23): PI56GOL3533428, 3564485, 3511610, 3568073 పెందుర్తి జీఎల్ (17-02-23): PI92GOL3502542, 3500755, 3509480, 3621140, 3521686, 3644921, 3658909, 3657480, 3510658, 3554208, 3632431, 3654548, 3528329, 3598681, 3635408, 3624900, 3524636, 3595680, 3533602, 3565705, 3645760, 3585892, 3552299, 3605873, 3602436, 3608391, 3510161, 3545250, 3516884 పిడుగురాళ్ల (17-02-23): PT59GOL3566920, 3652461, 3652398, 3540790 పిలేరు (17-02-23): P6U9GOL3565458, 3577777, 3550808, 3579178 రైల్వే కోడూరు (17-02-23): PW04GOL3641693, 3625217, 3584659, 3641762 రాజమండ్రి (17-02-23): P467GOL3567405, 3573948, 3574006, 3567477 రాజం (18-02-23): PU36GOL3606370 రాజంపేట (18-02-23): PT66GOL3607558 రవీంద్ర నగర్ జీఎల్ (18-02-23): PI95GOL3533024, 3517350, 3506830, 3600251, 3605613, 3600632, 3565297, 3560261, 3517744 రాయచోటి (18-02-23): P6Y3GOL3632365, 3554233, 3564551, 3578643, 3653078, 3613807, 3658463, 3515363, 3578081, 3641634, 3564537, 3638908 శ్రీకాకుళం (18-02-23): P525GOL3510195, 3511021, 3504238, 3511136, 3620885, 3595042 శ్రీకాళహస్తి (18-02-23): PX96GOL3500830, 3517795, 3633530, 3606733, 3634143, 3585392 సూళ్లూరుపేట (18-02-23): PT47GOL3644654 తాడిపత్రి (18-02-23): P6F5GOL3579155, 3645172, 3578645, 3579941, 3635182, 3578757, 3585340, 3566673, 3547319, 3579044, 3577899, 3547460, 3579937, 3560539, 3577996, 3541015, 3580081, 3585303, 3578919 తణుకు (20-02-23): P6I4GOL3573922, 3620600, 3522335, 3620681, 3605820, 3573686, 3599338 తెనాలి (20-02-23): P5L0GOL3618903, 3504408, 3504482 తిరుపతి (20-02-23): P442GOL3652288, 3638413, 3621212, 3554670, 3510944, 3554047, 3659362, 3554136, 3554654 తుని (20-02-23): P6I3GOL3645708, 3502697, 3626686, 3607785, 3598903, 3614189, 3646442 విజయవాడ (20-02-23): P409GOL3526886, 3516935, 3529546, 3532903, 3523461, 3516035, 3529617, 3528323, 3632665, 3619759, 3579625, 3639770, 3516108, 3538419, 3551509, 3538788 విజయవాడ అడిషనల్ (20-02-23): PA76GOL3523592, 3550740, 3499907 వైజాగ్ (20-02-23): P408GOL3651678, 3619063, 3500839, 3619962, 3632384, 3530126, 3618302, 3612481, 3618918, 3551046, 3544482, 3544466, 3510847, 3614394, 3618206, 3551605, 3573287, 3515507, 3529899, 3528079, 3515959, 3528116, 3619178, 3613004, 3594463, 3634797, 3619092, 3544510, 3554960, 3518131, 3608671, 3559165, 3595360, 3506024, 3506108, 3635131, 3602425, 3534023, 3608546, 3632587, 3571717, 3560647, 3634235, 3572783, 3515621, 3515652, 3595519, 3558646, 3558688, 3510044, 3593405, 3510125, 3530008, 3602514, 3521940, 3527421, 3572213, 3524308, 3584521, 3544519, 3544543, 3620293, 3639331, 3618836, 3638422 వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (20-02-23): PB91GOL3629611, 3499268, 3660701, 3496791, 3505383, 3660713, 3645979, 3528856, 3660512, 3660620 విఖియనగరం (20-02-23): P470GOL3510429, 3655187, 3655061, 3655064, 3655195, 3654517, 3523900, 3654960, 3654451, 3654753, 3627443, 3602020, 3601813, 3654575, 3654927, 3655134

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఇస్రో సరికొత్త ప్రయోగానికి మళ్లీ ఏర్పాట్లు

## రీయూజబుల్ రాకెట్లలో ఇది మరో శకం

### మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి సిద్ధమవుతున్న శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), జనవరి 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రీయూజబుల్ రాకెట్ల తయారీకి కొన్ని సరికొత్త ముందస్తు ప్రయోగాలు చేపడుతోంది. ఇందులో భాగంగా మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. గత నవంబర్‌లోనే ఇటువంటి ప్రయోగం జరగాల్సి ఉండగా, అనివార్య కారణాలతో వాయిదా పడింది. ఇప్పుడు కూడా ఈ ప్రయోగం ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ఖచ్చితమైన తేదీ వివరాలు తెలియలేదు. అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన రాకెట్లను మళ్లీ పునర్వియోగించుకోవడానికి ఈ తరహా ప్రయోగాలు ఉపయోగపడతాయి. సమయంతో పాటు ఖర్చు కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్న కారణంగా పునర్వినియోగ రాకెట్ల వైపు ఇస్రో దృష్టిపెట్టింది. ఇప్పటికే నాసా అనేక రాకెట్ల ప్రయోగాలలో పునర్వినియోగ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఆ తరహాలోనే మనం కూడా ఇటువంటి రాకెట్ల తయారీ అవసరాన్ని గుర్తించి వివిధ పరిశోధనలు, ప్రయోగాలు చేపడుతోంది. ఇప్పటికే శ్రీహరికోట నుంచి ఆర్ఎల్‌వి టిడి తదితర ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది.

అయితే ఆ ప్రయోగాలు షార్ నుంచి చేపట్టినప్పుడు ఆకాశానికి వెళ్లిన రాకెట్ పరికరాలు సముద్రంలో క్షేమంగా పడితే షిప్‌ల ద్వారా వాటిని భూమికి చేరవేసి తిరిగి ఆ పరికరాలతో రాకెట్లు తయారు చేసుకునే అవసరాన్ని చాటిచెప్పారు. ప్రస్తుతం ఇలా కాకుండా రన్‌వే ల్యాండింగ్‌కి సిద్ధమవుతున్నారు. ఇస్రో ప్రధాన కార్యాలయం ఉన్న బెంగళూరుకు సమీపంలోని చిత్రదుర్గలో హెలికాప్టర్ ద్వారా రాకెట్ ప్రయోగం చేసి తిరిగి భూమికి క్షేమంగా చేర్చడం ఈ ప్రయోగ లక్ష్యం. రన్‌వే ఇందులో కీలక పాత్ర పోషిస్తుంది. హెలికాప్టర్‌ను ఇండియన్ నేవీ వారు సమకూర్చుతున్నట్లు తెలిసింది. రాకెట్ లాంటి పరికరాన్ని హెలికాప్టర్ ద్వారా ఆకాశంలోకి పంపించి తిరిగి పారాచూట్ల సహాయంతో అత్యంత నెమ్మదిగా భద్రంగా రన్‌వేకు చేర్చితే ఈ ప్రయోగం విజయవంతమైనట్లు లెక్క. అది జరిగితే రాకెట్లు కూడా అంతరిక్షంలో చేరిన తర్వాత ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన వెంటనే రాకెట్‌లోని కీలక భాగాలు తిరిగి క్షేమంగా భూమికి చేర్చే అవకాశం ఉంటుంది. ఈ విధంగా జరిగినప్పుడు మానవ సహిత ఉపగ్రహాల ప్రయోగాల సమయంలోనూ శాస్త్రవేత్తలకు ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని నమ్ముతున్నారు. దీనికితోడు ఇటీవల విభిన్న రాకెట్లను పదేపదే ప్రయోగించడం వల్ల క్షేమంగా వాటిని భూమికి చేర్చి ఎక్కువ సంఖ్యలో మళ్లీ రాకెట్లు దేశ విదేశీ ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్ల గలిగే సామర్థ్యాన్ని ఇస్రో అందిపుచ్చుకుంటుంది. ప్రైవేటు రాకెట్ల తయారీ, ప్రయోగాలు కూడా మొదలైన కారణంగా ఇటువంటి రీయూజబుల్ ప్రయోగాలకు భవిష్యత్‌లో మరింత ప్రాధాన్యత ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.



ఇస్రో జరపనున్న సరికొత్త ప్రయోగం ఇలా...

## "టిటిదేవస్థానమ్స్" కొత్త మొబైల్ యాప్‌కు అనూహ్యస్పందన

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చే దేశవిదేశాల్లోని భకులకు మరింత సులభంగా స్వామిదర్శనం, సేవలు, వసతి తదితర వివరాలు భక్తుల అరచేతిలో తెలుసుకునేలా రూపొందించిన "టిటిదేవస్థానమ్స్" కొత్త మొబైల్ యాప్‌కు అనూహ్యస్పందన లభించింది. ఈ యాప్ ఆవిష్కరించిన 24గంటల్లో సుమారు 10లక్షలపైచిలుకు యూజర్లు మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ఐటి చరిత్రలో ప్రత్యేకతగా చెబుతున్నారు. స్వామి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం, శ్రీవారి సేవ బుక్‌చేసుకునే వెసలు బాటు కల్పించారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ



## ఉత్తరభారత దేశ కల్కిభక్తులతో కిట కిట

**శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఓ వైపు ఆదివారం మరో వైపు శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని కల్కి ఆశ్రమంలో కల్కి, అమ్మాభగవాన్ దర్శనం అవకాశం (ఉత్తర భారత దేశం) కల్పించటంతో కిటకిట లాడారు. పక్కనే సోమవారం కావటంతో కావటంతో పూజలు చేయించుకోవటానికి భక్తులు కిటకిట లాడారు. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు సూచనలతో భక్తులకు ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా ఏర్పాటు చేసారు. ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు మరోవైపు ఉత్సవాలు ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు. అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వ రాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా.

ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిటలాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ మోహన్ వారిసహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.ఆదివారం ఇఒ ఎఇఒ విశాఖపట్టణానికి వెళ్లగా ఇక్కడ టెంపుల్ ఇన్స్పెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు.

**భక్తుల ఇక్కట్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడిచేస్తున్నారు. ఆలయంలో అడుగుపెట్టినప్పటి నుంచి దళారులు జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్నారు. దళారి వ్యవస్థను కట్టడి చేసే పరిస్థితిలేదు. ఇక్కడి దళారులు రాజకీయ నాయకుల నీడలో ఉండటంతో అధికారులు స్పందించే పరిస్థితిలేదు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపులేదు. ఎవరికి తోచిన విధంగావారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృతప్రచారంఉన్నా భక్తులు గుర్తించలేకున్నారు. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సి న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు.


FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 02.02.2023 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

DWARAKANAGAR VIZAG : DWAR-TR2S. SRIKAKULAM VIZAG : SRIK-VVA1. VIZAG : VIZA-UELA, VIZA-0797, VIZA-90DU, VIZA-OCO2, VIZA-XPF7, VIZA-SY8N, VIZA-7JL8, VIZA-XLO4, VIZA-L84W, VIZA-7Q6Q.

For More Details, Please Contact: VEERA BHADRARAO, Mob. 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్‌భవన్, 22, K.G.మార్గ్, న్యూఢిల్లీ-110001ఫోన్లు : 011-23357171, 23357172, 23705414, Website : www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయము: UG ఫ్లోర్, SG బీటా టవర్, ప్లాట్‌నెం.10, సెక్టార్-3, వసుంధర, ఘజియాబాద్ (UP)-201011.

తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

UG ఫ్లోర్ బీటా టవర్, ప్లాట్ నెం.10, సెక్టార్-3, వసుంధర, ఘజియాబాద్ (UP)-201011 వద్ద గల మా నెల్లూరు బ్రాంచి కార్యాలయం ద్వారా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇటుపై చట్టంగా రిఫరు చేయబడును) యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్స్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతో పాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును.
పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లను పిలుచుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా PNBHFL ద్వారా సంభవించు ఖర్చులు మరియు ఛార్జీలు, ధరలతోపాటు రావలసిన మొత్తం బకాయిలను టెండరు చేయనిచో అటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు.
పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడుదురు.

| క్ర. సం | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు మరియు చిరునామా | హామీదారుల పేర్లు & చిరునామా | తనఖా పెట్టబడిన ఆస్తు(లు) | డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్ ప్రకటన తేదీ నాటికి బకాయి వద్ద మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | HOU/GHA/1016/322965 & HOU/GHA/1216/336829 B.O.: ఘజియాబాద్ | అనుజ్‌కుమార్ (రుణగ్రహీత) & రుచిరాజ్‌పుత్ (సహ-రుణగ్రహీత) చిరునామా: గ్రా॥ పుంద్రి కలాన్, పోస్ట్ సబల్‌పూర్ బీట్రా, జిల్లా: బిజ్‌నూర్, బిజ్‌నూర్, ఉత్తరప్రదేశ్- 246732. చిరునామా: INS సాత్పురా, ఫ్లీట్ మెయిల్ కార్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530014. చిరునామా: K06/04, K-సెక్టార్ Dh, డాల్ఫిన్ హిల్, సెక్టార్ 52, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005. చిరునామా: Qtr.318/16, డాల్ఫిన్ హిల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005. చిరునామా: B-1, UG ప్లాట్ నెం.14, సాయి ఉపవన్ సొసైటీ, నోయిడా, ఉత్తరప్రదేశ్-201301. | NA | 1204, 12 సౌత్ లేక్ వ్యూ, శ్రీ రాధా ఆక్వా గార్డెన్, (హోల్డ్), ప్లాట్ నెం. GH-05A, సెక్టార్-16-బిగ్రేటర్ నోయిడా, U.P., గ్రేటర్ నోయిడా, ఉత్తరప్రదేశ్, ఇండియా- 201310. | 16/11/2022 | రూ.29,34,260.07 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ముప్పది నాలుగు వేల రెండు వందల అరవై మరియు ఏడు పైసలు మాత్రమే) 16వ నవంబరు-22 తేదీ నాటికి. |

ప్రదేశం: ఘజియాబాద్, తేదీ: 28-01-2023 అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.


# గిరిజన విద్యార్థి వైద్యసేవలకు ఎమ్మెల్యే కృషి

**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త:** పుట్టినప్పటి నుండి తలపెద్దదిగా అయ్యి హైడ్రోసిపలసిస్ వ్యాధితో బాధపడుతూ తల్లిదండ్రులు లేని గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన విద్యార్థి వైద్యసేవ లకు సహకారం అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ వరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్రాసిన లేఖపై సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహకారం అందించడానికి స్పందించారు. గిరిజన విద్యార్థిని కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలాఉన్నాయి. రంపచోడవరం డివిజన్ రాజ వొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి గ్రామానికి చెందిన తమదాల సంజీవరెడ్డికి తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. నానమ్మ సంరక్షణలో ఉంటూ ఇదే గ్రామంలో జిపియస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. గత డిసెంబరు 30 తేదీన ఇదే గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు తలపెద్దదిగా ఉంటూ ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థి అనారోగ్య పరిస్థితిని సర్పంచ్ తొంటా ఆదిరాజు స్వయంగా చూపిం చారు. విద్యార్థికి వెంటనే ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీకార్డు, రేషన్‌కార్డులో చేర్పించి నూతనంగా కొత్తకార్డులను తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ, యంపిడిఓ బాపన్నదొర ఏర్పాటు చేసారు.

జెడ్డంగి పిహెచ్‌సిలో జనవరి 19 తేదీన డా.యామిని ప్రియదర్శిని విద్యార్థికి

30-1Pg4 :Layout 1 1/30/23 11:52 PM Page 1



వార్త


ముఖం ముడతలు పడినా,
హృదయం ముడతలు పడనీయకు.

-తోరుదత్

# దేవుడిపై భారం వేసిన పాకిస్థాన్!

ప్రభుత్వాల నిర్వాకమో, లేక పాలనా పరంగా ఉన్న వైఫల్యాలైనా కావచ్చు. అదీకాదనుకుంటే పెచ్చుమీరిన అవినీతి, అక్రమాలు, ఆశ్రిత పక్షపాతమైనా కావచ్చేమోకాని ప్రస్తుతం పొరుగుదేశం పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకునిపోయిఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సైతం ఆంక్షలు ప్రకటించి పరిమితులు విధించడంతో బెయిలౌట్ ప్యాకేజి అందుతుందన్న ధీమా కూడా ఎక్కడా కనిపించడంలేదు. నిత్యావసర వస్తువులు చుక్కలనంటాయి. పెట్రోలు, డీజిల్ ఇలా ఒకటేమిటి అన్నింటికి చెల్లింపుల్లో డాలర్‌నిధులు లేకపోవడంతో పాక్‌ఇపుడు ఇతరదేశాల ఉదారతపైనే ఆధారపడింది. అంతేకాకుండా పాకిస్థాన్ ఆర్థికమంత్రి అయితే ఏకంగా అల్లాపైనే భారం వేసి ముందుకుపోతున్నామని చెప్పారు. సంస్థాగత లోపాలను సవరించుకుంటూ, సమతుల్యం చేసుకుంటూ ముందుకు పోవాల్సిన తరుణంలో తమదేశం అల్లాపేరుమీద ఏర్పడినందున భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలంటే అల్లాయే ఏదో ఒకటి చేయకపోరని మరీ చెప్పుకొచ్చారు. అదికూడా ఒక కీలకమైన ముఖ్యులు, పలువురు మేధావులు వివిధ రంగాల నిపుణులు పాల్గొన్న సమావేశంలో ఆర్థిక మంత్రి ఇషాక్‌ధర్ చేసిన వ్యాఖ్యలు అందరినీ నివ్వెరపోయేలా చేసాయి. పాకిస్థాన్‌ను అభివృద్ధిపథంలోకి తీసుకురావడం అల్లాదే బాధ్యత అనిఅన్నారు. ప్రపంచంలో ఒక్కపాకిస్థాన్ మాత్రమే ఇస్లామ్‌పేరిట ఏర్పాటయిందని అందువల్ల అల్లా అనుగ్రహంతో వచ్చినందున దేశ అభివృద్ధికూడా ఆయనదే బాధ్యత, ఆయనపైనే భారం వేసామని చెప్పుకొచ్చారు. అల్లాపాకిస్థాన్ సృష్టించినట్లయితే ఆయనే పరిరక్షిస్తారని, అభివృద్ధిచేసి ప్రకాశింపచేస్తారని మరీ ఆర్థికమంత్రి కుండబద్దలుకొట్టినట్లు చెప్పారు. ఒక ప్రభుత్వ కేబినెట్‌లో అత్యంత కీలకమైన ఒకవిధంగా చెప్పాలంటే నెంబర్‌టూ స్థానంలో ఉన్నమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రపంచం యావత్తూ నివ్వెరపోయేలాచేసింది. ప్రస్తుత ప్రభుత్వం ముందు అనేక సవాళ్లున్నాయని చెపుతూ ఇమ్రాన్‌ఖాన్‌పై విమర్శల దరువువేసారు. పనామా కుంభకోణాలపేరుతో నవాజ్‌షరీఫ్‌ప్రభుత్వాన్ని కూలదోసివచ్చిన ప్రభుత్వంఅనేక లోపభూయిష్ట విధానాలు అమలుచేయడంతో నేటి ఆర్థిక సంక్షోభానికి కారణమైందంటూ చెప్పుకొచ్చిన ఆర్థికమంత్రి తమ ప్రభుత్వం ఏంచేస్తుందన్నది మాత్రం స్పష్టంచేయలేదు. దక్షిణాసియాలో అద్భుత పనితీరు చూపిచేపాకిస్థాన్ స్టాక్ మార్కెట్‌లో స్టాక్స్ అన్నీ కుప్పకూలుతున్నాయి. నవాజ్‌షరీఫ్ కాలంలో ప్రపంచంలోనే ఐదోర్యాంకు సాధించింది. దిగుమతులు చెల్లింపులకు సైతం డాలర్‌కరెన్సీలేని పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో ఉంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు 923 మిలియన్ డాలర్లు క్షీణించి 3.68 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి 2019లో ఆరుబిలియన్ డాలర్లు బెయిలౌట్ ప్యాకేజిని అందుకోగలిగింది. మరో 1.1 బిలియన్ డాలర్లను గత ఏడాదే సాధించుకున్నప్పటికీ వరదల రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో పరిస్థితిలో ఎంతమాత్రం మార్పు రాలేదు. ఆర్థిక పునరేకీకరణలో విఫలం కావడంతో పాకిస్థాన్‌కు నిధులు పంపిణీని ఐఎంఎఫ్ నిలిపివేయడంతో మరోసారి దాయాది పరిస్థితి దిక్కుతోచని విధంగా తయారయింది. ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువలు 200కి చేరిందంటేనే పాకిస్థాన్ సంక్షోభ పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఒక్కరోజులోనే 12 రూపాయలు క్షీణించింది. ఇంటర్‌బ్యాంక్ మారకం విలువల రేటులో అన్ని కరెన్సీల కంటే అత్యంత తక్కువస్థాయికి పడిపోయింది. చుట్టుముడుతున్న పరిస్థితులవల్లనేమో ఏమోకాని ఆర్థిక మంత్రి ప్రస్తుతం పాకిస్థాన్‌ను అల్లాయే కాపాడతాడంటూ వ్యాఖ్యలు చేసారనిపిస్తోంది. ప్రపంచంలో తమ దేశం మాత్రమే ఇస్లాం పేరిట స్థాపితం అయిందని, అందువల్ల అల్లా తమ దేశంపట్ల ప్రత్యేక శ్రద్ధతో చూస్తారన్న ధీమాను వ్యక్తం చేయడం చూస్తుంటే పాలకుల వైఫల్యాల నుంచి గట్టెక్కేపరిస్థితులు కనిపించక, తీవ్ర అసహనంతోనే ఈ వ్యాఖ్యలు చేసారనిపిస్తున్నది. అందులోనూ ఆర్థిక మంత్రిత్వశాఖ లాంటి కీలక శాఖను పర్యవేక్షిస్తున్న మంత్రి స్వయంగా ఈ వ్యాఖ్యలు చేయడాన్ని చూస్తుంటే ఎంతో చేయాలని తపనఉన్నా ఏమీ చేయలేని పరిస్థితిని, నిస్సహాయతను స్పష్టంచేసినట్లుగా కనిపిస్తోంది. అదేమి దురదృష్టమోకానీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కింద పాలనాపగ్గాలు చేపట్టిన మరుసటిరోజు నుంచి పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి పెనుసవాళ్లు చుట్టుముట్టాయి. గల్ఫ్‌దేశాలనుంచి కానీ ఇస్లామిక్ దేశాల కూటమి నుంచి కూడా ప్రస్తుత పాలక ప్రభుత్వానికి అంతంతమాత్రంగానే సాయం అందుతోంది. నిన్నమొన్నటివరకూ పెద్దన్నగా అండగా నిలిచిన సౌదీ కూడా ఇపుడు ఆశించిన స్థాయిలో ఉదారతను చూపించడంలేదనే ఆక్రోశం పాక్ పాలకుల్లో కనిపిస్తోంది. మరో పక్క పెద్దదిక్కుగా నిలిచి ప్రాజెక్టులకు నిధులు సాయం చేస్తూ, భారీ ప్రాజెక్టులను ఆధునీకరించుకుంటూ స్వామి కార్యంతోపాటు స్వకార్యాన్ని కూడా చైనా చక్కబెట్టేసుకుంటున్నది. ఇచ్చిన రుణం, నిధులు ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. ఈతరుణంలో అలిసి సొలిసిన ఆర్థిక మంత్రికి దేవుడుగుర్తుకురావడం సహజపరిణామమే. అందువల్లనే పరిస్థితులకు అనుగుణంగా తీవ్ర అసహనం, సవాళ్లకు ఎదురీత వంటి వాటితో పాకిస్థాన్‌ను అల్లాయే పరిరక్షించకపోతాడా అంటూ ఆర్థికమంత్రి తన వింతవైఖరిని బయటపెట్టుకున్నారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడంతోపాటు అగ్రరాజ్యాల నుంచి రుణసమీకరణ పెట్టుబడుల సమీకరణతో దేశాన్నిగట్టెక్కించాల్సిందిపోయి అంతాఆయనే అన్నీఆయనే అంటూ దేవుడిపై భారంవేసి చేతులుదులిపేసుకుంటే పాలక ప్రభుత్వ మనుగడకు చివరిరోజులు దాపురిస్తాయని గుర్తెరగాలి.

కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.



మిల్టన్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

## ప్రజావాక్కు



### అధికారులపై దురుసు ప్రవర్తన?

ప్రభుత్వ పాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల పనితీరు ఎంతో ముఖ్యం. ఇరువురి సమన్వయంతోనే ప్రజాసమస్యలు, సర్కారు అభివృద్ధి పనులు ముదుకు సాగుతాయి. అయితే అక్కడక్కడ వీరిసమన్వయ లోపంతో అధికారులపై ప్రజాప్రతినిధులు దురుసుగా ప్రవర్తిస్తూ అవమానిస్తున్నారు. అందులో ఎక్కువగా మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు ఉండడం గమనార్హం. దీనికి గణతంత్ర దినోత్సవం రోజున కరీంనగర్ జిల్లా మానుకొండూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఏఇ తిరుపతిపై ఎంపిపి సులోచన భర్త శ్రీనివాస్ రెడ్డి దురుసుగా ప్రవర్తించి నీటీసీసా విసరడమేనిదర్శనం. పిహెచ్‌సి నిర్మాణ భూమి పూజ గురించి ఎఇని ఎంపిపి భర్త అడిగే హక్కు ఎక్కడిది. ఇది అధికారపార్టీ ప్రజాప్రతినిధుల దురహంకారంగా భావించవచ్చు. అధికారుల స్థాయిని మరచి చిల్లరగా ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ఇది ఎంతవరకు సమంజసం. వారి పట్ల దురుసు ప్రవర్తనా? అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, దూషించిన సామాన్యులపై కేసులు మోపుతున్నారు. మరి ప్రజప్రతినిధులపై ఎందుకు చర్యలు తీసుకోరు?

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ఎరువుల కొరత పట్టదా?

ముఖ్యమంత్రి సొంత జిల్లాతోసహా రాష్ట్రవ్యాప్తంగా రబీ పంటలకు కావల్సిన ఎరువులు లభించక రైతులు ఇబ్బందిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆర్‌బికెలు చేష్టలుడిగి చోద్యం చేస్తున్నాయి. వ్యవసాయశాఖలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య మరింత జటిలమయింది. పాలకుల నిష్ప్రయాప్రియత్వంతో రైతులు అన్నివిధాలా నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కువగా నష్టపోతున్నది రైతాంగం అని చెప్పకతప్పదు. 70శాతం మంది వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రహస్యం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్‌కు జిఎస్టీ ఇతర రూపాల్లో వచ్చిన రూ.982 కోట్లు కేంద్రం వెనక్కి తీసుకోలేదని మంత్రి బుగ్గన వివరణ ఇచ్చారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు సాంకేతిక సమస్యల వలన వారం, పది రోజులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. పనిలో పనిగా గత ప్రభుత్వంపై బురద జల్లి, తాను తక్కువ వడ్డీకి అప్పు తీసుకువస్తున్నట్లు సమర్థించుకున్నారు. అయితే తీసుకువస్తున్న అప్పుల నుండి, విడుదల చేస్తున్న జి.ఓల వరకు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు.

-కె. అశోక్‌కుమార్, విజయవాడ

### ప్రాతిపదిక ఏది?

జనసేనతో పొత్తు కొనసాగుతుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. అయితే జనసేన పార్టీతో ఏ సందర్భంలోనూ రాష్ట్ర బిజెపి వారు కలిసిపాల్గొన్న దాఖలాలు లేవు. పొత్తుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ లేదు. కనీస ఉమ్మడి కార్యాచరణ లేదు. అలాగే బిజెపి వారు తెలుగుదేశంతో పొత్తు లేదంటుంటే అందుకు విరుద్ధంగా జనసేన పావులు కదపడం చూస్తున్నాం. ఈ పోకడ ఇరు పార్టీలకు మంచిదికాదు. ప్రజాక్షేత్రంలోస్పష్టత, పారదర్శకత లేకుండా ప్రజావిశ్వాసాన్ని పొందలేరు. బిజెపి విషయానికి వస్తే వారు అధికార పార్టీతో లాలూచీ రాజకీయం నెరపుతున్నారన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. జనసేన పార్టీ వారు ఈ వాస్తవం పరిగణనలోకి తీసుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అహర్నిశలు శ్రమించాలి

భారత్‌లోని మొత్తం సంపదలో 40 శాతం కేవలం ఒక్క శాతం ధనవంతుల దగ్గరే ఉన్నదని, అట్టడుగున ఉన్న 50 శాతం జనాభా వద్దకేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉన్నదని ప్రముఖ హక్కుల సంస్థ ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ భారత్‌లోని ఆర్థిక అసమానతలపై సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా నివేదికను వెల్లడించింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా భారత్‌లో పరిస్థితి ఇంత దారుణంగా ఉండటం, ధనవంతులు మాత్రమే బాగుపడడం మిక్కిలి శోచనీయం. మేము అదిచేసాం, ఇదిచేసాం అని గొప్పలు చెప్పుకునే నాయకులు ఇకనైనా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టాలి. అట్టడుగున ఉన్న వారి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ప్రచార సాధనంగా రేడియో

మోడీ పాల్గొనే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తప్పనిసరిగా ప్రత్యక్ష ప్రసారం చేస్తుంటుంది ఆల్ ఇడియా రేడియో. జాతీయ వార్తల్లోనే కాక ప్రాంతీయ వార్తలు, గంట గంటకు ప్రసారమయ్యే వార్తల ముఖ్యాంశాల్లోనూ మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చెబుతుంటుంది. ఇవి చాలక ప్రత్యేక కార్యక్రమాలను కూడా ప్రసారం చేస్తుంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకేమో అంతగా ప్రాధ్యాత ఇవ్వడం లేదు. నామ్‌కే వాస్తేగా చెప్పి ఊరుకుంటోంది. మోడీ ప్రధాని అయ్యాక అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయాయి. విశ్వసనీయతను కోల్పోయాయి. ఆల్ ఇండియా రేడియో వాటిల్లో ఒకటిగా ఉంది.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యా ప్రగతిలో మన ప్రస్థానం?

**స్వాతంత్ర్యంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136 లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది. అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు.**



మేకిరి దామోదర్

ఆది మానవ దశ నుంచి ఆధునిక మానవుని సమకాలీన వికాసానికి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి, చైతన్యానికి ప్రధాన కారణం విద్య. లోకాలు నశించినా విద్యనశించదు. నిజంగా చెప్పాలంటే సంపద అంటే విద్య మాత్రమే. దీనిని పాలకులు, వారసులకు బాధ్యతతో అందించాల్సి ఉంది. మిగిలినది ఏది అసలైన సంపద కానేకాదు. అలా పూర్వ కాలం నుండే మన భారతదేశం ప్రపంచ దేశాలకు విద్యాధామంగా విరాజిల్లింది. గణితం, ఖగోళం, ఆయుర్వేదం, తత్వశాస్త్రం వంటి వాటికి కేంద్రబిందువు. ఆ కాలంలో చైనా, ఇండోనేషియా, కొరియా, జపాన్, పర్షియా, మయన్మార్, టర్కీ మొదలగు దేశాల విద్యార్థులు ఇక్కడే విద్య నేర్చుకున్నారు. నాటి నుండి భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా మనదేశం నిలిచింది. స్వాతంత్ర్యానికి ముందే ఆంగ్లేయులు మద్రాస్, బొంబాయి, బెంగాల్ తదితర ప్రాంతాల్లో ఓ సర్వే చేశారు. ప్రాంతీయ భాషల్లో పాఠశాలలు విరివిగా ఉన్నాయని, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఆ సర్వేలో తెలుసుకున్నారు. అంతేకాదు ఐరోపా ఖండంలోని పాఠశాలలన్నీ కలిపినా భారతదేశంలోని బడులకు సరిపోవని ఆ సర్వే నిర్ధారించింది. ఒకసారి బ్రిటిష్ పార్లమెంట్‌లో 1835 ఫిబ్రవరి రెండున మైకేల్ అనే పార్లమెంటేరియన్ ప్రసంగిస్తూ నేను భారతదేశమంతటా పర్యటించాను, అక్కడ దారిద్ర్యమే లేదు. ఆ దేశంలో మహత్తర సంపద ఉండుటకు కారణం ఆదేశ విద్యావిధానమే అన్నారు. భారతీయ విద్యావిధానాన్ని ధ్వంసం చేయకపోతే దానిని బానిసగా మార్చలేం అన్నారు. అలా మొదలైన ఆంగ్లేయ పాలకుల కుట్రలు, కబంధహస్తాల్లో మన సంపద దోపిడీతోపాటు దేశంలో మెకాలే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి గురుకుల విద్యను ధ్వంసం చేశారు. ఆనాటి నుండి మొదలైన విద్యావిధ్వంసంతో మన చదువుల రూపురేఖలు మారిపోయి, భారతీయ సమాజాన్ని బానిస బతుకులుగా మార్చబడినాయి. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక విద్యావ్యవస్థను సరిదిద్దే క్రమంలో అనేక ఆటుపోటులు ఎదుర్కొని నిలదొక్కుకుంటుంది. ఓనమాల దశ నుంచి విశ్వవిద్యాలయ, సాంకేతిక విద్యల వరకు ఎన్నో విజయాలు సాధించాం. మేధాసంపత్తి, నైపుణ్యాలలో మన భారతీయులే ప్రముఖులై నేడు వారు ప్రపంచ దిగ్గజ సంస్థలకు, కంపెనీలకు అధిపతులైనారు. వారంతా మన దేశంలోనే విద్య నేర్చుకున్నారు, మనవారే. మనదేశంలో విద్యాభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ, ఇంకా చేరుకోవలసిన గమ్యాలు, ఛేదించాల్సిన సవాళ్లు చాలానే ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం దేశ విద్యారంగంలో మార్పుల కోసం విద్యాకమిషన్లు వేశారు.

భారత ప్రభుత్వచట్టం 1935 ప్రకారం విద్యను అందించే బాధ్యత రాష్ట్రాలది. అలా కాకుండా దేశవ్యాప్తంగా ఒకే విద్యావిధానం ఉండాలని జాతీయ విద్యావిధానం నిర్దేశించడంతో 1976లోరాజ్యాంగ సవరణ చేపట్టి, విద్యను ఉమ్మడిజాబితాలో చేర్చారు. జాతీయ చట్టాల స్ఫూర్తి దెబ్బతినకుండా రాష్ట్రాలు తమ అవసరాల మేరకు వాటిని మార్పులతో అమలు చేస్తున్నాయి. ఇలా కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి కృషితో విద్యాభివృద్ధి కొనసాగుతున్నది. 1947లో విద్యకు కేంద్ర బడ్జెట్ రూ.1.38 కోట్లు కేటాయించగా నేడు రూ. 1.04 లక్షల కోట్లు. నాడు అక్షరాస్యత 12 శాతం ఉంటే నేడు 77.70 శాతం. విద్యార్థుల సంఖ్య నాడు (పాఠశాల, ఉన్నత విద్య కలిపి) 39.50 లక్షలుంటే నేడు అది30.29 కోట్లు. మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి 20 విశ్వవిద్యాలయాలుగా ఉండగా ఇప్పుడు అవి 1,055కు పెరిగినాయి. అలాగే నాడు ఇంజినీరింగ్ కళాశాలలు



కేవలం 33 ఉండేవి. ఇప్పుడవి ఏకంగా 3,600లకు చేరాయి. దేశంలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 44.50 కోట్లకు చేరినారు. ఇది రష్యా, పాకిస్థాన్, బ్రిటన్ల మొత్తం జనాభాతో సమానం. అలాగే 1947 లో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి చేసిన ఖర్చు రూ.1.38 కోట్లు. అదే నేడు రూ.1.04 లక్షల కోట్లు. అమెరికా తర్వాత ప్రపంచంలో అత్యధికంగా ఆంగ్లం మాట్లాడుతుంది మన భారతీయులే. మనదేశం తర్వాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు విద్యాపరంగా మనకంటే ముందున్నాయి. విముక్తిలో వెనుక, విద్యలో ముందు 1948లో విముక్తి పొందిన దక్షిణ కొరియా 100 శాతం అక్షరాస్యతకు చేరుకుంటుంది. ప్రతిష్టాత్మకంగా క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్ పొందిన తొలి వంద యూనివర్సిటీల్లో ఏకంగా ఆరు వీరివే. పరిశోధనలకు అత్యధికంగా జిడిపిలో 4.91 శాతం ఖర్చు చేస్తున్న రెండవ దేశం ఇదే. 1948లో విముక్తి పొందిన ఇజ్రాయిల్, బర్మా అలాగే 1961లో విముక్తి పొందిన దక్షిణాఫ్రికా దేశాలు సంపూర్ణ అక్షరాస్యత దిశగా పయనిస్తున్నాయి. పరిశోధనలపై జిడిపిలో అత్యధికంగా ఇజ్రాయిల్ 4.95 శాతం ఖర్చు చేస్తుంది. 19-24మధ్య వయసు భారతీయుల్లో ఐదుశాతం మంది వృత్తి విద్యను నేర్చుకుంటుండగా అదే అమెరికాలో 52 శాతం, జర్మనీలో 75శాతం, దక్షిణ కొరియాలో 96 శాతం మంది శిక్షణ పొందుతున్నారు. 2021గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 132దేశాల్లో భారతదేశం 46వస్థానం. ఇలా ప్రపంచస్థాయిలో మనకంటే వెనుకకు విముక్తి పొందిన దేశాలు ముందడుగు వేయడం గమనార్హం. వారి విధానాల నుండి స్ఫూర్తి పొంది, మనం ముందుకు వెళ్లాల్సి ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాల అమృతోత్సవాలు జరుపుకున్నాం. వందశాతం అక్షరాస్యత సాధనలక్ష్యంగా సాగుతున్న దశాబ్దాల విద్యాకృషిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాం. సమర్థులైన బోధకులు, మౌలిక వసతులు, నిధుల కొరత వేధిస్తూనే ఉంది. అయినా దృఢ సంకల్పంతో మనదేశం ముందడుగు వేస్తుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాకేంద్రంగా మనదేశం పరిఢవిల్లుటకు నిపుణులు కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలి. విద్యావ్యవస్థలో అన్ని స్థాయిల్లో సమర్థులైన బోధకులను తయారు చేసుకోవాలి. అత్యుత్తమ పాఠ్యప్రణాళికలు, మూల్యాంకన పద్ధతులను పాటించాలి. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల్ని, నైపుణ్యాల్ని మెరుగుపరచాలి. శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, గణిత, సైన్స్ రంగాల్లో బోధన, పరిశోధనల్లో బలోపేతం చేయాలి. యువతను ఉపాధి, ఉద్యోగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంస్కృతిని చదువుల్లో భాగం చేయాలి. ఇంటర్ విద్యలోని 27శాతం మందే ఉన్నతవిద్యలో అడుగుపెడుతున్నారు. దాన్ని 2035 నాటికి 50 శాతానికి పెంచాలి. అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చి 100 శాతం అక్షరాస్యత పాటించాలి. ప్రతి విద్యార్థికి ఉద్యోగ, ఉపాధులు లభించేలా దేశంలో వృత్తి విద్యల ప్రాధాన్యతపెంచాలి. దేశంలో పరిశోధన అభివృద్ధి పత్రాల సమర్పణకే పరిమితం కాకుండా ఉత్పత్తి దశకు తీసుకెళ్లేలా పారిశ్రామిక ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించాలి. ప్రపంచ ర్యాంకింగ్‌లో పటిష్ట ప్రణాళికలతో సమర్థ ఆచరణతో అంతర్జాతీయ సహకారం తీసుకొని విద్యానాణ్యత ప్రమాణాలు గణనీయంగా పెంచుకోవాలి. ప్రపంచదేశాల్లో విద్యాప్రగతి పథంలోని దేశాలస్ఫూర్తిని, విధానాలను, నిపుణుల సూచనలమేరకు మన పాలకులు అనేక సవాళ్లను అధిగమిస్తూ, మనదేశ విద్యారంగం గణనీయమైన ప్రగతిని సాధించాలి. స్వాతంత్ర్యంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషిచేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది. అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు. ●

# ఆర్థిక మాంద్యం ముంగిట యావత్ ప్రపంచం

ఐ.ప్రసాదరావు

ఈ సంవత్సరంలో, 2008 ఆర్థిక మాంద్యాన్ని మించిన మాంద్యం ప్రపంచాన్ని చుట్టనుందని ఐక్యరాజ్య సమితి, ఐ.ఎమ్.ఎఫ్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రపంచంలో పేరుపొందిన టెక్ కంపెనీలు వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నాయి. తాజాగా గూగుల్ సంస్థ 12వేల మందికి ఉద్వాసన పలకడంతో యావత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇటీవలకాలంలో మెటా, ట్విట్టర్, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, బైజుస్, అమెజాన్, సిగ్వీ వంటి సంస్థలు వేల సంఖ్యలో ఉద్యోగస్తులను ఇంటికి పంపుతున్నాయి. ఇప్పటికే అనేక మందిని క్యాంపస్ సెలక్షన్‌ద్వారా సెలక్షన్ చేసినా, కాల్ లెటర్స్, నియామక ఉత్తర్వులు ఇవ్వడం లేదు. చాలా మంది నిరాశలో ఉంటూ, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి. 2025 వరకూ ఈ ఆర్థిక సంక్షోభం కొనసాగుతుందని వివిధ అంతర్జాతీయ సంస్థలు అంచనా వేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం కొవిడ్‌కాలంలో అన్ని పరిశ్రమలు మూతపడ్డా, సాఫ్ట్‌వేర్ రంగం మాత్రం అన్నిదేశాల్లో ఊపందుకుంది. అన్ని పనులు ఆన్‌లైన్‌లో జరగడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగినాయి. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు కూడా భారీగా పెరిగాయి. ఆన్‌లైన్ ద్వారా విద్య, మెడిసిన్, మీటింగ్‌లు, రకరకాల సేవలు, వ్యాపారాలు భారీఎత్తున జరగడంతో ఉవ్వెత్తున సేవారంగం ఎగిసింది. ప్రస్తుతం సామాన్య పరిస్థితులు నెలకొనడంతో మిగిలిన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు యధావిధిగా పనిచేయడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు తీసేపనిలోవివిధ కంపెనీలు నిమగ్నమై ఉన్నాయి. దశలవారీగా ఇంటికి పంపే పనిలో ఉన్నాయి. దీనికితోడు ద్రవ్యోల్బణం, అధిక ధరలు, బ్యాంక్ వడ్డీరేట్లు, నిర్వహణాభారం పెరుగుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా ఉద్యోగాల కోతకు కారణం అని గుర్తెరగాలి. ఇక రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కూడా సప్లయ్ చైన్‌కు ఆటంకం, ధరలు పెరుగుదలకు కారణం అవడంతో చాలా టెక్ కంపెనీలు, ఖర్చుతగ్గించుకునే క్రమంలో వేలసంఖ్యలో ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్నాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ముప్పై లక్షల ఉద్యోగాలు గాలిలో కలిశాయి. దీంతో నిరుద్యోగం పెరిగి, కొనుగోలు శక్తి పడిపోతుంది. వస్తు ఉత్పత్తి తగ్గి, పారిశ్రామిక రంగం కుదేలైపోతుంది. ఈ విధంగా ఎగుమతులు తగ్గి దాదాపు అన్ని దేశాలు విదేశీ మారక ద్రవ్యం కోల్పోయి, ఆర్థికాభివృద్ధి రుణాత్మక దిశగా పయనించి, అనేక దేశాలు మరెన్నో శ్రీలంకలుగా కళ్లముందు కదలాడే పరిస్థితి దాపురించనుంది. ఈ ఆర్థిక సంక్షోభం ప్రస్తుతం యూరోప్ దేశాల్లో చురుగ్గా దావానలంలా చుట్టుముడుతుంది. ఈ పరిస్థితి మనకు కూడా ఈ సంవత్సరం జూన్ నెల తర్వాత నుంచి కనపడుతుంది అని పలువురు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికీ మనదేశంలో స్వాతంత్ర్యం అనంతరం నాలుగుసార్లు 1956,1966, 1973, 1980 సంవత్సరాల్లో వచ్చి, దేశ ఆర్థికాభివృద్ధి మైనస్‌లో పడినట్లు దేశ ఆర్థిక చరిత్ర చెబుతుంది. తస్మాత్ జాగ్రత్త. ప్రస్తుతం రాబోయే ఆర్థికమాంద్యాన్ని తట్టుకోవడానికి ప్రజలు తమవద్దఉన్న ధనాన్ని అనవసర, అనుత్పాదక, విలాస వస్తువులపై ఖర్చు చేయరాదు అని పలువురు ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ●

# తలరాతలు మార్చిన వరదాత గాంధీ!



రమాప్రసాద్ ఆదిభట్ల

'అహింసా పరమో ధర్మః' అనేది ఉపనిషత్ వాక్యం. ఈ మహత్తర ధర్మాన్ని తన జీవితంలో ఆచరించి, మానవాళిని పరిపుష్టం చేసిన మహోన్నత వ్యక్తి, మహత్తర శక్తిమహాత్మాగాంధీ. ఆయన జీవన తత్వం, జీవితతత్వం సర్వులకు స్ఫూర్తివంతం. దీప్తివంతం. అందుకే 'చరకా యంత్రం చూపించి / స్వదేశీ సూత్రం నేర్పించి/ గుప్పెడు ఉప్పుని పోగేసి/ నిప్పుల ఉప్పెనగా చేసి' అని కవితాత్మకంగా గాంధీజీని ఆవిష్కరించేరు సినీ గేయకవి సిరివెన్నెల సీతారామశాస్త్రి. గాంధీ పథాన్ని, విధాన్ని, విధానాన్ని, తత్వాన్ని, తాత్వికతను వివరిస్తూ 'రామనామమే తలపంత/ ప్రేమ ధామమే మనసంతా/ కర్మయోగమే జన్మంత/ధర్మక్షేత్రమే బతుకంతా' అంటూ కవితాత్మకతతో, తాను గాంధీజీని దర్శించి లోకానికి దర్శనం చేయించేరు సీతారామశాస్త్రి. 'భరతమాత తలరాతను మార్చిన విధాతరా గాంధీ. తరతరాల యమ యాతన తీర్చిన వరదాతరా గాంధీ' అని గాంధీజీని అభివర్ణించేరు సిరివెన్నెల. 'ఆంగ్లేయుల రాక్షస అణచివేతకు వ్యతిరేకంగా గాంధీజీ ప్రదర్శించిన త్యాగనిరతి, అంకితభావం, దక్షిణాఫ్రికాకు, యావత్ ప్రపంచానికి గొప్ప వారసత్వం అని గాంధీజీని ప్రశంసించేరు నెల్సన్ మండేలా. అంతేకాకుండా 'లోకానికి మోహన్ దాస్ కరంచంద్ గాంధీని భారతీయులు ఇచ్చేరు. మహాత్మాగాంధీజీని లోకానికి దక్షిణాఫ్రికా వాసులు అందించేరు' అని శ్లాఘించారు మండేలా. అవును దక్షిణాఫ్రికా వెళ్లిన తర్వాతే కదా గాంధీజీలో విభిన్నమైన పెనుమార్పు వచ్చింది. నాయకత్వ పటిమ, కార్యదీక్ష, స్వాతంత్ర్యకాంక్ష, పరివర్తనా క్రమం వెళ్లూనుకుంది. 'గాంధీజీ కళ్ల వెనుక ఏముందో, ఏ సుదూర నేల ఆ కళ్లను బంధించిందో తెలుసుకునేందుకు మేం ప్రయత్నిస్తూనే ఉన్నాం. ఆయన మాకు తరచూ అవగాహన అవుతుండురు. గాంధీజీతో మేం వాదిస్తాం. ఒక్కొక్కప్పుడు గాంధీజీపై కోపగిస్తాం కూడా. సమచిత్తం కోల్పోయినందుకు ఆ తర్వాత మేం చాలా సిగ్గుపడుతుంటాం అని అనంటారు గాంధీజీ గురించి చెబుతూ పండిట్ జవహర్‌నెహ్రూ. గాంధీజీ ఋజు వర్తనాన్ని, అంతర్గతశక్తిని, అంకితభావాన్ని, మనోధైర్యాన్ని, ఇతరులపైన వేసిన బలమైన ముద్రను, ఇతరులను ప్రభావితం చేసిన తీరును నెహ్రూజీ చెప్పిన ఈ మాటలు చెప్పకనే చెబుతాయి. ఆటంకాలు ఎన్ని ఎదురైనా ఒక దీక్షగా, మనో తపస్సుగా, సంకల్పబలంతో ముందుకు కదిలేరు గాంధీజీ. మానవాళికి ఆయన అందించిన విలువలు అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీఅందరికీ ఆరాధ్యనీయమైనవే. 'గాంధీ సమస్త మానవ కోటికి చెందినవారు. బుద్ధుని తర్వాత సకల మానవ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన మహాపురుషుడు గాంధీ ఒక్కరే. గాంధీజీ విధానం, గాంధీజీ జీవన తత్వం, జీవిత తత్వాలు, జాతికి అందించిన సందేశం, సమస్త ప్రపంచానికి, సర్వమానవ కోటికీ మార్గదర్శకమే అనంటారు రాహుల్ సాంకృత్యాయన్. 'పిడుగు పడితే పాడయ్యేది ఒక ఊరో ఒక వాడో. అగ్ని పర్వతం బద్దలైతే బూడిదయ్యేది ఒకటి, రెండు పరగణాలే. భూకంపం సంభవిస్తే ఒకరాష్ట్రమో ఒక దేశమో. ప్రకృతి ప్రదర్శించిన, ఈ భయానక రూపాల కంటే శతాధికంగా, సహస్ర విధాలుగా భయానకమైనది మహాత్మాగాంధీ హత్య అనంటారు గాంధీజీ హత్యమీద రాసిన సంపాదకీయంలో ప్రముఖ సంపాదకులు కీ.శే నార్ల వెంకటేశ్వరరావు గారు. సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింసలు, మానవ రూపం లో ఈ ధరాతలంలో నడయాడి, సమస్త మానవాళికి ఓ సందేశంలా నిలిస్తే, ఆ రూపం పేరు మహాత్మా గాంధీ. జీవితాన్ని సత్యం అహింసల జీవన వ్రతంగా సాగించి, తన జీవితమే తన సందేశమని, లోకానికి చాటి చెప్పిన జగజ్జేత మహాత్మాగాంధీ. అహింస అనేది ఓ తిరుగులేని బలమైన ఆయుధంగా, ప్రపంచానికి తెలిసి వచ్చింది గాంధీజీవలనే. అలాగే గాంధీజీ అస్పృశ్యత నివారణా ఉద్యమం చేపట్టిన తర్వాతే అంటరాని తనం అమానుషమైన సాంఘిక దురాచారంగా అంతా గమనించేటంతటి స్థాయిన ప్రజల దృష్టిలో పడింది. బాల్య వివాహాలను ఎదిరించేరు గాంధీజీ. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. బోధించిన ప్రతి విషయాన్ని ఆచరించి చూపించేరు గాంధీజీ. గాంధీజీ జీవించిన కాలంలోనే షిర్డీ సాయిబాబా, భగవాన్ రమణ మహర్షి, యుక్తేశ్వర బాబా మొదలైన ఆధ్యాత్మిక మహనీయులు జీవనం సాగించేరు. ఆధ్యాత్మిక జ్యోతులను మానవాళికి అందించేరు. కానీ వారిని ఎవ్వరినీ ఎప్పుడూ గాంధీజీ కలిసినట్లు కానీ, వారి సహకారం తీసుకున్నట్లు గానీ మనకు కనపడదు. అయితే రమణమహర్షి, గాంధీజీ ఇద్దరి ప్రయత్నాలు సంపూర్ణ విముక్తి కోసమే. సంపూర్ణ వికాస సమున్నత కోసమే అని చెప్పుకోవాలి. ఇద్దరూ బంధరహిత సత్య మార్గాన్ని అన్వేషించడం కోసమే తపించేరు. తేడా ఏంటంటే రమణ మహర్షిది అంతర్ముఖ యత్నం. గాంధీజీది దేశవ్యాప్త బహిర్ముఖ ప్రయత్నం అని పెద్దలు అంటారు. దీనికి రుజువుగా ఓ దృష్టాంతాన్ని చెబుతారు కొందరు పెద్దలు. అదేంటంటే ఓ పర్యాయం బాబూ రాజేంద్రప్రసాద్‌గారో, జమ్నాలాల్ బజాజ్‌గారో రమణ మహర్షిని కలిసి, గాంధీగారు చేస్తున్న పోరాటానికి ఆధ్యాత్మిక సహకారం ఇమ్మని అడిగేరట. దానికి రమణులు 'నేను ఇక్కడ చేస్తున్నదే, గాంధీజీ అక్కడ చేస్తున్నారని' అన్నారనేది. గాంధీజీ వ్యక్తిత్వంలో, జీవనంలో, సేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సేవకుడు కానివాడు నాయకుడు కాలేడు. కింకరుడు కానివాడు శంకరుడు కాలేడు. సేవే సర్వం. సేవే సకలం. సేవే సర్వస్వం అని ఆచరించి చూపేరు గాంధీజీ. నువ్వెలా జీవించేవో నీ చేతులు చెప్పాలి. నువ్వెలా మరణించేవో ఇతరులు చెప్పాలి అనంటారు గాంధీజీ. సామాజిక న్యాయం మార్గంలో అవరోధాలుగా మారే అనైతికమైన ఈ యేడు అంశాలను ఏడు సామాజిక పాపాలని చెప్పేరు గాంధీజీ. నియమాలు, నిజాయితీ నిష్ఠలు లేని రాజకీయాలు, మానవత లేని శాస్త్ర విజ్ఞానం, అంతఃకరణ లేని ఆనందం, త్యాగం లేని పూజ, నీతిలేని వాణిజ్యం, పనిలేని సంపద, శీలం లేని విద్య. మహాత్మాగాంధీ జీవనంలో రామనామానికి, నామస్మరణకు ఎంతో ప్రాముఖ్యత కనిపిస్తుంది. రామనా స్వరణతో సత్యశోధనా విధంలో, ఆత్మదర్శనాపథంలో, జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్నారు గాంధీజీ. మానవతా మూర్తిత్వంగా ఎదగగలిగేరు. సందేశ స్వరూపంగా నిలబడగలిగేరు. భగవద్గీతాసారం, భారతీయత, మానవత, దేశభక్తి, సత్యసంధత, జాతీయ భావాల కలబోత గాంధీతత్వం. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్బందర్లో కరంచంద్ గాంధీ, శ్రీమతి పుత్లీబాయి పుణ్యదంపతులకు గాంధీజీ జన్మించేరు. పూర్తిపేరు మోహన్‌దాస్ కరంచంద్‌గాంధీ. కస్తుర్బా గాంధీ గాంధీజీ సతీమణి. న్యాయవాద విద్యలో పట్టభద్రులయ్యేరు. 1893లో దక్షిణాఫ్రికా వెళ్లి 21ఏళ్లు అక్కడే ఉన్నారు. తెల్లవాడు కాని కారణంగా దక్షిణాఫ్రికాలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు నాయకునిగా ఎన్నికయ్యేరు. 1948 జనవరి 20న ఢిల్లీలో నాథూరాం గాడ్సే చేతిలో 78 ఏళ్ల వయసులో హత్యకు గురయ్యేరు. 1914లో దక్షిణాఫ్రికాలో గాంధీజీని మొదటిసారి 'మహాత్మ' అని అన్నారు. మహాత్ముడు అనే బిరుదుతో రవీంద్రనాథ్ ఠాగూర్ భారత్‌లో మొదటగా గాంధీజీని ప్రస్తావించేరు. అలాగే అందరికన్నా ముందుగానే నేతాజీ గాంధీజీని 'జాతిపిత' అని సంబోధించేరు. వెరసి గాంధీ మహాత్ముని లాంటి నరుడు ఒక్కరు ఈ ధరాతలంలో నడయాడిన యీనాటి సంగతి, భావి తరాలకు నమ్మశక్యం కానిదిగా అనిపించవచ్చు అని గాంధీజీ గురించి ఐన్‌స్టీన్ మహాశయుడు చేసిన వ్యాఖ్య గాంధీజీ మహోన్నత వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. ●



నేడు మహాత్మాగాంధీ వర్ధంతి

30-1Pg5:Layout 1 1/30/23 11:56 PM Page 1



# ప్రజల భాగస్వామ్యంతోనే 'గణతంత్ర'వ్యవస్థ శక్తిమంతం




**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ ప్రజలు గణతంత్ర స్ఫూర్తిని మరింతపటిష్టంచేసేందుకు నిరంతరం కృషిచేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే మరింతగా శక్తివంతం అవుతుందని ప్రధానిమోదీ పేర్కొన్నారు. నెలవారీ 97వ మన్‌కీబాత్‌లో మోదీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని, దేశం కోసం ప్రతి ఒక్కరూ పని చేసినప్పుడే మన గణతంత్రవ్యవస్థ శక్తివంతం కాగలదని అన్నారు. ఇటీవల పద్మా అవార్డులు సాధించిన విజేతల నుప్రశంసించారు. వారంతా కూడా 'మొదట దేశం' అన్న స్ఫూర్తితోనే ముందుకు నడిచారని గుర్తుచేసారు. పద్మా విజేతల్లో ఆరుగురు గిరిజన ప్రాంతంనుంచి ఎక్కువమంది సాధించుకున్నారని ఇది ఎంతో గర్వకారణమన్నారు. తోతో, హోక్యుం, కువి, మండా తెగల గిరిజనులకు పద్మా అవార్డులు లభించడం దేశంలో వారుచేస్తున్న నిరంతర కృషికి నిదర్శనమన్నారు. దేశప్రజలందరికీ ఎంతో గర్వకారణం అన్నారు.వారి జీవితాలను మొత్తం 'మొదట దేశం' అన్న నినాదంతోనే అంకితంచేసారని అంకితభావంతో పనిచేసి ఎన్నదగిన అవార్డులు రివార్డు లజోలికి పోలేదని మోదీ అన్నారు. తాము చేపట్టిన పని పూర్తి అయిన తర్వాత లభించే సంతృప్తిని వారు పెద్ద అవార్డుగా పరిగణించారని గుర్తుచేసారు. ఇలాంటి గర్వ కారణమైన ప్రముఖులను గౌరవించుకోవడం ద్వారానే దేశప్రతిష్ట కూడా మరింత ఇనుమడిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఆదేవిధంగా 1200 ఏళ్లనాటి గ్రామంలో మినీ రాజ్యాంగ పీఠికను ఈసందర్భంగా ప్రస్తావించారు. తమిళనాడు లోని ఉతిర్మేరూర్ గ్రామంలో 1200 ఏళ్లనాటి మినీ రాజ్యాంగం ఉందని, గ్రామ సభను ఎలా నిర్వహించాలి, సభ్యులను ఎలా ఎంపిక చేయాలి అన్నవి వీటిలో పూర్తిగా వివరించిన శిలాశాసనం అక్కడ ఇప్పటికీ దర్శన మిస్తుందన్నారు. అదే విధంగా 12వ శతాబ్దంనాటి బసవేశ్వరుని అనుభవ్‌మండపం కూడా చరిత్రాత్మకమని అన్నారు. స్వేచ్ఛగా చర్చలు జరిగేవని గుర్తుచేసారు. కాక తీయ రాజుల కాలంలోని వరంగల్‌రాజులు కూడా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పశ్చిమదేశంలో భక్తిమార్గాలు దేశ సం స్కృతిని మరింత ప్రతిబింబించేలా చేస్తాయన్నారు. యోగా, చిరుధాన్యాలకున్న ప్రాధాన్య తలను వివరించిన మోదీ మనం చేసిన విస్తృతప్రచారంవల్లనే నేడు అంతర్జాతీయంగాప్రజలు యోగాను అనుసరిస్తున్నారని, ఫిట్‌నెస్ అనేది వారి జీవితాల్లో భాగంగా మారిందన్నారు. అదేవిధంగా చిరు ధాన్యాలను కూడా భారీ ఎత్తున విని యోగిస్తున్నారన్నారు. వారి ఆహారంలో చిరుధాన్యాలు ఒక భాగం అయ్యాయన్నారు. వీటివల్ల ఇపుడు సన్న చిన్నకారు రైతులకు ఎంతో మేలుజరుగుతున్నదన్నారు. న్యూట్రీస్,ఆహారధాన్యాలు, చిరుధాన్యాలనుంచి తయారయిన ఆరోగ్య రసాలు ఇపుడు జి20 వేదికల్లో ప్రదర్శనకు ఉంచుతున్నట్లు మోదీ వివరించారు. రేసైకిల్ అండ్ రియూజ్ వ్యవస్థలో ఇవేస్ట్ ఇపుడు కీలకంగా మారుతోందన్నారు. ఇ వ్యర్థాలద్వారా 17 రకాల విలువైన ఖనిజాలను వెలికి తీస్తున్నారని, వాటిని విభిన్న పద్ధతుల్లోకివినియోగిస్తున్నారన్నారు. వాటిలో బంగారం, వెండి, రాగి, నికెల్ వంటివిపుడు ఉన్నాయని గుర్తుచేసారు. కరెన్సీకి సంపదగా నేడు ఇవేస్ట్ మారిందన్నారు. వచ్చేనెల రెండవ తేదీన ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం నిర్వ హించుకుంటున్నామని, ఈ భూములుఇపుడు అంత ర్జాతీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయ న్నారు. రాంసారాను వీటిప్రాధాన్యత పెరిగిందని, స్థానికప్రభుత్వాలు, స్థానిక ప్రజాబృందాలే వీటిని పరిరక్షించడంలో ముందున్నారని, విభిన్నవైవిధ్యాలతో వీటిని కేంద్రం ఈ చిత్తడి నేలల పరిరక్షణ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నదన్నారు.



## పాకిస్థాన్‌లో లోయలో పడిన బస్సు, 42మంది మృతి

**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్థాన్ నైరుతిప్రాంతంలో ఓవంతెనపైనుంచి బస్సు లోయలో పడిన ఘటనలో 42మంది మృతి చెందారు. ప్రమాదం అనంతరం బస్సు లో మంటలు లేవడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపో యాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని లస్బెల్లా జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ముగ్గురు సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 48మంది ప్రయాణిస్తున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్షలు చేయ నున్నారు. లస్బెల్లా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ హమ్జా అంజుమ్ తెలిపారు. బస్సు క్వెట్టా నుంచి కరాచీకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వంతెనపై ఓ స్తంభాన్ని ఢీకొట్టి లోయలో పడిందని చెబుతున్నారు. అతివేగం కూడా ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

# 62మందితో సమాజ్‌వాది జాతీయ కార్యవర్గం

## అధ్యక్షుడుగా అఖిలేష్, ప్రధానకార్యదర్శిగా శివపాల్ యాదవ్




**లక్నో, జనవరి 29:** సమాజ్‌వాది పార్టీ కొత్త కార్య వర్గాన్ని ప్రకటించింది. 62మందిసభ్యులున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్‌ను జాతీయ అధ్యక్షుడుగాను, ఆయన మేనమామ శివపాల్ యాదవ్‌ను ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకుంది. ఆదివా రం మొత్తం జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. 14 మంది ప్రధాన కార్యదర్శుల్లో స్వామిప్రసాద్ మౌర్య, సీనియర్‌నాయకుడు అజామ్‌ఖాన్‌లు కూడా ఉన్నారు.

శివపాల్, అఖిలేష్ యాదవ్‌లు 2016లోనే వేరుకుంపట్లు పెట్టుకున్నారు. తర్వాత మైనుపురి లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా మళ్లీ ఒక్కటి అయ్యారు. పార్టీ వ్యవస్థాపకులు ములాయంసింగ్‌యాదవ్ మరణం తర్వాత జరిగిన ఆ ఉప ఎన్నికల సందర్భంగానే ఆయనమళ్లీ అఖిలేష్‌యాదవ్‌తో కలిసారు. 62 మంది సభ్యుల జాతీయ కార్యవర్గాన్ని పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌లో ప్రకటించింది. 2016లో శివపాల్‌యాదవ్ పార్టీ యుపి యూనిట్ అధ్యక్షులుగా పనిచేసారు. ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్‌పై బహిరంగంగానేయుద్ధంప్రకటించారు. దీనితో యుపి కేబినెట్‌నుంచి ఉద్వాసనకు గురయ్యారు. ఆ తర్వాత శివపాల్‌యాదవ్ ప్రగతిశీలసమాజ్‌వాదిపార్టీ (లోహియా)ను 2018లో స్థాపించారు. ఫిరోజాబాద్ నుంచి తన మేనల్లుడు అక్షయ్‌యాదవ్‌పై పోటీచేసారు. మొయినుపురిలో ఐక్యత రాగం వినిపించారు. మళ్లీ ఆయనకు పార్టీలో ప్రవేశం కల్పిస్తారని అప్పుడే వినిపించింది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగాపనిచేసిన మౌర్య బిజెపినుంచి ఎస్పిలోకి 2022 యుపి ఎన్నికల సందర్భంగానే వచ్చారు. అంతే కాకుండా ఫాజిల్‌నగర్‌స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఇతర ప్రధాన కార్యదర్శులువరంగా రవిప్రకాష్ వర్మ, బల్‌రామ్‌యాదవ్, విశ్వంబర్‌ప్రసాద్ నిషాద్, అవదేష్‌ప్రసాద్; ఇంద్రజిత్‌సరోజ్, రాంజీలాల్ సుమన్, లాల్జీవర్మ, రామ్ అచల్ రాజ్‌బర్; జె ఆంథోని, హరేంద్రమాలిక్, నీరజ్‌చౌదరిలున్నారు. అఖిలేష్ జాతీయ అధ్యక్షుడుగానే కొనసాగుతారు. కిరణ్మయనందా జాతీయ ఉపాధ్యక్షులుగాను, రామ్‌గోపాల్‌యాదవ్ జాతీయ ప్రధాన ప్రత్యేకకార్యదర్శిగాను కొనసాగుతారు. సుదీప్ రంజన్‌సేన్ పార్టీ కోశాధికారిగా ఉంటారు. అలాగే 19 మంది జాతీయ కార్యదర్శులుంటారు. వారిలో మధు గుప్తా, కమల్ అఖ్తర్, రాజేంద్రచౌదరి, రాజీవ్‌రాయ్, అభిషేక్‌మిశ్రాలుంటారు. జయాబచ్చన్, అబూసిమ్ అజ్మి, రామ్‌గోవింద్‌చౌదరి, పవన్‌పాండే, లీలావతి కుష్వాహా, ఉజ్వల్‌రమణ్‌సింగ్, అక్షయ్‌యాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, రాజ్‌కుమార్‌మిశ్రాలు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

# ఆస్పత్రిపై ఉక్రెయిన్ రాకెట్ దాడి, 14మంది మృతి



**మాస్కో, జనవరి 29:**ఉక్రెయిన్ జరిపిన రాకెట్‌దాడిలో 14మంది చనిపో యారని రష్యా రక్షణశాఖ వెల్లడించింది. లుగాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌లోని ఓ ఆస్పత్రిపై ఈదాడి జరిగిందని తెలిపింది. అమెరికాలో తయారైన హిమార్స్ రాకెట్ లాంఛర్లతో ఈ దాడి జరిపినట్లు పేర్కొంది. భారీగా పేలుడు పదార్థా లున్న రాకెట్లను ఉపయోగించడంతో ఆస్పత్రిలోని రోగులు, వైద్య సిబ్బందిలో మరో 24మంది గాయపడ్డారని రష్యా తెలిపింది.

**మూడో ప్రపంచ యుద్ధం వస్తే మిగిలేది బూడిదే : మరోసారి హెచ్చరించిన రష్యా**

మూడో ప్రపంచమనేది వస్తే అది యుద్ధ ట్యాంకులతోనో, విమానాలతోనో మొదలు కాదని, అదే జరిగితే ప్రపంచంలోని ప్రతిదీ బూడిదవుతుందని రష్యా భద్రతామండలి డిప్యూటీ చైర్మన్ మెద్వెదేవ్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తున్న దేశాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన టెలిగ్రాం అకౌంట్‌లో మెద్వెదేవ్ ఈ హెచ్చరికల్ని పోస్ట్ చేశారు. ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో చేసిన ప్రకటనను ఉటంకిస్తూ మెద్వెదేవ్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. రష్యా యుద్ధ ట్యాంకులు కీవ్‌నుగానీ, యూరప్ సరిహద్దుల్నిగానీ చేరుకుంటే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందని అంతకుముందు గైడో వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే మెద్వెదేవ్ తాజా వ్యాఖ్యలు చేశారన్నది గమనార్హం.

# హురియత్ కేంద్రకార్యాలయానికి ఎన్ఐఎ సీల్!



**శ్రీనగర్, జనవరి 29:** జాతీయ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద శ్రీనగర్‌లో ఉన్న హురియత్ కేంద్ర కార్యాలయాన్ని ఎన్ఐఎ అధికారులు ఆదివారం సీల్‌వేసారు. ఢిల్లీకోర్టు యుఎపిఎ పరిధిలో ఈ కార్యాలయం జప్తునకు ఆదేశించడంతో ఎన్ఐఎ అధికారుల బృందం వెనువెంటనే శ్రీనగర్‌చేరుకుని సీల్ వేసింది. అంతేకాకుండా రాజ్‌బాగ్‌లోని బహుళ అంతస్తుల భవనంలో ఉన్న కేంద్రకార్యాలయం ముందుభాగంలో ఎన్ఐఎ బృందం ఒక నోటీసును అంటించింది. ఉగ్రనిధుల సమీకరణ, సాయం అభియోగాలపై ఎన్ఐఎ అధికారులు నమోదుచేసినకేసుల్లో అన్ని వేర్పాటువాద సంస్థల కూటమి హురియత్ కాన్ఫరెన్స్ కేంద్ర కార్యాలయాన్ని ముందు సీల్‌చేయాలని ఎన్ఐఎ అధికారులు భావించారు. ఇందులోభాగంగానే ఢిల్లీ కోర్టును సంప్రదించి కేసు విచారణలోభాగంగా ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనగర్ ప్రధాన కార్యాలయంలోని గేటుకు ఒక జప్తు నోటీసును అంటించారు. 2017 జులై 24వ తేదీ అరెస్టు చేసిన నయీమ్‌ఖాన్ దేశీయంగాను, విదేశాలనుంచి వివిధ మార్గాల్లో నిధులు సమీకరించారని, విరాళాలు వసూలు చేసారని హవాలా మార్గంలోకూడా వేర్పాటువాదుల కోసం ఆందోళనకోసం ఉగ్రవాద కార్యకలాపాలకోసం నిధులు సమీకరించినట్లు ఎన్ఐఎ అభియోగాలు నమోదుచేసింది. మహ్మద్ హాఫీజ్‌సయీద్ ఇతరులకేసులకు సంబంధించి కూడా ఇలాంటికేసులే నమోదయ్యాయి. అయితే నయీమ్‌ఖాన్‌కు సంబధించి పూర్తి ఆధారాలున్నాయని తేల్చింది. ఎన్ఐఎ హురియత్ ఇతర మిలిటెంట్ సంస్థల నిధుల సమీకరణ కార్యకలాపాలను దర్యాప్తుచేస్తోంది. 1993లో స్థాపించిన హురియత్ కాన్ఫరెన్స్ 26 వేర్పాటు వాద సంస్థలకూటమిగా ఏర్పడింది. 2019 ఆగస్టునుంచి ఈ హురియత్ కార్య కలాపాలు నిలిచిపోయాయి. అంతేకాకుండా కార్యాల యాన్ని కూడా మూసివేసారు. హురియత్‌కాన్ఫరెన్స్ వ్యూహాత్మక నిరసనలకు దిగుతూనే సెక్యూరిటీ దళాలపై రాళ్లు రువ్వడం, నిరుద్యోగ యువ తను రిక్రూట్‌చేసుకుని వారిని చట్టవ్యతిరేక కార్యకలాపాలవైపు ప్రోత్సహించడం,ఉగ్ర కార్యక లాపాలవైపు ప్రోత్సహించడం, భారత ప్రభుత్వంపై పాత జమ్ము కాశ్మీర్‌వైపు నుంచి యుద్ధం ప్రకటించడం వంటిచర్యలు చేపట్టిందని వీటికి హురియత్ ఆజ్యం పోసిందని కేంద్ర స్థావరంగా నిలిచిందని ఎన్ఐఎ వాదించింది. ఐపిసి, యుఎపిఎ చట్టాలకింద పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న హాఫీజ్, ఎపిహెచ్‌సి సభ్యులు, నిషేధిత మిలిటెంట్‌సంస్థలు హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తాయిబా వంటి సంస్థలనుంచి నిధులు సమీకరణ, నిధుల అందచేత కూడా చేపట్టినట్లు కేసులు నమోదుచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వీరు ఉగ్రకార్య కలాపాలకు ఊతం ఇచ్చారని చెపుతూనే యుఎపిఎ చట్టంలో సెక్షన్ 33 (1)కింద హురియత్ ఆస్తుల జప్తునకు కూడా చర్యలు తీసుకుంది.

# ఢిల్లీకి ఖలిస్థాన్ సంస్థల నుంచి ముప్పు

## ఇంటెలిజెన్స్‌వర్గాల నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ రాజధాని ఢిల్లీకి ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థల నుంచి ముప్పు ఉన్నదని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఉగ్ర సంస్థలకు చెందిన స్లీపర్ సెల్స్ చురుగ్గా పని చేస్తున్నాయని ఇంటెలిజెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీలోని చాలా చోట్ల ఖలిస్థాన్ అనుకూల పెయింటింగ్‌లు, గోడలపై రాతలు కనిపిస్తున్నాయి. వికాస్‌పురి, జనక్‌పురి,పశ్చిమ్ విహార్, పీరాగర్హ, పశ్చిమ ఢిల్లీలోని ఇతర ప్రాంతాల్లో ఇలాంటి రాతలు కనిపించగా పోలీసులు తొలగించారు. రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలోని చాలాచోట్ల ఖలిస్థాన్ పోస్టర్లు వెలిశాయి. సిక్ ఫర్ జస్టిస్, ఖలిస్థానీ జిందాబాద్, రెఫరెండం 2020 నినాదాలతో ఇవి ఉన్నాయి. వీటిని అంటించినవారిని ఇప్పటివరకు గుర్తించలేదు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆ మార్గాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు సిక్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జె)కు చెందిన గురుపత్వంత్‌సింగ్ విడుదల చేసిన వీడియో కలకలం సృష్టించింది. రిపబ్లిక్ డే రోజున ఉగ్ర దాడులకు పాల్పడ్తామని ఆ వీడియోలో హెచ్చరించారు. జనవరి 26న ఇళ్లల్లోనే ఉండండి. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఢిల్లీనే మా లక్ష్యం. అదే రోజున ఖలిస్థాన్ జెండాను ఆవిష్కరిస్తాం అని గురుపత్వంత్‌సింగ్ ఆ వీడియోలో హెచ్చరించాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 109, మృతి ఒకరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,82,639

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 109 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,639కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,057మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,120కి చేరగా, 79,88,619 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,29,632కి చేరింది. అందులో 67,56,874మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,861 చేరింది.అందులో 40,32,371మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,647కి చేరింది. అందులో 35,56,549 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# పాకిస్థాన్‌లో ఘాటెక్కిన ఉల్లి

## కరాచీలో కిలో ధర రూ.250



**కరాచీ, జనవరి 29:** పాకిస్థాన్‌లో ఉల్లిధర ఘాటెక్కింది. కరాచీలో ఉల్లిగడ్డలు కిలో ధర రూ.250కి చేరింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో ఉల్లి కిలో ధర రూ. 200 నుంచి రూ.320 వరకూ ఉన్నదని ఆ దేశ మీడియా కథనంలో పేర్కొన్నారు. సింధు, బలూచిస్తాన్ నుంచి సరఫరాలు తగ్గిపోవడం, దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై పన్నుల భారం అధికంకావడం వల్లే ఉల్లిధర అనూహ్యంగా పెరిగిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. అక్కడి సెన్సిటివ్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం జనవర్ 26తో ముగిసిన వారంలో ఉల్లి కిలో ధర జాతీయసగటు రూ.200 నుంచి 320. జనవరి 5తో ముగిసిన వారంలో సగటు ధర రూ.180 నుంచి రూ.280గా నమోదైంది. ఇస్లామాబాద్‌లో ఈ ధర రూ.260 నుంచి రూ.320గా నమోదైంది.దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై గతేడాది డిసెంబర్ 31 వరకూ ఎలాంటి పన్నులూ లేవని, ఇప్పుడు కిలోకు రూ.18 నుంచి రూ.20 వరకు పన్ను రూపంలోనే చెల్లించాల్సి వస్తోందని పాకిస్థాన్ ఎక్స్‌పోర్టర్స్, ఇంపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్ అహ్మద్ తెలిపారు.పంట దిగుబడి తగినంత లేకపోవడంతో అఫ్ఘానిస్థాన్, ఇరాన్‌ల నుంచి ఉల్లి సరఫరాలు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈజిప్టు, టర్కీ,చైనా, దుబాయ్ నుంచి వచ్చే ఉల్లి దిగుమతులపై ఆధారప డుతున్నామని ఆయన తెలిపారు. జాతీయ డిమాండ్ నెలకు 150,000 టన్నులు కాగా, బలూచిస్థాన్, సింధు రాష్ట్రాల నుంచి 25,000 నుంచి 30,000 టన్నులమేరకే ఉల్లి దిగుమతి అవుతోందని ఆయన తెలిపారు. ధర తగ్గాలంటే కనీసం నెలకు లక్ష టన్నుల ఉల్లి సరఫరా జరగాలని ఆయన పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా పూర్ణా-తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పూర్ణా-తిరుపతి-పూర్ణాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఫిబ్రవరి 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు పూర్ణానుంచి బయల్దేరి, నాందేడ్ 1:10/15, ముద్ఖేడ్ 01:58/2:00, ధర్మాబాద్ 02:50/51, బాసర్ 3:00/01, నిజామాబాద్ 3:20/22, కామారెడ్డి 04:10/12, మేడ్చల్ 05:30/31, సికింద్రాబాద్ సాయంత్రం 6:35/50, నల్గొండ రాత్రి 8:39/50, మిర్యాలగూడ 08:58/59, నడికూడి 9:29/30, సత్తెనపల్లి 10:09/10, గుంటూరు 11:00/05, తెనాలి 11:55/57, బోపట్ల అర్థరాత్రి 12:38/40, ఒంగోలు 1:38/40, నెల్లూరు 03:25/27, గూడూరు 04:20/22, శ్రీకాళహస్తి 06:19/20, రేణిగుంట 6:58/7:00, తిరుపతికి మంగళవారం ఉదయం 7:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఫిబ్రవరి 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుంట 8:28/30, శ్రీకాళహస్తి 8:54/55, గూడూరు 9:48/50, నెల్లూరు 10:40/42, ఒంగోలు అర్థరాత్రి 12:10/12, బాపట్ల 01:18/20, తెనాలి 02:00/02, గుంటూరు 02:30/35, సత్తెనపల్లి 3:05/06, నడికూడి 4:00/01, మిర్యాలగూడ 04:50/51, నల్గొండ 05:25/27, సికింద్రాబాద్ ఉదయం 07:30/50, మేడ్చల్ 08:30/31, కామారెడ్డి 10:00/02, నిజామాబాద్ 11:00/02, బాసర 12:00/02, ధర్మాబాద్ 12:00/02, ధర్మాబాద్ 12:20/21, నాందేడ్ 02:00/10, పూర్ణాకు బుధవారం మధ్యాహ్నం 03:10 గటలకు చేరుకుంటుంది.

# ఎల్ఎసి సమీపంలో వ్యూహాత్మక రహదారి నిర్మాణం ప్రారంభం

## రెండేళ్లలో పూర్తి కానున్న ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ, జనవరి 29:** చైనాతో సరిహద్దుగా భావించే వాస్తవాధీన రేఖ(ఎల్ఎసి) సమీపంలోని తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో భారత్ సరికొత్త రహదారి నిర్మాణం చేపట్టింది. ఈ రహదారి నిర్మాణంతో పాంగాంగ్ సరస్సు దక్షిణ ప్రాంతంలోని చుషుల్‌కు, తూర్పు లద్దాఖ్‌లోని డెమ్‌చోక్‌కూ మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్ని కలిపే 135 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. ఇది టిబెట్ నుంచి వచ్చే శరణార్థులు మన దేశానికి చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇటీవల ప్రారంభమైన ఈ రహదారి నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తి కానున్నాయి. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ దీని నిర్మాణ పనులను చేపట్టింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా లోమా ప్రాంతంలోని సింధూ నదిపై ఉన్న ఇనుప వంతెనను తొలగించి కాంక్రీట్ వంతెన నిర్మించనున్నారు. చైనాతో సరిహద్దు వివాదం జరిగిన ప్రాంతానికి భారీ ట్యాంకులను ఈ రహదారి ద్వారా తరలించే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం చుషూల్ నుంచి ఉన్న రోడ్డు లోమా వంతెన మీదుగా వెళ్తుంది. అయితే, ఈ మార్గం తరచూ మట్టి లేదా ఇసుకలో కూరుకుపోతుంది. దాంతో,దాదాపు మట్టిరోడ్డుపైనే ప్రయాణించాల్సి ఉంటుంది. ఇప్పుడు చేపట్టిన రహదారి పనులు పూర్తయితే చుషూల్..డెమ్‌చోక్ మార్గంలో ఎల్ఎసి వెంట మౌలిక వసతులు మెరుగవుతాయని లద్దాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ తాషీ గ్యాల్ట్సన్ తెలిపారు.

# 2025లో అమెరికా..చైనా మధ్య యుద్ధం?

## అమెరికా సీనియర్ సైనికాధికారి జనరల్ మైక్‌మినిహాన్

**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికా, చైనా మధ్య 2025లో యుద్ధం తలెత్తే అవకాశమున్నదని యుఎస్ ఎయిర్ మొబిలిటీ కమాండ్(ఎఎంసి) చీఫ్ జనరల్ మైక్ మినిహాన్ అంచనా వేశారు. ఎఎంసిలో 50,000మంది సిబ్బంది పని చేస్తున్నారు. 500 విమానాలున్నాయి. సైనిక దళాలకు సంబంధించిన రవాణా, ఇంధన సరఫరాను ఈ కమాండ్ పర్యవేక్షిస్తుంది. ఇండో..పసిఫిక్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ రెండు దేశాలు ఇటీవల ఒకరికొకరు హెచ్చరికలు జారీ చేసుకున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో తరచూ ఈ రెండు దేశాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల పరిస్థితిని చూశాం. తైవాన్‌ను తమ దేశంలో ఒక భాగంగా చైనా చెబుతోంది. తైవాన్‌ను తమ నుంచి ఎవరూ వేరు చేయలేరంటూ పరోక్షంగా అమెరికాను హెచ్చరిస్తూ వస్తోంది. తైవాన్‌లో 2024లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 2025లో అమెరికా, చైనా మధ్య యుద్ధం జరిగే అవకాశమున్నదని జనరల్ మైక్ మినిహాన్ అంచనా వేసి ఉంటారు. తైవాన్ విషయంలో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇప్పటికే తమ సైన్యాన్ని ఆదేశించారు. ఆ దిశగా తీసుకుంటున్న చర్యల్ని తనకు ఫిబ్రవరి 28 వరకెల్లా నివేదించాలని జిన్‌పింగ్ ఆదేశించారు. చైనా సన్నద్ధతపై అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ గత నెల స్పందించారు. తైవాన్ జలసంధి వద్ద చైనా తమ సైనిక కార్యకలాపాలను ముమ్మరం చేస్తోందని తాము అనుమానిస్తున్నామన్నారు. తైవాన్ ఆక్రమణకు చైనా సిద్ధమవుతోందనడానికి దానిని ఓ సంకేతంగా భావిస్తామన్నారు. అయితే, అమెరికా, చైనాల మధ్య యుద్ధం విషయంలో తన అంచనాలు తప్పయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని జనరల్ మైక్ మినిహాన్ అన్నారు. మరోవైపు మినిహాన్ వ్యాఖ్యల్ని అమెరికా రక్షణశాఖ అభిప్రాయంగా తీసుకోవద్దని ఆ దేశ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.

# ప్రపంచదేశాల్లో 67.48 కోట్లకు చేరిన కరోనా కేసులు

## 67.59 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జనవరి 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి ఇప్పటికీ ఎక్కడా తగ్గలేదు. చిన్నచిన్న దేశాల్లో వెలుగులోకి వస్తున్న ఉపవేరియంట్లు మరింత భయపెడుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.59 లక్షలమంది చనిపోయారు. మరో 42,237 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.61కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.11కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.47 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.04 లక్షలమంది చనిపోయారు. మరో 6556 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.32 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.95 లక్షలమందిచనిపోయారు. మరో 8796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.81 కోట్లకుపైగా నమోదుకాగామరో 34.87లక్షలమందిఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 15.27 లక్షలమందిచనిపోయారు. మరో 16,022 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.47 లక్షలమందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,487 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,808 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 25,205 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,47,485 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.

# పాకిస్థాన్‌లో భారీ భూకంపం

## 6.3 తీవ్రత, పలు ప్రాంతాల్లో ప్రకంపనలు



**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్థాన్‌ను భారీ భూకంపం కుదిపేసింది. దేశ రాజధాని ఇస్లామాబాద్‌తోపాటు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రాంతాలు భూకంపం ధాటికి కదిలి పోయాయి. భూకంపలేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. తజకిస్థాన్ సమీపంలో 150 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 12.54 నిమిషాలకు భూప్రకంపనలు మొదలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఈ భూకంపం ప్రభావం రావల్పిండి, ముర్రీ, ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా, పెషావర్‌లలో కనిపించిందని పాక్ మీడియా పేర్కొంది. ఈ భూకంపం ప్రభావం ఇరాన్, భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లోనూ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రాణ, ఆస్తి నష్టం గురించి సమాచారం తెలియాల్సి ఉంది. 2005లో పాక్‌ను భారీ భూకంపం కుదిపేయగా దాదాపు 74వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

## వేంపాడు టోల్ ప్లాజా వద్ద తప్పిన ప్రమాదం



నక్కపల్లి, జనవరి 29 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు హైవే టోల్ ప్లాజా వద్ద ఆదివారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. తుని నుంచి విశాఖ వైపు వస్తున్న కారును, వేంపాడు హైవే టోల్ ప్లాజా వద్ద లారీ టర్నింగ్ తిప్పుతుండగా కారును ఢీ కొట్టింది. దీంతో హైవే వద్ద చాలా సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కారులో ఉన్న వారికి ఎవరికీ ఏమీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ శిరీషా ఆధ్వర్యంలో పెట్రోలింగ్ సిబ్బంది ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

## వసంత కుమార్ మృతి పట్ల పలువురు సంతాపం

నక్కపల్లి, జనవరి 29 ప్రభాతవార్త

మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు ఆదివారం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. విశాఖ జిల్లాలో అవినాభావ సంబంధాలు కలిగిన వట్టి వసంత కుమార్ మృతి తీరని లోటని మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ అన్నారు. నగేష్‌తో పాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, దేవస్థానం మాజీ చైర్మన్‌లు సిహెచ్ఆర్ ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జిల్లా కాంగ్రెస్ నాయకులు మేడేటి శంకర్, టిడిపి నాయకులు మీగడ సత్య నారాయణమూర్తి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండుగ కరపత్రం ఆవిష్కరణ

భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త



భీమునిపట్నం గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండగ సందర్భంగా ఆదివారం నూకాలమ్మ గుడి వద్ద, నూకాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ వాసుపల్లి ఎల్లాజీరావు ఆధ్వర్యంలో పండుగ కరపత్రములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, కోశాధికారి కాసరపు ఎల్లాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నమ్మి శేషాద్రి యాదవ్, కోఆర్డినేటర్ ముమ్మిడిశెట్టి సునీల్, ఆలయ పూజారి చౌదరి వెంకటేష్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, గ్రామ పెద్దలు గంటా నూకరాజు, కంటుభుక్త రామానాయుడు, కదిరి ఎల్లాజీ, బోండా నరసింహమూర్తి, కంటుభూక్త ముత్యాలరావు, కాసరపు నాగ రాజు, మొకర నర్సింగ్ రావు, కనకల అప్పలనాయుడు, చెల్లూరి గౌరి నాయుడు, మారోజు సంజీవ రావు, బోని సంజీవరావు, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న,ఎస్. జోగారావు, వి.జగ్గారావు, ప్రగడ చంటి, కాసరపు ఎల్లాజీ, నాగిరెడ్డి వెంకటస్వామి, నాగిరెడ్డి మోహన్‌రావు, పీతల శంకర్, అప్పికొండ కృష్ణ, తెడ్డు నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్ వరల్డ్ వన్ స్కూల్లో అంకురం-2023



భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

భీమిలి బీచ్ రోడ్‌లో గల విజ్ఞాన్ వరల్డ్ స్కూల్ అంకురం -2023 వేడుకలు ఘనంగా జరిగాయి. మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థ కమిషనర్ వి.సన్యాసిరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదివి ఇదే పాఠశాలకు ముఖ్య అతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. విజ్ఞాన సంస్థలు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పుతున్నాయన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలోనూ ఇక్కడి విద్యార్థులు సత్తా చాటడం గర్వకారణమన్నారు. విద్యార్థుల్లోని అంతర్గత నైపుణ్యాలను వారిని ఆ దశగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నందిగాం శ్రీకాంత్, ప్రిన్సిపాల్స్ పద్మావతి, చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగివలస తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు సోమవారం 11కేవీ సంగివలస ఫీడర్ ట్రీ కటింగ్, మరమ్మత్తుల నిర్వహణ పనులు నిమిత్తం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు విద్యుత్తు సరఫరా సంగివలస, వూళ్లపేట, ఎన్.ఆర్.ఐ. ఏరియా, ఏడాదాసరిపేట, నమ్మివానిపేట, చిల్లపేట ఏరియా మొదలైన ప్రాంతాలకు ఉండదని వినియోగదారులు ప్రజలు మాతో సహకరించాలని చిట్టివలస ఏ.ఇ.బొట్ట రవి ప్రకటనలో కోరారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

ఆనందపురం, జనవరి 30, ప్రభాతవార్త



మండలంలోని లొడగలవానిపాలెం గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు వేములవలస పంచాయితీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, ఆలయ ధర్మకర్తలు, బమ్మిడి సూర్యనారాయణ, ఉమా, దంపతులతో పాటు చిక్కాల విజయకుమార్, పాండ్రంకి అప్పలరాజు, నడిమింటి అప్పలరాజు, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ అన్న సంతర్పణ జరిగింది.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అవగాహన కార్యక్రమం



భీమునిపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 30 నుంచి వచ్చే నెల 13 వరకు కుష్ఠ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్.షహనాజ్ సాధియా తెలిపారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల, కాలేజీ విద్యార్థులు పాల్గొని కుష్ఠ వ్యాధి నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ఆశ, అంగన్వాడీ, ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. చర్మంపై ఎర్రని రాగి రంగు, స్పర్శలేని మచ్చలు, శరీరం ముఖంపై బొడిపెలు, కాళ్ళు చేతులు తిమ్మిర్లు, చేతి వేళ్లు వంగర పోవడం, పాదాలు పాలిపోవడం, కన్ను మూతపడకపోవడం వంటివి కుష్ఠు వ్యాధి లక్షణాలని అన్నారు. అలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తులు ఆశ లేదా ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందాలన్నారు. ప్రారంభ దశలో ఈ వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. అంగవైకల్యం గల వారికి ప్రభుత్వం ఉచిత శస్త్ర చికిత్స చేయిస్తారని తెలిపారు.

## నేడు టిడిపి ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం

యలమంచిలి, జనవరి 29 ప్రభాతవార్త

యలమంచిలి గుర్రప్పు కళ్యాణ మండపంలో సోమవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రూ.5కులకే భోజనం పెట్టే అన్నా క్యాంటీన్‌ను కోటిలి ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవానికి టీడీపీ యూఏఎస్ కోఆర్డినేటర్ జయరాం కోమటి, మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్, నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్, రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్‌కుమార్, ధూళి రంగనాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ మృతి

చోడవరం జనవరి 29 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం అడ్డూరు వద్ద జరిగింది. ఇందుకు సంబంధించి శనివారం సాయంత్రం చోడవరం పోలీసులు అందించిన వివరాల ప్రకారం తెల్లవారుజామున సుమారు 3:30 నుండి 4గంటల మధ్యలో చోడవరం వైపు నుండి వస్తున్న ఏపీ 39 టియు 6473 నెంబర్ గల ఐచర్ వ్యాన్ డ్రైవర్ కోన ప్రేమ్ కుమార్ కొళ్ళ లోడ్ వేసుకొని వస్తుండగా అడ్డూరి గ్రామం సబ్బవరపు వారి కల్లాల దగ్గరకు వచ్చేసరికి వాహనాన్ని అదుపు చేయలేక ఒక చెట్టును గుద్దించాడు. దాని కారణంగా వ్యాన్ ముందు భాగం డ్రైవర్ కూర్చున్న వాన్ కుడివైపు భాగం బాగా దెబ్బతిని వ్యాన్‌లో ఇరుక్కుపోయి ఎడమవైపు చాతి దగ్గర బలమైన కొకు దెబ్బ తగలడం కారణంగా యాక్సిడెంట్ చెందిన డ్రైవర్ కోన ప్రేమ్ కుమార్ అక్కడికక్కడే మరణించాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వెంపాడ శ్రీనివాసరెడ్డికు సంక్రాంతి జాతీయ పురస్కారం



భీమునిపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం, వరంగల్లో కన్నతల్లి ఫౌండేషన్ రాజన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి జాతీయ పురస్కారంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ వెంపాడ శ్రీనివాస రెడ్డికు అవార్డు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్పొరేటర్ మరుపల్లి రవి, మహబూబాబాద్ చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ డా.ఎస్.నాగమణి, అభ్యుదయ ప్రిన్సిపాల్, డబ్ల్యూ.హెచ్.ఆర్.సి.ఉమెన్స్ సెల్ ప్రెసిడెంట్ డా.చింత శారద, రిటైర్డ్ ప్రొఫెసర్, ఆయుర్వేదిక్ వైద్యుడు రామారావు, భక్తరామదాసు 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఏ.పి., తెలంగాణ నుంచి సుమారు 90మందికి అవార్డులు బహూకరించారు.

## అధికారులు, ప్రభుత్వం దిగివచ్చే వరకు మా పోరాటం ఆగదు...

### ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్.. 42వ రోజు రిలే నిరాహార దీక్ష

పాడేరు, జనవరి29, ప్రభాతవార్త



ఐటీడీఏ ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 42వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజా ఐక్య వేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో-కన్వీనర్ ప్రభుదాస్ మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని ఆపే ప్రసక్తే లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థి మరణాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆశ్రమ హాస్టల్స్‌లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని, ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు, అధికారులు ప్రజాసంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడంలో ఎందుకు భయపడుతున్నారని, సూటిగా చెప్పాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు, ఆశ్రమ హాస్టల్‌లో తక్షణమే హెల్త్ అసిస్టెంట్ నియమించాలని, 260 మంది హెల్త్ అసిస్టెంట్లు తక్షణమే పునరుద్ధరించాలని, విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు, గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, గిరిజన ఆశ్రమ విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని, ప్రజా సంఘాలతో సమావేశం తక్షణమే ఏర్పాటు చేయాలని, గిరిజనులు, గిరిజన ఉద్యోగులు, గిరిజన ప్రజా ప్రతినిధులు గౌరవం లేని గిరిజన ప్రతినిధులపై అవహేళన చేస్తూ, గిరిజన ఉద్యోగులకు వేధింపులకు గురి చేస్తున్న, పీవోను ఈ ప్రాంతం నుండి సాగనంపాలని, పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని, బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని, పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను రక్షించడం కోసం, అమాయక ఉద్యోగులను బలి చేయడం సరికాదని, పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ వేధింపులే కారణంగానే పెదబయలు తహశీల్దారు మృతి చెందారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి, సంఘాలు ప్రజా సంఘాల మీడియా ప్రతినిధులను గిరిజన విద్యాసంస్థల్లో ప్రవేశాన్ని నిరాకరిస్తూ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వం స్పందించాలని, పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేసేంతవరకు ఉద్యమం ఆపేది లేదని, ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తా మని వారు హెచ్చరించారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు, చిన్నరావు, బత్తిరి నరేష్, అరుణ పాల్గొన్నారు.

## ఆశీలమెట్ట తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, జనవరి 29 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం సోమవారం 30న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ ఏఎస్ఆర్ నగర్ ఫీడర్ 11కెవి వుడా చిల్డ్రన్ పార్క్ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం ఉదయం 9.30గం.ల నుండి సాయంత్రం 4.30గం. వరకు వొల్వో ఆఫీస్ ఏరియా, మైత్రి ఇన్ఫ్రా ఏరియా, షిరిడీ సాయి టెంపుల్ ఏరియా, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఏరియా, అల్లూరి సీతారామరాజు స్టాట్యూ ఏరియా, ఏఎస్ఆర్ నగర్, వుడా చిల్డ్రన్ పార్క్, రాకెట్ పార్క్ ఏరియా, క్షత్రియ కళ్యాణ మండపం ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## వ్యక్తిగత కారణాలతో ఒక వ్యక్తి ఆత్మహత్య

మాడుగుల జనవరి 29 ప్రభాతవార్త



వ్యక్తిగత కారణాలతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాడుగుల మండలం కేజపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ మేరకు శనివారం రాత్రి స్థానిక ఎస్సై దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం, మాడుగుల మండలం వీరనారాయణ గ్రామానికి చెందిన ఆదారి మురళి (28) అండమాన్‌లో ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. అయితే ఏడాది క్రితం స్వగ్రామానికి చేరుకోవడంతో అతనికి వివాహం చేయాలని తలపెట్టారు. ఫిబ్రవరి 9న అదే గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం నిశ్చయించారు. ఈలోగా అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాడుగుల మండలం కేజేపురం పొలాల్లో గల ఒక బావిలో ఆదివారం ఉదయం మృతదేహాన్ని గుర్తించారు. 28వ తేదీ రాత్రి ఈయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే మరో పది రోజుల్లో వివాహం చేసుకోవాల్సిన అతడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు పూర్తిగా తెలియకపోయినప్పటికీ వ్యక్తిగత కారణాలే అందుకు కారణం అంటూ ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు మృతుడు తల్లి పైడితల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని బావిలో నుంచి మృతదేహాన్ని బయటికి తీసి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం తరలించినట్టు ఎస్సై తెలిపారు.

## భారీ దోపిడికి గురవుతున్న పోలీసులు : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం జనవరి 29ప్రభాతవార్త

రాష్ట్రంలో దోపిడిని అరికట్టవలసిన పోలీసులు భారీ దోపిడికి గురవుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించాడు. ఆదివారం ఆయన విడుదల చేసిన వీడియోలో ఈ విధంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న అన్ని వ్యవస్థల ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పని ఒత్తిడితో పాటు తన స్వార్థం కోసం వారి చేత తప్పుడు పనులు కూడా బలవంతంగా చేయిస్తున్నారన్నారు. పోలీస్ డిపార్టుమెంట్లో కొన్ని వేల మంది పని చేస్తున్నారన్నారు. అందులో కొంత మందిపై స్థాయిలో ఉన్న అధికారులు జగన్మోహన్‌రెడ్డి చెప్పింది చేసి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్ల మొత్తం డిపార్టుమెంటుకు చెడ్డ పేరు వస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసిన తప్పులను నిలదీస్తామని, జలా నిలదీస్తే మాపై దాడులు చేయడం, తమ ఇళ్లపై దాడులు చేయించడం, ఆస్తులు చేయడం అర్ధరాత్రులు అరెస్టు చేయడం చేస్తున్నారన్నారు. తనపై కూడా -సుమారు 15 కేసులు నమోదు చేశారన్నారు. రాష్ట్ర జనాభాకు అనుగుణంగా రాష్ట్రంలో ఉండాలన్నారు. కానీ రాష్ట్రంలో 50వేల మంది మాత్రమే ఉన్నారన్నారు. ఈ 60 వేల నుంచి పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా కాపాడుతారన్నారు. ముఖ్యమంత్రి ఇంటి వద్ద 2వేల మంది పోలీసులు రాత్రింబవళ్లు కాపలా కాస్తారని, అలాగే ముఖ్యమంత్రి ఏదైనా సభకు వెళ్లాలంటే అక్కడ వేల మంది పోలీసులు, కాపలా కాస్తున్నారన్నారు. సుమారు 15వేల మంది ముఖ్యమంత్రి చుట్టు తిరగడానికి సరిపోతున్నారన్నారు. మిగిలిన వారు రాష్ట్రంలో శాంతిభద్రతలను ఎలా కాపాడుతారని ప్రశ్నించారు. తాను వచ్చిన వెంటనే చేస్తామని చెప్పారని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు రిక్రూట్ చేయలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో గంజాయి నాటుసారా, దొంగతనాలు, దోపిడీలు, అత్యాచారాలు జరుగుతునాయంటే దీనికి కారణం పోలీసులు సరిపడా లేకపోవడమేనన్నారు. సి.ఎం జగన్ పోలీసులను మోసం చేస్తున్నారన్నారు. పోలీసులకు కావల్సిన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పోలీసులు చీడెంట్ పండు కూడా పోలీసులకు, తెలియకుండా రూ.800 కోట్లు జగన్మోహన్‌రెడ్డి వాడేశారన్నారు. పోలీసులకు ఇబ్బందులు తలెత్తితే పోలీస్ అసోసియేషన్ పరిష్కారానికి కృషి చేయాలని, కానీ మాట్లాడటం లేదన్నారు. తాను 10సం.ల క్రితం ఆంధ్రుడు అనే సినిమా తీశానని, ఆ సినిమాలో ఆంధ్రా పోలీసులు అంటే శక్తివంతమైన పోలీసు అని తెలియజేయడానికి ఆ సినిమా తీయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో హోంగార్డులు సుమారు 25వేల మంది ఉంటారని, వీరికి రెగ్యులర్ చేస్తానని జగన్ హామీ ఇచ్చారన్నారు. తెలంగాణాలో ఇస్తున్న గీతాలు కంటే రూ.1000 అదనంగా ఇస్తానని చెప్పారని, కానీ ఆ విధంగా ఎక్కడా చేయలేదన్నారు. పోలీసులకు వీక్లీ ఆఫ్ ఇస్తానని చెప్పి దాన్ని కూడా అమలు చేయడం లేదన్నారు. పోలీసుల చేత సేవ చేయించుకొని వారిని మోసం చేయడం ఎంత వరకు సబబు అన్నారు. దీనిపై పోలీసులు ఆలోచన చేయాలన్నారు. పోలీస్ అసోసియేషన్ మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులకు ఏ ఇబ్బంది వచ్చినా ప్రతిపక్ష పార్టీగా తాను అండగా ఉంటామని చెప్పారు.

## పివిఎం నాగజ్యోతిని సన్మానించిన నింజాస్ అకాడమీ

నర్సీపట్నం జనవరి 29 ప్రభాతవార్త



రావికమతం మండలం కొత్తకోటకు చెందిన ప్రధానోపాధ్యాయులు పివిఎం.నాగజ్యోతి యువ క్రీడాకారులను తయారు చేస్తున్న నర్సీపట్నం నింజాస్ అకాడమీలో వన్ ఆఫ్ ది డైరెక్టర్‌గా ఉంటూ ఎంతో మంది పేద, మధ్య తరగతి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువ క్రీడాకారులను తయారు చేస్తూ ఎంతో కీలక పాత్ర పోషి స్తున్నారు. ఇటీవల డైరెక్ట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్, జిఎన్సటి ఆఫ్ ఢిల్లీ వారు నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2022-23లో పాల్గొని పవర్ లిఫ్టింగ్ విభాగంలో టాప్-10లో నిలిచి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇందుకు గాను ఆదివారం నర్సీపట్నం నింజాస్ అకాడమీ వారు నాగజ్యోతికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్, నింజాస్ అకాడమీలో బాక్సింగ్, కరాటే, కుంగు, టైక్వాండోలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, వారి తల్లిదం డ్రులు, పాఠశాలల పిడిలు పాల్గొన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్స్ డోజో కాంపిటేషన్స్



నర్సీపట్నం జనవరి 29 ప్రభాతవార్త

నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం ఇంటర్ డిస్ట్రిక్స్ డోజో కాంపిటేషన్స్ నిర్వహించారు. బాక్సింగ్, వుషు, థైకొండోలో నింజాస్ అకాడమీ వారు ఈ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ పోటీలకు రాజమండ్రి, తుని, గాజువాక, గొలుగొండ, నర్సీపట్నం తదితర ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ఎక్కువగా స్టేట్ నేషనల్‌లో మెడల్స్ తీసుకురావడం వలన స్కూల్ పిడిలు ఆసక్తి వలనే బాగా రాణిస్తున్నారని ఈ సందర్భంగా పిడిలను ఘనంగా సత్క రించినట్లు సీనియర్ కోచ్ శేఖర్, బాక్సింగ్ రిఫరీ కోచ్ మౌనిక తెలిపారు. వీరిలో జెడ్పీహెచ్ఎస్ స్కూల్ పిడి లక్ష్మీ, బాలికల పాఠశాల పిడి అచ్చమ్మ, మల్లం పేట జెడ్పీహెచ్ స్కూల్ పిడి దేవి (ఈమె నేషనల్ సివిల్ సర్వీస్ వెయిట్ లిఫ్టింగ్ నేషనల్ కాంస్య పతకం సాధించింది), అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిడి ఎస్.సురేష్ బాబు, నాగజ్యోతి హెడ్ మాస్టర్గా చేస్తూ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్కి వెళ్లి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సెలక్షన్స్ ప్రథమ స్థానం నర్సీపట్నం గెలుపొందగా, ద్వితీయ స్థానం రాజమండ్రి వారు సాధించారు. ఈ కార్యక్రమంలో నింజాస్ అకాడమీ డైరెక్టర్లు, ప్రము ఖ సైకాలజిస్ట్ సుమ, రమ, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా బిజెపి టౌన్ ప్రెసిడెంట్ వెలగా జగన్నాథం, బోళెం శివ, అడిగర్ల సతీష్ పాల్గొన్నారు.



## క్షీణిస్తున్న జనసేన సూర్యచంద్ర ఆరోగ్యం

### రెండో రోజు కొనసాగిన ఆమరణ నిరాహారదీక్ష -ఆర్డీవో హామీతో దీక్ష విరమించిన జనసేన పార్టీ సూర్య



నర్సీపట్నం జనవరి 29 ప్రభాతవార్త

జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోగ్య క్షీణిస్తుంది. గొలుగొండ మండలం చీడిగుమ్మల, యర్రవరం నుంచి అరిలోవ అటవీ ప్రాంతం వరకు మూడు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే నాతవరం తాండవ రోడ్డును తక్షణమే అభివృద్ధి చేయాలంటూ సూర్యచంద్ర శనివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్ష ఆదివారం రెండో రోజు కూడా కొనసాగింది. ఆరోగ్యం క్షీణిస్తునప్పటికీ సూర్యచంద్ర దీక్షను కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా సూర్యచంద్ర చేస్తున్న దీక్షలకు పలువురు సంఘీభావం తెలియజేస్తున్నారు. బిజెపి నాయకులతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలియజేసి దీక్షలో కూర్చుంటున్నారు. అలాగే సూర్యచంద్రకు ప్రభుత్వ వైద్యుని సమక్షంలో నర్సులు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోడ్ల స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకూ తన దీక్ష విరమించేది



లేదని సూర్యచంద్ర మరోసారి స్పష్టం చేశారు. డాక్టర్ ఇచినా రిపోర్ట్సు బట్టీ సూర్యచంద్ర ఆరోగ్యం పరిగణలోకి తీసుకోని, ఆర్డీవో ఆదివారం మధ్యా హ్నం నాయకులతో చర్చించారు. ఈ చర్చల్లో నెల రోజుల్లో రోడ్డు నిర్మాణం చేస్తానని, సోమవారం జరగబోయే స్పందన కార్యక్రమంలో అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం ఆర్డీవో దీక్షా శిబిరాన్ని సందర్శించి సూర్య చంద్రతో మాట్లాడారు. అనంతరం సూర్యచంద్రకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేయించారు. సూర్య చంద్ర మాట్లాడుతూ తాను చేస్తున్న దీక్షకు మద్దతు ఇచ్చిన జనసైనికులకు, వివిధ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణం చేస్తామని ఆర్డీవో ఇచ్చిన హామీ మేరకు తాను దీక్ష విరమింపజేస్తున్నట్లు ప్రకటించారు.జనసేన నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్‌తో పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రేవు పోలవరం తీరంలో టెన్త్ విద్యార్థి గల్లంతు



ఎస్.రాయవరం, జనవరి 29 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం రేవు పోలవరం సముద్ర తీరంలో టెన్త్ చదువుతున్న ఒక విద్యార్థి ఆదివారం సాయంత్రం గల్లంతైనట్లు ఎస్సై ప్రసాదరావు స్థానిక విలేకరులకు తెలిపారు. నర్సీపట్నం అయ్యన్న కాలనీకి చెందిన కొమ్మోజు రేవంత్ (15) మరో ఎనిమిది మంది స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం రేవుపోలవరం సముద్రంలో స్నానం చేసేందుకు వచ్చాడు. రేవంత్ సముద్రంలో స్నానం చేస్తుండగా కెరటాల ఉధృతికి గల్లంతైనట్లు తోటి స్నేహితులు గుర్తించారు. రేవంత్ కోసం గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడంతో రేవంత్ తండ్రి వీరబాబు ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గల్లంతైన విద్యార్థి కోసం గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## కనుమరుగవుతున్న డల్లాపల్లి ప్రకృతి అందాలు..?

పాడేరు, ప్రభాతవార్త

ఊటీ రహదారుల్లా దర్శనం ఇచ్చే డల్లాపల్లి వెళ్లే రహదారి..డల్లాపల్లి వెళుతంటే కనిపించే కాశ్మీర్ లోయల్లా కనిపించే ఎత్తైన పర్వతాలు.. అలాగే ఇరువైపుల సిల్వర్ఒక్ తోటలు.. కాఫీతోటలు..అరకులోయలను తలపించేలా లోయలు.. ఎటు చూసిన సహజ ప్రకృతి అందాలు ఇలా చెప్పుకుంటూ పోతే డల్లాపల్లి అందాలు చూపరులను కట్టిపడేస్తాయి. ఊహించని విధంగా తక్కువ సమయంలో డల్లాపల్లి అందాలకు ఎంతో గుర్తింపు వచ్చింది.డల్లాపల్లి గ్రామం పర్యాటక కేంద్రంలో ప్రత్యేకంగా రూపొందించిన కాలేజీల్లా దర్శినం ఇచ్చే డల్లాపల్లి గ్రామం ఎంతో అహ్లాధకరంగా ఎటు చూసినా ఎత్తైన పర్వతాలు,లోయలు ఈ ప్రదేశానికి ఎంతో ఆకర్షణీయం. పర్యాటకులు రాక ఎక్కువ కావడంతో పాడేరు ఐటిడిఏ ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గత పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూచనలో పర్యాటక శాఖ డల్లాపల్లిలో కాటేజీలు,పక్షుల ప్రదర్శన ఏర్పాటు ఇలా పలు రకాలుగా అబిభివృద్ధి చేయాలనే గత ముడేళ్ల క్రితం ప్రణాళికలు రూపొందించారు.అయితే తక్కువ సమయంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతి రావడంతో పర్యాటకులు తాకిడి ఎక్కువ కావడంతో మొదలయింది.అంతేకాకుండా పలు సినిమాలు షూటింగులు కూడా డల్లాపల్లిలో చిత్రీకరణలు కూడా జరిగింది.పర్యాటకులు,సందర్శకులు తాకిడితో డల్లాపల్లి పరిసన ప్రాంతాల్లో పర్యాటకులు తీసుకువచ్చె ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్,భోజన ప్యాకెట్లు,అలాగే కొంత మంది ఈ ప్రాంతానికి వచ్చి మద్యం సేవించడం అనంతరం వేస్ట్ బాటిల్స్‌ను,మద్యం సీసాలను ఎక్కడిక్కడే పారేసి వెళ్లిపోవడంతో డల్లాపల్లి గ్రామస్తులు ఆగ్రహానికి గురౌతూ వచ్చారు.పర్యావరణం దెబ్బతింటూ ఈప్రాంతం కలుషితం అయ్యే ప్రమాదం ఉందని బావిస్తున్నారు.దీంతో రెండేళ్ల క్రితం పర్యాటకులు డల్లాపల్లి రాకుండా అడ్డుకోవడం ఈ ప్రాంతీయులు చేసారు. అంతేకాకుండా డల్లాపల్లి పర్వత లోయలు తిలకించే వ్యూపాయింట్‌ను సైతం మూసివేసి గేటుకు స్థానికులు తాళాలు వేసారు. కొంత మందికి తెలియక వచ్చినా డల్లాపల్లిలోకి రావడానికి ఈ ప్రాంతవాసులు అడ్డుకున్నారు.పర్యాటకులు మా ప్రాంతానికి వస్తూ పర్యావరణాన్ని పాడు చేస్తున్నారంటూ పార్యటక అభివృద్ధి వద్దంటూ డల్లాపల్లి గ్రామస్తులు స్పష్టం చేసారు.దీంతో గత రెండేళ్ల నుంచి పర్యాటకులు రావడం తగ్గిపోయింది.ఈ ప్రాంతాన్ని పర్యాటకరంగా అభివృద్ధి చేయడానికి ఎంతో కృతనిశ్చయంతో ఉన్నామని అంతేకాకుండా ఈ ప్రాంత గిరిజన యువకులకు ఉపాధి కూడా వస్తుందని ఐటిడిఏ అధికారులు గ్రామ పెద్దలతో చర్చలు జరిపినా వారు ససేమిరా అనడంతో డల్లాపల్లి అభివృద్ధి ప్రణాళిక మూలకు చేరింది.దీంతో ఎంతో ఖ్యాతి లోకి వచ్చిన డల్లాపల్లి పర్యాటక కేంద్రం కనుమరుగు అవుతూ ఉంది.అల్లూరి జిల్లా మన్యం పర్యాటక ప్రదేశాలకు పుట్టినిల్లులా ఉంది.కొత్తగా వంజంగి మేఘాల కొండలు,లమ్మసింగి అందాలు గత రెండేళ్ల క్రితం నుంచి వెలుగుచూడటంతో పర్యాటకులు అటువైపు వెళుతున్నారు.దీంతో ఆప్రాంతాలు పర్యాటక ప్రదేశాలు ఖ్యాతి చెందుతున్నాయి. ఎంతో అందాలకు ప్రకృతి సోయగాలు పర్వతాలు ఉండే డల్లాపల్లి పర్యాటకులు చూడటానికి అవకాశం ఇవ్వకపోవడంతో డల్లాపల్లి అందాలు కనుమరుగు అవుతున్నాయని దీనిపై ఈ ప్రాంతవాసులు పునరాలోచిస్తే డల్లాపల్లి పర్యాటక కేంద్రంగా ఎంతో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.పాడేరు మండలంలో ఉన్న డల్లాపల్లి గ్రామం పరిసరాలన్ని ఎంతో అకర్షణీయంగా కనిపిస్తూ అందాలు కనివిందు చేస్తున్నాయి. ఈప్రాంతాల్లో గిరిజనులు నిర్మించుకున్న గృహాలు కూడా కాటేజీల్లా అకర్షణీయంగా కనిపిస్తూ అందరిని ఎంతగానో ఆకర్షణీయంగా ఉంటున్నాయి. ఇక్కడ ఉన్న సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటే చక్కటి పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు ఈప్రదేశం ఎంతో అనుకూలంగా ఉంటుంది. ఈప్రాంతంలో కొండల మధ్య నుంచి వేసిన మలుపు..మలుపులు రోడ్లు, మధ్యలో వలిశపూల అందాలు, పచ్చటి తీవాచీ పరిచినట్లు కనిపించే పచ్చటి చెట్లు, ఈఎత్తైన ప్రదేశాల నుండి చూస్తే లోయలు అందరిని తన్మయం చేస్తుంటాయి. డల్లాపల్లి ప్రాంతం ఎత్తైన శిఖరంపై విశాలమైన మైదానంలో ఉట్టిపడే అందాలు సందర్శకులను అకర్షించేవి. డల్లాపల్లి అందాలు గత కాంగ్రెస్ ప్రభుత్వం నిరి ్మంచిన రహదారి మూలంగా బయటపడ్డాయి. గతంలో ఈప్రాంతానికి వెళ్ళలంటే ఎంతో ఎత్తైన నాలుగు పర్వతాలు దాటి గిరిజనులు వెళుతుండేవారు. ఈగ్రామం సముద్ర మట్టనికి నాలుగు వేల అడుగులు ఎత్తులో ఉండగా మోదపల్లి గ్రామం కంటే మరో నాలుగువందల అడుగులు ఎత్తులో డల్లాపల్లి గ్రామం ఉండటం విశేషం. ఈప్రాంతాల్లో పర్యటించేవారికి కాశ్మీరులోయలు గుర్తుకురాక తప్పదు. అంతేకాకుండా కాఫీ తోటల అందాలు మధ్యమధ్యలో వలిశపూల అందాలు కొంచెం దూరంలో జలపాతం ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ అందాలను సందర్శించిన ప్రముఖ దర్శకుడు తేజ డల్లాపల్లి గ్రామ పరిసరాల్లో నీకు..నాకు..డ్యాష్..డ్యాష్ చిత్రాన్ని,జగపతి బాబు హీరోగా మరో చిత్రం,హీరో సాయిదరమ్ తేజ ఇలా అనేక సినిమాలు ఈ ప్రాంతంలో షూటింగులు జరుపుకున్నాయంటే ఈ అందాలు ఎంత ఆకర్షణీయంగా ఉంటాయో అర్ధం చేసుకోవచ్చు. అలాగే ప్రకృతి సహజంగా ఉన్న కొండల్లో ఉసిరికాయల చెట్లు విస్తృతంగా ఉండటం ఈప్రాంతానికి మరిత అకర్షణీయంగా కనిపిస్తున్నాయి. డల్లాపల్లి ఎత్తైన పర్వతంలో ఉండటంతో మైదాన ప్రాంత గ్రామాలు ఇక్కడ నుంచి చూసేందుకు అనువుగా ఉన్నాయి.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26





## 86వ వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన దామా



11లో

## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



విశాఖపట్నం విచ్చేసిన విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో ఆదివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## కాశీ అన్నపూర్ణ టెంపుల్ పీఠాధిపతి శంకర్‌పూరి మహారాజ్‌కి ఘనంగా ఆహ్వానం పలికిన కామత్ సుబ్బారాజు

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



కాశీ అన్నపూర్ణ దేవాలంయ పీఠాధిపతి శ్రీ శంకర్‌పూరి మహారాజ్ ఆదివారం విశాఖకు వచ్చిన నేపథ్యంలో కామత్ సుబ్బరాజు, ఈస్ట్ పాయింట్ కాలనీ సాయిబాబా ట్రస్ట్ అధిపతి అబ్బు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ శంకర్‌పూరి మహారాజ్‌ని ప్రజల దర్శనార్థాం ఈస్ట్‌పాయింట్ కాలనీ సాయిబాబా టెంపుల్‌లో వుంటారని తెలిపారు. శ్రీ స్వామి వారిని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఆయన కుమార్తె జడ్పిటిసి అనురాధ దర్శించుకుని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.



## పరిశ్రమలకు ప్రోత్సాహాన్నివ్వడానికి పలు సమస్యలపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామ్‌కు చాంబర్ ఆఫ్ కామర్స్ వినతి

### ఫెడరేషన్ అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఇన్పుట్లను సమర్పించాలని కోరుతుందని, 2023-24 కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు అణచివేతకు పాల్పడే మిగతా 11లో

## జెసిసి మండల కన్వీనర్ రామచంద్రరాజుకు ఘన సన్మానం

### సత్కరించిన రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో వార్డు కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ నేపధ్యంలో వార్డు కన్వీనర్ల సమావేశానికి విచ్చేసిన గాజువాక జెసిఎస్ మండల కన్వీనర్ అయిన వాడపల్లి రామచంద్రరాజుకి దామా సుబ్బారావు ఘనంగా సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, వార్డు సచివలయం కన్వీనర్లు చేగొండి శ్రీనివాసరావు, యోహాన్ శ్రీనివాస్ పట్నాయక్, బాలకృష్ణ, చంద్రిక, జీవన్‌కుమార్, సత్యనారాయణ, మానస వరలక్ష్మి పత్తిపాటి శ్రీనివాసులు, రాజ్యలక్ష్మిగుండాసు రాజు, నాగమణి, అప్పారావు, నిర్మల, కాసిం, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల సేవల్లో రికార్డు

### ఎంపి విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల నుంచి తొలిసారి ఈనెల 25 నాడు ఏకంగా 2.88 లక్షల వినతులు పరిష్కరించడం ద్వారా ఈ వ్యయస్థ సరికొత్త రికార్డు సృష్టించిదని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై స్పందించారు. గ్రామ వార్డు సచివాలయాల ఏర్పాటు ఆయిన తరువాత మూడేళ్లలో సొంత ఊళ్లలోనే ప్రజలు మొత్తం 6.43 కోట్ల సేవలను పొందారని చెప్పారు. వీటిలో రెవెన్యూ సంబందిత సేవలను ప్రజలు అత్యధికంగా పొందారని చెప్పారు. వీటిలో రెవెన్యూ సంబందిత సేవలను ప్రజలు అత్యధికంగా పొందారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతి పేద ఇంటి తలుపు తుడుతుందని చెప్పారు. నేరుగా 1.82లక్షల కోట్లు రూపాయలు ప్రజల ఖాతాల్లోకి బదిలి అయ్యిందని అన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు శాఖపై ప్రజల విశ్వసం సమర్ధత, నిజాయితీకి సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ ఏజెన్సిలు నిర్వహించిన సర్వేలో ఏపీ పోలీసులు మొదటి స్థానంలో నిలవడంపై ఆ శాఖను ఆయన అభినందించారు. భారతదేశంలో పులుల సంఖ్య మిగతా 11లో

## రెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక

### మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

విశాఖపట్నం ముడసర్లోవ పార్క్‌లో గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ నేపధ్యంలో ఈ ఆత్మీయ కలయికకు ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవప్‌మెంట్ అడ్వైజర్ శ్రీధర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొనడం జరిగింది గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గవర్నమెంట్ అడ్వైసర్ స్కిల్ డెవలప్‌మెంట్ గాది శ్రీధర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిధిగా వచ్చేసిన కాయల వెంకటరెడ్డిని పూలమాలల సన్మానాలతో సత్కరించడం జరిగింది. స్వాతి ఎస్టేట్స్ క్రిష్ణరెడ్డి, గోదావరి కల్చరల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సత్తి సుబ్బిరెడ్డి, ప్రెసిడెంట్ పి వి వి సూరిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పులగం సూర్యానారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీ సత్తి వార రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇచ్చిన మాట జవదాటని జగనన్న ప్రభుత్వం

### -అందుకే సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం-రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం చెట్టుపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈనేపధ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పధకాలను వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీసి వివిధ సంక్షేమ పధఖాలు ద్వారా గ్రామంలోని 791మందికి 2,17,65,776 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చుము అని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో జగనన్న ప్రభుత్వం ముందుంటుందన్నారు. పెన్షన్స్ ద్వారా 72,01,100 లక్షల రూపాయలు 148మందికి వైయస్ఆర్ రైతు భరోసా ద్వారా 158మందికి 59,19,000/-లక్షల రూపాయలు ఇచ్చామని తెలిపారు. అమ్మ ఒడి ద్వారా 77మందికి 28,80,000/- లక్షల రూపాయలు, చేయూత విద్యాదీవెన ద్వారా 28మందికి 7,81,191/- లక్షల రూపాయలు, వైయస్సార్ సున్నా వడ్డీ ద్వారా 178మందికి 2,26,344/-లక్షల రూపాయలు,



ఆరోగ్యశ్రీ ద్వారా 13మందికి 5,61,011/- లక్షల రూపాయలు వైఎస్సార్ ఆసరా ద్వారా 66మందికి 6,01,044/-లక్షల రూపాయలు, ఇళ్ల సైట్లు 14మందికి , వాహన మిత్ర ద్వారా 9మందికి 1,80,000/-లక్షల రూపాయలు చేదోడు ద్వారా 6మందికి 90,000/-వేల రూపాయలు సంక్షేమ పధకాల రూపంలో అందించినట్లు తెలిపారు. 46లక్షల రూపాయలతో ఇంటింటికీ మంచి నీటి కుళాయిలు ఏర్పాటు కు ప్రణాళికలు పూర్తి చేశారు. గ్రామంలో సుమారు 250గృహాలకు సంక్షేమ పధకాలు కరపత్రాలను అందజేశారు. గ్రామంలో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఇక మీదట వినిపించకూడదని అధికారులకు ఆదేశాలు, బిసి కాలనీ లోని డ్రైనేజ్ సమస్యను పరిస్కారానికి నిధులు మంజూరు. అసంపూర్ణ సిసి, డ్రైన్ నిర్మాణాలు పూ ర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5,00,000/- లక్షల రూపాయలు మంజూరు పరదేశమ్మ గుడి వద్ద బోర్ వెల్ ఏర్పాటు చేశారు. చేట్టుపల్లి కాటా నుంచి గ్రామం వరకు 1.60కోట్లా రూపాయలుతో తారు రోడ్డు నిర్మాణం చేశారు. అర్జున గిరి నుంచి చెట్టుపల్లికి తారు రోడ్డు మంజూరు మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల భవనం పరిశీలన నూతన భవన ఏర్పాటుకు నాడు నేడు ద్వారా నిధులు మంజురు చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల అందిస్తున్న పోష్టికాహారం అమలుపై మంత్రి ఆరా తీసారు. రాష్ట్ర స్థాయిలో అనకాపల్లి జిల్లా నుండి డిపిఎం లచ్చన్న ఆద్వర్యంలో ప్రకృతి వ్యవసాయం లో ప్రధమ బహుమతిని సాధించిన మాస్టర్ ట్రైనర్ నాగమణిని అభినందించారు.



## మార్చి 28 నుంచి కౌలాలంపూర్ నుంచి విశాఖకు భటిక్ ఎయిర్ పున:ప్రారంభం

జగదాంబ, జనవరి 29, ప్రభాతవార్త

భటిక్ ఎయిర్ గతంలో మలిందో ఎయిర్‌లైన్స్ మార్చి 28వ తేదీ నుంచి పున:ప్రారంభం కానుందని ఇది కౌలాలంపూర్ నుంచి విశాఖపట్నంకు పయనిస్తుందని టూర్స్ అండ్‌ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ఆధ్వర్యంలోమాజీ మలేషియా టూరిజం మంత్రి సంతారాను విశాఖపట ్నంలో అధికారులతో కలిసి ఎయిర్‌లైన్స్ మంత్రికి సురేష్ ద్వారా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిటిఎఎ అధ్యక్షులు కె.విజయ్‌మోహన్ ఆంధ్రప్రదేశ్‌కు విమానప్రయాణాలకు తమ మద్దతు ఉంటుందని ఆహ్వానం తెలిపారు.

## ఉమ్మడి జిల్లాల పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక

- అధ్యక్షులుగా సత్తిబాబు
- ప్రధాన కార్యదర్శిగా దెందుకూరి



వార్త11లో

## మూగజీవాలు మృత్యువాత, ఆర్థిక సహాయం అందించిన అనురాధ



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

సింగన్న దొర పాలెం గ్రామంలో రొంగలి అక్కునాయుడుకు చెందిన పొలంలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరగడంతో పాడి పశువు మృత్యువాత పడింది. ఈ నేపధ్యంలో రెండు మూగజీవాలు తీవ్రంగా గాయిపడ్డాయి. గడ్డిలో దాజుకునన ధాన్యం కూడా పూర్తిగా దహనం కావడంతో సంబంధిత బాధితుడికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఫోన్ ద్వారా పరామర్శించారు. ఆయన తన కుమార్తె అయిన మండల జడ్పిటిసి అనురాధ చేత ఆర్థిక సహాయం అందించి ఓదార్చారు.



## త్వరలో ఆధునీకరణ పనులు అనంతరం దేవరాపల్లి ఆర్టీసీ బస్సు స్టాప్

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



11లో

## 39వ వార్డులోని అబూ సారంగ్ మసీదును సందర్శించిన వాసుపల్లి



11లో







ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ కుమారుని వివాహ రిసెప్షన్‌కు హాజరైన వైవి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, గుడివాడ అమర్‌నాథ్, నగర వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో హాజరైన దృశ్యాలు




## మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వట్టి వసంతకుమార్ కన్నుమూత

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వట్టి వసంతకుమార్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వైజాగ్ ఆపోలో ఆసుపత్రిలో కన్నుమూశారు.దివంగత నాయకుడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఆయన మంత్రిగా పనిచేశారు. ఆయన స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా పుళ్ళ కు చెందిన వారు.ఉంగటూరు నుంచి కాంగ్రెస్ తరపున 2004, 2009ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కేబినెట్‌లలో వసంతకుమార మంత్రిగా పనిచేశారు. గ్రామీణవృద్ధి మిగతా11లో

## జాతీయ రహదారిపై ఎల్ఇడి లైట్లు



పాయకరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త

పాయకరావుపేట ఎన్‌హెచ్ 16రోడ్డు వైజంక్షన్ నుండి మండలంలో నామవరం జాతీయరహదారి వరకూ ఎల్ఇడి లైట్లు వేసారు. గత2005ఏడాదిలో వేసిన ఈఎల్ఇడి లైట్లు పనిచేయక పోవడంతోజాతీ యరహదారి మీదనుండి ఇటూ అటూ వెళ్ళే వాహనాల ప్రయాణికులు చీకటి ఇబ్బందులతసతమతమయ్యేవారు. అంతేకాక అనేక ప్రమాదాలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయి.అయితే ఎల్ఇడి లైట్లు పనిచేయకపోవడంతో రోడ్‌యాక్సిడెంట్లు జరుగుతున్న నేపథ్యంలో ఎట సిఐ అప్పలరాజు ఎన్‌హెచ్5 ఆథారిటీ వారితో సమస్యలపై మాట్లాడిలైట్లు వేసేదిశగా స్పందించారు. దీంతో జాతీయరహదారి ప్రాంగణం అంతా ఎల్ఇడలైట్లు వేయడం పట్ల ఈవిషయంలో చొరవచూపించిన సిఐ అప్పలరాజుకు అంతా అభినందనలుతెలియచేస్తున్నారు.

## ఓ చిన్నారిని భయంకరంగా కరచిన వీధికుక్క



### తీవ్రగాయాలు తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

పాయకరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త

ఓచిన్నారకిపాపపై వీదికుక్కలు దాడిచేసి భయంకరంగా కరిచాయి. తీవ్రంగా గాయపడ్డ ఆచిన్నారి తుని ప్రభుత్వ ఆసుపత్రతిలో చికిత్సపొందుతుంది. స్థానిక పండరీపురంనకు చెందిన4సంవత్సరాల భవ్య అనే చిన్నారి తన ఇంట్లో చేసిన చపాతీలను ఆమె సోదరుడితోప్రక్క ఇంటివద్దకు వెళ్ళి తినేం దుకు కూర్చుంది. ఇంతలో కుక్కలు చిన్నారిచేతిలో ఉన్న చపాతిల నులా క్కని చిన్నారిపై ఇష్టంవచ్చినట్లు దాడిచేసాయి. దీంతో చుట్టుప్రక్కల వాళ్ళు వచ్చి ఆచిన్నారినికుక్కలు కరవకుండా కాపాడారు. ఈవిషయం తెలిసిన తల్లిదండ్రులు లబోదిబోమంటూ విలపించారు కుక్కలదాడిలో గాయపడిన చిన్నారిభవ్యను వెంటనే తుని ప్రభుత్వఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించారు. తీవ్రంగా గాయపడిన చిన్నారి భవ్యను చూసి తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి తీర్థమహోత్సవం

### తీర్ధ మహోత్సవాలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు





పాడేరు, జనవరి 29,ప్రభాతవార్త

ఉత్తరాంధ్రజిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్ధ మహోత్సవం అంగరంగ వైభవంగా అమ్మవారి ఆలయకమిటీ చైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో అమ్మవారి తీర్థమహోత్సం ఘనంగా ఆదివారం నిర్వహించారు.అమ్మవారి తీర్థమహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి తెల్లవారు జామునుంచే వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకోవడానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్‌కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ఆలయానికి వచ్చి అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.తీర్థమహోత్సవం సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ అన్నసమరాధనతో పాటు దర్శనానికి వచ్చే భక్తులకు ప్రసాదాన్ని అందజేసారు. ఆదివారం సాయంత్రం ఆలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక ్టర్ నరసింగరావు,కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి డబ్బువాయిద్యాలతో ఉత్సవ విగ్రహాన్ని బయటకు తీసుకు వచ్చి గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచారు,అమ్మవారి పల్లకీ ఊరేగింపులో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు. అనంతరం పల్లికీలో ఉన్న ఉత్సవ విగ్రహాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు,సర్పంచ్ ఉషారాణి,కొట్టగుల్లి సింహాచలంనాయుడు,కొట్టగుల్లి సుబ్బారావు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,ఉప్పల వెంకటరత్నం,బాబురావు,బాలన్న,కొట్టగుల్లి రామారావు,అప్పన్న,పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు,ముకుందరావు,దాసరి నాగు,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, సల్లారామకృష్ణ,లకే భాప్కర్,లాయర్ తమర్భ ప్రసాదనాయుడు,కొట్టగుల్లి కొండాజీ,కొట్టగుల్లి నాగేంద్ర, తదితరులు ఊరేగింపుగా పల్లకీని మోసారు.పల్లకీ ఊరేగింపులో భారీ మందు గుండుసామాగ్రిని కాల్చారు.ఈ ఊరేగింపులో మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొరమాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,కొట్టగుల్లి సుబ్బారావు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,బాలన్న,కురుసా ఉమామహేశ్వరరావు,కురుసా నాగభూషణం,ఆనంద్ ,మత్స్యకొండబాబు,కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ,జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి,ఉప్పల వెంకటరత్నం,కొట్టగుల్లి రామారావు,వెయ్యాకుల సత్యనారాయణ,శ్రీనాథు శ్రీను,గిడ్డి వరలక్ష్మి,పూసర్లగోపి,పాడేరు వైస్ ఎంపిపి శివకుమార్,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,స్థానిక అడ్వకేట్ తమర్భ ప్రసాదనాయుడు,కారందేముడు,సిద్దినాతి కొండలరావు,సోమరాజు,అల్లాడ నాగేష్,గబ్బాడ సింహాచలం, ఉపాధ్యాయులు,ఉద్యోగులు,వేలాది మంది భక్తులు అమ్మవారి పల్లకీ ఊరేగింపులో పాల్గొన్నారు.అమ్మవారి పల్లకీ ఊరేగింపుతో పాడేరు పట్టణంలో సందడిగా మారింది.పల్లకీ ఊరేగింపులో మందు గుండు సామాగ్రికాల్చుతూ పెద్ద ఎత్తున పల్లకీ ఊరేగింపు నిర్వహించారు.ఊరేగింపులో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాటు చేసారు.

## అమ్మవారికి సారెను సమర్పించిన కాపుసేవా సంఘం

### వందలాదిగా తరలివచ్చిన కాపు మహిళలు

### ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,అరకు ఎమ్మెల్యే పాల్గుణ హాజరు






పాడేరు,జనవరి 29,ప్రభాతవార్త:

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం పురస్కరించుకుని కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి సారె అందజేసారు.ముందుగా అమ్మవారికి అన్ని రకాల పిండి వంటలు,పసుపు కుంకుమతో సారెను స్థానిక సాయిబాబా ఆలయం నుంచి మందుగుండు సామాగ్రి కాల్పులు డప్పువాయిద్యాలతో అమ్మవారి ఆలయం వరకు మహిళలు భారీ ఊరేగింపుగా వచ్చారు.అమ్మవారికి తీసుకువచ్చిన సారెను ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ సారె ఊరేగింపు కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,అరకుఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ టి.నర్సింగరావు,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి హాజరై అమ్మవారికి సమర్పించారు. సారె ఊరేగింపులో ఆలయం వరకూ తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,కాపుసేవా సంఘం ప్రతినిధులు పాధ్యాలు గోపి,సాధనల ఈశ్వరమ్మ,ధర్మారావు,పూసర్లగోపి,కొండబాబు,డి.జగన్,అధిక సంఖ్యలో కాపు సేవా సంఘం నాయకులు,యువకులు,మహిళలు,సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాపు సేవా సంఘం ప్రతినిధి సాధనాల గోపి,ఈశ్వరమ్మ దంపతులు గత వెధేళ్లుగా అందరిని సమన్వయం చేస్తూ ప్రతీ ఏడాది అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమం చేస్తూ వస్తున్నారు.అమ్మవారికి సారె సమర్పణతో కాపు సామాజిక వర్గం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.


## ఉత్సాహంగా అమ్మవారి తీర్థంలో ముగ్గుల పోటీలు



పాడేరు, జనవరి 29,ప్రభాతవార్త:

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆల యకమిటీ చైర్‌పర్సన్,ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో సంతూర ప్రోడక్ట్స్ ఆధ్వర్యంలో బూరెడ్డి డిపార్ట్‌మెంటల్ స్టోర్ యజ మాని,ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ప్రోత్సాహక ప్రథమ బహుమతి రూ/- 6వేల రూపాయలు,ద్వితీయ బహుమతి రూ/-4వేల రూపాయలు,తృతీయ బహుమతి రూ/-2వేల రూపాయలు,కన్సోలేషన్ బహుమతులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ తమర్భ నరసింగరావు,సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,కొట్టగుల్లి సింహాచలంనాయుడు,బూరెడ్డి రామునాయుడు చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ టి.నర్సింగరావు,కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,జూనియర్ కాలేజీ ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి,కొట్టగుల్లి సుబ్బారావు, బాబురావు, బాలన్న,ఉప్పల వెంకటరత్నం,లాయర్ తమర్భ ప్రసాదనాయుడు,శివరాత్రి శ్రీనివాసకుమార్, ధర్మారావు, వెయ్యాకుల సత్యనారాయణ,కొట్టగుల్లి రామారావు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,మహిళలు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

## రూ.8 కోట్లతో 2వేల మంది మహిళలకు జీవనోపాధి మెరుగుదల సహకారం : డీపీఎం పరమేష్



రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త

రంపచోడవరం డివిజన్‌లో గల ఏడు మండలాల్లో మహిళా సంఘాల్లో జీవనోపాధులు మెరుగుదలకు 200 గ్రూపులకు చెందిన 2వేల మందికి రూ.8కోట్లు లను తక్కువ వడ్డీతో రుణసహకార్యాన్ని అందిస్తున్నట్లు డివిజన్ వెలుగు లైవ్లీహుడ్ డిపియం వి.పరమేష్ తెలిపారు. రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయానికి వచ్చిన ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రధానమంత్రి పి.యం.ఎఫ్.యం.ఇ పథకంలో భాగంగా చిరువ్యాపారాల నిమిత్తం బ్యాకరీలు, పడియాలు తయారీ, టెంట్ హౌస్‌లు,జిరాక్సులు, పెస్ట్‌సైడ్స్, ఇలా 48 మందికి 33 శాతం సబ్సిడీపై రూ.70 లక్షల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఎస్.సి.,ఎస్‌టిలు రూ.5శాతం లబ్ధిదారుని వాటా చెల్లించాలన్నారు.రూ. 50 పైసలువడ్డీతో తీసుకున్న అప్పును కడితే 33 శాతం సబ్సిడీ వస్తుందని వివరించారు. ఈరుణాలను ప్రతీ మండలానికి 20 మందికి రూ.2లక్షలు చెల్లించి చూడాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారన్నారు. రాజవొమ్మంగి మండలంలో రైతు ఉత్పాదక సంఘాల్లో 8 గ్రూపులకు రూ.25లక్షల 70 వేల బ్యాంకు రుణాన్ని అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల సమైఖ్య ప్రతినిధులు కొసరు లక్ష్మి, పూనెం లింగమ్మ, డిపియం పరమేష్, వెలుగు ఏపియం ఆదినారాయణ, వెలుగుసిసిలు నిర్మల, గౌరమ్మ, పూర్ణిమ, ఆదినారా యణ, సూర్యనారాయణ, నానిబాబు, సింహాచలం,సిబ్బంది రాజశేఖర్, అనూష, విజయరాజ్ పాల్గొన్నారు.

## అమ్మవారి తీర్థంలో ఆకట్టుకున్న వివిధ నేలవేశాలు



పాడేరు, జనవరి 29,ప్రభాతవార్త

ఉత్తరాంధ్రజిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్ధ మహోత్సవం ఆలయకమిటీ చైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో ఊరేగింపులో ఏర్పాటు చేసిన వివిద రకాల నేల వేశాలు ప్రజలకు ఆకట్టుకున్నాయి.అమ్మవారి ఆలయం నుంచి భారీ మందు గుండు కాల్చుతూ వివిద రకాల నేల వేశాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.తీన్‌మార్ డ్రమ్స్ మ్యూజిక్ అందరినీ ఆకట్టుకుంది.తీర్థమహోత్సవం సందర్భంగా పాడేరు రోడ్డు అంతా డప్పువాయిద్యాలతో మందు గుండు సామాగ్రి కాల్చుతున్న శబ్దాలతో పట్టణంలో సందడిగా మారింది.పల్లకీ ఊరేగింపులో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు,సర్పంచ్ ఉషారాణి,కొట్టగుల్లి సింహాచలంనాయుడు,కొట్టగుల్లి సుబ్బారావు,లాయర్ తమర్భ ప్రసాదనాయుడు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,టిడిపి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, శివరాత్రిశ్రీనివా స్‌కుమార్,బాలన్న,కురుసా ఉమామహేశ్వరరావు,రామకృష్ణ,కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ,జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి,ఉప్పల వెంకటరత్నం,కొట్టగుల్లి రామారావు,వెయ్యాకుల సత్యనారాయణ,శ్రీనాథు శ్రీను, ఉపాధ్యాయులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పోలీసుల ఎక్కడా ఎటువంటి అవాంఛనయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేసారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు దంపతులు





పాడేరు,జనవరి 29,ప్రభాతవార్త:

పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి తీర్థమహోత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ఆశిస్సులు పొందటానికి ఆదివారం ఉదయం నుంచి భక్తులుఅమ్మవారి దర్శనానికి బారులు తీరారు.పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు దంపతులు పాల్గొని అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే తీర్థ ప్రసాదాలను సీ ్వకరించారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు,కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రసాదాన్ని పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,మాజీ ఎంపిపి ఎస్‌వివి రమణమూర్తిజూనియర్ కాలేజీ ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి,కొట్టగుల్లి సుబ్బారావు,బాబురావు,బాలన్న,ఉప్పల వెంకటరత్నం,లాయర్ తమర్భప్రసాదనాయుడు,శివరాత్రి శ్రీనివాసకుమార్,ధర్మారావు,కొట్టగుల్లి రామారావు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,గబ్బాడ సింహాచలం,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారికి మ్రొక్కులు తీర్చుకునే చీరల వేలం పాటలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొని చీరలను వేలంపాటలో దక్కించుకున్న వారికి చీరలను అందజేసారు.

## గిరిజన విద్యార్థి వైద్యసేవలకు ఎమ్మెల్యే కృషితో ముఖ్యమంత్రి సహాకారం





రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త

పుట్టినప్పటి నుండి తలపెద్దదిగా అయ్యి హైడ్రోసి పలసిస్ వ్యాధితో బాధపడుతూ తల్లిదండ్రులు లేని గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన విద్యార్థికి వైద్యసేవలకు సహాకారం అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మో హన్‌రెడ్డికి వ్రాసిన లేఖపై సియం రిలీప్ పండ్ ద్వారా సహకారం అందించడానికి స్పందించారు. గిరిజన విద్యార్థిని కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి గ్రామానికి చెందిన తమదాల సంజీవరెడ్డికి తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. నానమ్మ సంరక్షణలో ఉంటూ ఇదే గ్రామంలో జిపియస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. గత డిసెంబరు 30 తేదీన ఇదే గ్రామంలో



గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు తలపెద్దదిగా ఉంటూ ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థి అనారోగ్య పరిస్థితిని సర్పంచ్ తొంటా ఆదిరాజు స్వయంగా చూపించారు. విద్యార్థికి వెంటనే ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీకార్డు, రేషన్‌కార్డులో చేర్పించి నూతనంగా కొత్తకార్డులను తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ, యంపిడిఓ బాపన్నదొర ఏర్పాటు చేసారు. జెడ్డంగి పిహెచ్‌సిలో జనవరి 19 తేదీన డా.యామిని ప్రియదర్శిని విద్యార్థికి వైద్యపరీక్షలను చేసి కాకినాడ రిఫర్ చేసారు. ఐటిడిఏ అంబులెన్స్‌లో ఎఎన్‌ఎమ్ కుమారి, ఆశవర్కరు రాజులమ్మ విద్యార్థి వెంట వెళ్ళారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరాలజీ సర్జరీ వార్డులో విద్యార్థి సంజీవరెడ్డిని గిరిజనుల కోసం నియమించిన హెచ్‌వి నీలాద్రి లక్ష్మి ప్రత్యేకంగా చూసుకుంటున్నారు. కోసూరివారి వీధి పాఠశాల మిడ్డీమీల్స్ వర్కరు కోసూరి ధనలక్ష్మి, కుటుంబీకులు ప్రస్తుతం విద్యార్థి వద్ద ఉన్నారు. గత ఏడాది నవంబరు 18 తేదీన వార్తలో " తల్లి తండ్రి లేని గిరిజన బాలుడు వైద్యసమస్యను తీర్చరూ..అంటూ కథనం వెలువడింది. విద్యార్థి ఆరోగ్య పరిస్థితులను మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

## ఉత్తమ విద్యుత్ మీటరు రీడర్‌గా వెంకటరమణ



రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త

గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం డివిజన్‌లో ఉత్తమ విద్యుత్ రీడర్‌గా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామానికి చెందిన పులిమెట్ల వెంకటరమణ ఎంపిక అయ్యి రాజమ హేంద్రవరంలో జరిగిన ఏపిఇపి డిసిఎల్ సబ్ ఇంజనీర్ టి.వి.యస్.మూర్తి చేతులు మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. రంపచోడవరం డివిజన్ స్థాయి ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న రమణకు డిఇ శ్రీనివాస్, రాజవొమ్మంగి జూనియర్ ఇంజనీర్ సురేష్‌కుమార్, రాజవొమ్మంగి సిబ్బంది అభినందించారు.

## సింహాచలం గురుకుల పాఠశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



సింహాచలం ప్రభాతవార్త

సింహాచలం మహత్మజ్యోతిపూలే వెనుకబడిన తరగతలు సంక్షేమ గురుకుల విద్యాలయాలు సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ,ఎమ్.ఎల్.సి రఘువర్మ ప్రారంభించారు.రాష్ట్ర లలో 13 జిలా ్లల గురుకుల పాఠశాల విద్యార్థి విద్యార్థులను పాల్గొన్నారు. సుమారు 800 మంది క్రీడాకారుల పాల్గొనడం జరిగింది అని సింహాచలం పాఠశాల ప్రిన్సిపల్ దాసరి. సత్యారావు తెలిపారు. 60 మంది పి.ఇ.టి.లు 20మంది రిఫరీలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్ ఎల్సి రఘువర్మ మాట్లడుతూ క్రీడలు విద్యార్థులు కుల,మతం, విభేదాలు లేకుండా చేస్తాయి. అని, క్రీడలతో మనసు ఉల్లాసం ,ఏకగ్రత లభిస్తుంది అని అన్నారు. బిసి గురుకుల కార్యదర్శి ఎ.కృష్ణమోహన్ మాట్ల్లడుతూ రాష్ట్ర వ్యప్తంగా ఉన్న 102బిసి గురుకులలో 35వేల మంది పై విద్యార్థులు విద్యానభ్యస్తున్నమని అన్నారు. విద్యార్థిని ,విద్యార్థులలో విద్యా విషయాలలో కాకుండ క్రీడలో కూడా ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహన్ని కలిగించాలని ఈ స్పోర్ట్స్ మిట్ నిర్వమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింహాద్రినాథునికి సూర్యప్రభ వాహనం విరాళం



సింహచలం, ప్రబాతవార్త

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారికి గోగులంపాడు గ్రామం కృష్ణా జిల్లాకు చుందిన శ్రీపాలడుగు కామయ్య చౌదరి దంపతులు రథ సప్తమి పర్వదినం సందర్భంగా సూర్యప్రభ వాహనాన్ని ఆగమ శాస్త్రం ప్రకారం రధసారధి అనూరుడు ,సప్త అశ్వాలు రియు స్వామి వారితో పాటు ఉభయ దేవేరుల వేంచింప చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యనిర్వహణదికారి త్రినాథ్‌రావు ఆదేశాల మేరకు సింహచలం దేవస్థానం అలంకార పురోహితులు సవివరంగా రథం యెక్క రూపు రేఖలు శాస్త్ర ప్రకారం అందించారు. నేడు ఆదివారం సూర్యప్రభ వాహనాన్ని రాజగోపురం ప్రక్కన ఉన్న వాహన శ్రేణి దగ్గర ట్రస్టీ వారణాసి దినేష్‌రాజ్ డిప్యూటి కమిషనర్ శ్రీమతి సుజాత ఆలయ ఏఈఓ నరసింహం రాజు ఆలయ సూపరిండెంట్ పిళ్ళ.శ్రీనివాస్ రావు పిఆర్ఓ నాయుడు తదితరలు స్వికరించారు.

## 1600 కి.మీ కాలినడకన శబరిమలకు వెళ్లిన సత్తిరెడ్డికి సత్కారం



గాజువాక, జనవరి29, ప్రభాతవార్త

పెదగంట్యాడ సిద్దేశ్వరానికి చెందిన గొందేశి సత్తిరెడ్డి 43రోజులు కాలినడకన ప్రయాణం చేసి కేరళ రాష్ట్రం శబరిమల ఆలయంలో అయ్యప్పస్వామిని సందర్శించుకుని తన మొక్కు తీర్చుకున్నాడు. ఈ సందర్బంగా గాజువాక మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకటరామయ్య, బిజెపినేత కరణంరెడ్డి నర్సింగరావు ఆయనను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మొక్కు తీర్చుకోవడానికి 1600కి.మీ కాలినడకన వెళ్లిన సత్తిరెడ్డి ఎంతో మందికి ఆదర్శనియమని మన సనాతన ధర్మాన్ని కాపాడుతూ హిందూ ఆలయాలను దర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో జాగారపు శ్రీను, గంధం సాయి, గొందేశి సత్యారావు, పిట్టా మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి వలనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : కెఎన్ఆర్



గాజువాక, జనవరి 29, ప్రభాతవార్త.

గాజువాక 67వ వార్డులో మండల అధ్యక్షులు గూటూరు శంకర్‌రావు ఆధ్వర్యంలో శక్తి కేంద్రంలో గల పోలింగ్ బూత్ నెంబరు 194,195, 196, 197, 198, 199, 200లలో బూత్ కమిటీలను పరిశీలించి బీజెపి సానుభూతిపరుల ఓటర్ల వివరాలను జై బీజెపి యాప్‌లో అప్‌లోడ్ చేయడమైనది. నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంతో పాటు రాష్ట్రట ంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు బిజెపికి అవకాశం కల్పించాలని అన్నారు. 66వ వార్డు అధ్యక్షులు ప్రసాద్‌శర్మ, ఉక్కునగరం 78వ వార్డు అధ్యక్షులు నాగేశ్వరరావు, వార్డు నాయకులు గీత, స్వర్ణ, ప్రభావతి, సత్యనారాయణ, బాల, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాతయ్యపాలెం బంగారమ్మ అమ్మవారి పరస



గాజువాక, జనవరి29, ప్రభాతవార్త

నాతయ్యపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బంగారమ్మ అమ్మవారి పరస మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. వేకువ జాము నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలు కట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆలయాన్ని లైటింగులతోను, అమ్మవారిని ప్రత్యేకమైన పూలతో అలంకరించారు. గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. సాయింత్రం అమ్మవారి ఊరేగింపు, తప్పెడుగుళ్లు, గంగిరెద్దులు, వానిజ్య సముదాయాలతో పరస మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు, గ్రామ పెద్దలు బంగారయ్య శ్రీను, గవర వెంకటరమణారావు, గోపిశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు కర్మాగారం ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలి

### రిలే నిరాహార దీక్షలో సతీసమేతంగా పాల్గొన్న కార్పొరేటర్ బొండా జగన్, శ్రీమతి లక్ష్మీ

### ఉక్కు ప్రజాగర్జనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి కనువిప్పు కలగాలి





గాజువాక, జనవరి 29, ప్రభాతవార్త.

ఉక్కు కర్మాగారం కాపాడుకోవల్సిన బాద్యత ప్రతి ఒక్కరి పై ఉందని టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉక్కు ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్ష శిబిరంలో 717వ రోజు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం పాల్గొని ఉక్కు గర్జనకి మద్దతుగా దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాణాలు అర్పించి ఏర్పడిన ఉక్కు కర్మాగారాన్ని ప్రాణాలు అర్పించి అయినా కాపాడుకోవాలన్నారు. ఈ ఉద్యమంలో అందరు కలిసి పోరాడాలని సూచించారు. ఇన్ని రోజులుగా ఉద్యమం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. నిర్వాశితులు భూములు త్యాగ ఫలితం విశాఖ ఉక్కు కర్మాగారం అటువంటి నిర్వాశితులకి అన్యాయం చేసి ఉక్కుని అమ్మేయాలన్న కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంకి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ప్రాణాలు అర్పించి అయినా ఉక్కు కర్మాగారం కాపాడుకోవడానికి పోరాటం చేస్తానని బొండా జగన్ అన్నారు. దీక్ష శిబిరంకు ఆయన సతీమణి శ్రీమతి లక్ష్మీతో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని నిర్వాశితుడుగా ఉన్న నేను ఉక్కు కోసం ఎంతటి పోరాటానికి అయిన సిద్దంగా ఉన్నాన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే ఉక్కు గర్జన విజయవంతం అవ్వాలని ఈ దీక్ష చేపట్టానని అన్నారు. దీక్షకి మద్దతుగా నాయకులు గంధం శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, మొల్లి ముత్యాలు, ప్రసాదుల శ్రీనివాస్, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కెఎస్ఎన్ రావు, రామస్వామి, అయోధ్యరామ్, విల్లా రామ్మోహన్‌కుమార్, డీవీ రావు, 69వ వార్డు టీడీపీ అధ్యక్షులు అలమండ రాజు, స్దానిక నాయకులు రాజన్‌రాజు, కన్నారావు, రాంబబూ, అప్పలనాయుడు, కళ్ళేపల్లి శ్రీనివాస్, టీడీపీ మహిళలు, నిర్వాశితుల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉత్తరాంధ్ర క్రేన్ ఆపరేటర్స్ యూనియన్ సభ్యులు



గాజువాక, జనవరి 29, ప్రభాతవార్త.

ఉత్తరాంధ్ర క్రేన్ ఆపరేటర్స్ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశాఖపట్నంలో పలు ప్రాంతాల్లో రోడ్ల పై నివాసం ఉంటున్న 3వందల మందికి క్రేన్ ఆపరేటర్స్ అందరూ యకలిసి వారి సొంత ఖర్చులతో ఆదివారం మద్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. అలానే గతంలో కూడా క్రేన్ ఆపరేటర్స్‌లో ఎవరైనా ప్రమాదవశాత్తు మరణించిన ప్రమాదం జరిగిన వారందరికీ కూడా వీరి సొంత డబ్బులతో వారి కుటుంభాలకు అండగా నిలిచి సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా ఇలానే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## సేవా కార్యక్రమాల్లో సత్యసాయి సమితి ముందంజ



గాజువాక, జనవరి29, ప్రభాతవార్త.

సేవా కార్యక్రమాలు చేయుటలో సత్యసాయి సేవా సమితి ముందుంటుందని జిల్లా ఆధ్యాత్మిక కో-ఆర్డినేటర్ జె. సూర్యనారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సత్యసాయి సేవా సమితిలో ఆదివారం పేద విద్యార్థి చదువుకు 20వేల ఆర్థిక సహాయం అందజేశాఉ. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ విద్య, వైద ్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఏ నాయుడు, కెఎస్ఎన్ రాజు, జి.రామకృష్ణ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



గాజువాక, జనవరి 29, ప్రభాతవార్త.

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాకాడ శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి ఆదివారం సీఎం సహాయనిధి 2లక్షల రుపాయల చెక్కును గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆయన అనారోగంలో గత కొంత కాలంగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మరణించగా ఆయన కుటుంభం అనాధులుగా మిగిలిపోయారు అనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయనిధి నుండి 2లక్షల రుపాయలను మృతుడి భార్య నిర్మలకు అందజేశారు. కార్యక్రమంలో మద్ది శంకర్‌రెడ్డి, బొడ్డ గోవింద్, పిట్టా ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కుగర్జన సభా ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి రాజశేఖర్



గాజువాక, జనవరి29, ప్రభాతవార్త.

ఉక్కునగరం త్రిష్ణా గ్రౌండ్స్‌లో సోమవారం జరగనున్న ఉక్కుగర్జన సభా ప్రాంగణాన్ని ఆదివారం ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కన్వీనర్ కెఎస్ఎన్‌రావు, కార్మిక నాయకులు పరిశీలించారు. వేలాది మంది గర్జనకు హాజరుకానున్న క్రమంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గర్జనకు వచ్చే వారు కూర్చునేందుకు కుర్చీలు, త్రాగేందుకు నీరు, వాహనాల పార్కింగ్ పక్కాగా ఉండాలని సూచించారు. ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో వి.ప్రసాద్, కొవిరి అవతారం, ఎస్ఏ నాయుడు, దేవిడ్, గంగవరం గోపి ఉన్నారు.

## గ్రంథాలయంలో పిట్టకథలు




గొలుగొండ జనవరి 29,ప్రభాతవార్త

పిల్లల పిట్టకథలు దినోత్సవం సందర్భంగా శాఖ గ్రందాయలంలో చిల్డ్రన్స్‌తో పాఠ్యపుస్తకాలు పఠనం నిర్వహించినట్లు అధికారి రాజుబాబు తెలిపారు. పిల్లలకు చిట్టి కధలు చెప్పించామని, అలాగే అలరించే కథలు,అల్లురి గుపిప ంచే కథనాలు వినిపించినట్లు చెప్పారు. అలాగే పిల్లకు ఇష్టమై అన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## 'ఇన్‌స్టాగ్రామ్'తో ఆ జంట ఓ ఇంటివారయ్యారు

### పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న ప్రేమికులు



కొయ్యూరు, జనవరి 29, ప్రభాతవార్త

'ఇన్‌స్టాగ్రామ్' ఆ జంట జీవితాలనే మార్చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరికొ కరు పరిచయమై, అటుపై ఆ పరిచయంకాస్తా ప్రేమగామారి పెద్దలస మక్షంలో వివాహం చేసుకున్న అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పెదమాకారం గ్రామానికి చెందిన సాగిన లోవకుమారి, ప్రకాశంజిల్లా గిద్దలూరుమండలం, దిగువమెట్ట గ్రామానికిచెందిన డి.బాలునాయక్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరికొకరు పరిచయమై ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. అయితే తమ కుమార్తెలో ఆ కుర్రాడు చనువుగా తిరడంపై ఆ యువతి తల్లిదండ్రులు పెద్దలకు, పోలీసులకు ఫిర్యాదుచేసారు. అయితే పోలీసులసూచనతో ఇరుకుటుంబీకులతో పెద్దలు మాట్లాడి ఎట్టకేలకు ఆదివారం సాయంత్రం రాజేం ద్రపాలెం రామాలయంలో ఆ జంటకు వివాహం జరిపించారు. ఈ శుభకార్యక్రమంలో రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, సిపిఎంనేత ఎస్.సూరిబాబు, వైసిపినేత గోకిరిచిన్నారావు, చింతపల్లిఎఎంసి డైరెక్టర్ ఈరోజుత్రిమూర్తులు, స్థానికపెద్దలు కానెంనూకరాజు, కె.వెంకటేశ్వర్లు, భవాని, ఇరుకుటుంబాల సభ్యులు తదితరులు అక్షింతలువేసి ఆ వధూవరులను ఆశీర్వదించారు.

## శారదాపీఠంలో ఆకట్టుకున్న యోగీత బిందు నృత్య ప్రదర్శన



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశాఖ శ్రీశారదాపీఠం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా పెందుర్తి శారదా పీఠంలో అధికారుల ప్రముఖల రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలతో కళకళలాడింది దీనిలో భాగంగా శ్రీ సాయి కళానికేతన్ రాగిణి కూచిపూడి నాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి కూచిపూడి నాట్య మయూరి యోగీత బిందు ప్రదర్శించిన నాట్యం భక్తులతో పాటు ప్రముఖులను సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తించింది. తన నాట్యం చూసి భక్తులు కరతాల ధ్వనులతో యోగీత బిందువును ఆశీర్వదించారు. పీఠాధిపతులు స్వరూపనంద్రేంద్ర సర్వసతిస్వామిజీ యోగీత బిందు కు ప్రశంస పత్రాన్ని అందజేశారు. చిన్న వయసులోనే అద్భుత ప్రదర్శన చేస్తున్న బిందుకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కొనియాడారు. ఈ నాట్యంలో నాట్య మండలి చిన్నారులు అనేకమంది పాల్గొన్నారు.

## పెద్దాడ ముఖేష్, దాసరి మంగరాజులకు ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సహాయం

### వైఎస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ కార్యకర్తలు దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 27వ వార్డు ఆసిల్‌మెట్ట, అశోక్‌నగర్‌లో ఎస్సీ కులపెద్ద లేట్ పెద్దాడ అప్పారావు కుమార్డు పెద్దాడ ముఖేష్(ఆదినారాయణ) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కింగ్‌జార్జి ఆసుపత్రిలో వైద్యం పొందుతూ ఆదివారం చనిపోయారని నాయకుల ద్వారా సమాచారం అందిన వెంటనే వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెపి వారి కుటుంబ సభ్యులకు దహన ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుండి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి పిల్లలకు ఉచితంగా చదివిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విశాఖలోని 31వ వార్డులోని సరస్వతి పార్క్ దగ్గరలో కనకల దిబ్బ ఏరియాలో దాసరి మంగరాజు బంటుపల్లి ధనలక్ష్మీ అన్నయ్య గత కొంతకాలంగా అనారోగ్యం తో ఆదివారం చనిపోయారని సమాచారం అందిన వెంటనే వారి ఇంటికి వెళ్లి దహన ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుంచి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యేతో పాటు 27వ వార్డు ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వరరెడ్డి, ఈతలపాక విజయ్, మధు, 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, వార్డు సీనియర్ నాయకులు దొడ్డి బాపు ఆనంద్, ధనలక్ష్మీ, చంటి, రాంబాబు, ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ 97వ మన్ కీ బాత్ కార్యక్రమం



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

ప్రధాని మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జనవరి నెలలో మనము ఉత్తర నుంచి దక్షిణం దేశం వరకు అనేక రకాల పెద్ద పండుగలను జరుపుకుంటామని అలాగే గణతంత్ర దినోత్సవంలో దేశ సంస్కృతిని ప్రతిబింబించే అనేక శకటాల ద్వారా మన దేశ ఔనత్యమును చాటుతామని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికై సేవ చేసిన వారిని గుర్తించి ఈశ్వర్ చంద్రవర్మ, గిరిజా భాయ్ మొదలగు వారిని గుర్తించిపద్మ పురస్కారములు అందజేశామని గిరిజన తయారీ వస్తువులకు ఖ్యాతి పెంచామని నవతరానికి ఇవి ప్రేరణ కల్పిస్తాయని అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతములలో దారి తప్పిన యువతకు వారి సేవలను గుర్తించి పద్మ పురష్కారములు ద్వారా స్ఫూర్తి అందించమని తెలిపారు. సంతూర్ బంబు సితార మొదలగు వాయిద్య కళాకారులను గుర్తించి పద్మా పురస్కారాలు అందజేశామని అన్నారు. తమిళనాడులోని చిన్న రేఖ గ్రామములో 11వ శాతాబ్దం నాటి శిలా శాసనములో గ్రామ సభను ఎలా నిర్వహించాలో తెలియసేస్తుందన్నదన్నారు. పశుపక్షాదల అవసరాల కోసము ప్రకృతి ప్రసాదించిన నీటి ప్రదేశాలు, కాపాడాలని రామ్సర్ సైట్ మణిపూర్ కాశ్మీర్ మంచు కొండలలో నిర్వహించే క్రీడలు మానసిక ఆనందన్ని ప్రకృతి సౌందర్యాన్ని కలగజేస్తాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ మహేష్, డా.లక్ష్మీనారాయణ, ఎస్ శ్రీలక్ష్మీ, గేదెల శ్రీహరి, మంగ, రాము తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పరలోకానికి.. తండ్రి కారాగారానికి..

### సాయానికై చిన్నారుల ఎదురుచూపు - స్పందించిన సర్పంచ్ 'దడాల'

కొయ్యూరు, జనవరి 29, ప్రభాతవార్త



తల్లి తిరిగిరానిలోకానికి, తండ్రి కారాగారానికి వెళ్లిపోవడంతో తెలిసీ, తెలియని వయస్సుగల ఆ చిన్నారులు ఆపదలో ఆదుకునే వారికోసం ఆతృతగా ఎదురుచూస్తున్న హృదయాన్ని కదిలించే అరుదైన సంఘటనిది. మండలంలోని మారుమూల యు,చీడిపాలెం పంచాయితీ, గొందికోట గ్రామానికిచెందిన ఓ కుటుంబంలోని తల్లి నెలరోజులక్రితమే అనారోగ్యంతో మృతిచెందింది. వారికిగల ఐదుగురు చిన్నారులను సాకాల్సిన తండ్రి ఆ తల్లి మరణం మరవకముందే అనివార్యకారణాలతో జైలుపాలయ్యాడు. దీనితో ఆ పసిపిల్లలకు పూటగడవడం కష్టంగామారింది. దీనిని గుర్తించిన సర్పంచ్ దడాలరమేష్, శిరీష దంపతులు ఆదివారం ఆ చిన్నారులను పరామర్శించి బ్యాగ్‌రైస్, నిత్యావసర సరుకులు, కాస్మోటిక్స్, తినుబండారాలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇంకా దాతల సాయం కోసం ఆ చిన్నారులు ఆశగా, ఆతృతగా, ఆవేదనగా ఎదురుచూస్తున్నారు.

## రాజులపాలెం, గవరపాలెం సంబరాల్లో ట్రాఫిక్ సమస్య

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో ప్రతిష్టాత్మక గవరపాలెం, రాజులుపాలెం తీర్థాల ఘనంగా నిర్వహిస్తారు. వేలాదిమంది భక్తులు ఈ పండుగలో పాల్గొన్నారు. విశాఖపట్నం నుండి అనకాపల్లి వెళ్ళడానికి ప్రధానమార్గంలో ఉన్న రోడ్లు రెండు రోడ్లలో కూడా నిర్వాహకులు వినోద కార్యక్రమాలకు స్టేజీలు వేశారన్నారు. వేలాదిమందితో రెండు రోడ్లు కూడా నిండిపోయాయి. గవరపాలెం తీర్థానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. పోలీస్ బందోబస్తు ఉన్నప్పటికీ ఎక్కడికక్కడ టూ వీలర్స్ వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పోలీసు బందోబస్తు ఉన్నప్పటికీ ఎక్కడికక్కడ టూ వీలర్స్ వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పోలీస్ వ్యవస్థ సంబరాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు తప్పా, వాహనదారులకు ట్రాఫిక్ సమస్య తీర్చడం విఫలం అయ్యారు. ఏదైనా ప్రమాదం జరిగితే హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళడానికి కూడా ఎక్కడ కూడా రహదారులు ప్రత్యామ్నాయం చూపించడం విఫలమయ్యారు. గవరపాలెం సంబరం సందర్భంగా అనకాపల్లి వచ్చే వాహనదారులకు ఎటువంటి రూట్ మ్యాప్ ముందుగా పోలీసులు తెలపకపోవడం అర్థమవుతుంది. విశాఖపట్నం నుంచి అనకాపల్లి వరకు వస్తున్న మార్గమధ్యలో ఉన్న నేషనల్ హైవే దగ్గర చీకలమయుండడం ఎటు వెళ్ళాలో తెలియని అయోమయంలో వాహన ఇబ్బందులు పడ్డారు. నేషనల్‌హైవే అదికారులతో సంప్రదించి బ్రిడ్జి కింద లైటింగ్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## టీకేఎం ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్స్‌కి విశేష ఆదరణ

అల్లిపురం, జనవరి 29, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటర్ ఎంపీవీ విభాగంలో అగ్రగామిగా వెలగొందుతున్న ప్రతిష్టాత్మిక ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్‌కి విశేషమైన ఆదరణ అభించిందని కిర్లోస్కర్ మోటర్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ చెప్పారు. ఈ వాహనం మొదటి తరపు మోడల్‌ను 2005లో విడుదల చేశామన్నారు. ఇప్పటి వరకూ ఒక మిలియన్‌కు పైగా యూనిట్ల విక్రయాలను జరుపుకుందన్నారు. ప్రతిష్టాత్మక ఇన్నొవా క్రిస్టా సరికొత్త ధృడమైన రగ్డ్ ఫ్రంట్ ఫాసియా కలిగి ఉందన్నారు. ఇప్పుడు నాలుగు గ్రేడ్‌లలో డీజిల్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తున్నాయన్నారు.ఎస్‌ఆర్‌ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లు, పార్కింగ్ సెన్సార్లు వాహన స్థిరత్వం, ఎలక్ట్రానిక్ బ్రేక్ అసిస్ట్ 3 పాయంట్ సీట్‌బెల్ట్ మెరుగైన భద్రత కోసం హెడ్ రెస్ట్ ఉన్నాయన్నారు.

## తీరప్రాంత వాడబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరిష్ ఆఫీసు ఆవరణలో ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు తీరప్రాంత వాడబలిజ (మత్యకార) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 20మంది వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో 500-700మంది మహిళలు, పురుషులు, వృద్ధులు పిల్లలు వివిధ వయస్సుల గల వారందరు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అక్కడకు వచ్చిన పేషంట్స్ కు వైద్య పరీక్షలు అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడమైంది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా సంఘం అధ్యక్షులు, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరయ్యారు. ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొని వైద్యులందరికీ శాలువాతో సత్కరించి మేమెంటోస్ అందజేస్తూ మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు వాసుపల్లి రవి, పర్యవేక్షణలో డాక్టరు ఎం ఉమారాణి, సివిల్ సర్జన్ ఈఎస్ఐ హాస్పిటల్స్ డా.అంబటి మోహన్,సీనియర్ కన్సలెంట్ మెడికోవర్ హాస్పిటల్స్ డా.కోడసంజయ్, జనరల్ మెడిసిన్, డా.బెహరా గిరీష్, డా.బైపల్లి ప్రశాంతి



డా.అంబటి మోహన్, సీనియర్ కన్సల్టెంట్ మెడికోవర్ హాస్పిటల్స్ డా.కోడ సంజయ్ జనరల్ మెడిసిన్, డా.బెహరా గిరీష్,డా.బైపల్లి ప్రశాంతి, డా.కొమర అనూష, పిజీ, డా.ఎరిపిల్లి నిర్మల యశోద, డా.మైలపల్లి రాజశేఖర్, డా.కొనాడ వెంకటరావు, తదితర డాక్టర్లు అందర్ని తీరప్రాంత వాడబలిజ అధ్యక్షులు అర్జాల వి రమణ ప్రధాన కార్యదర్శి తోలాన వెంకట శివప్రసాద్,ల ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చే సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో జెడి ఫిషరిస్ ఆఫ్ ఏపీ విజయ, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాసుపల్లి కృష్ణారావు, బర్రి కొండబాబు, తిత్తి సాయి బలరామ్, మైలపల్లి నాగరాజు, కంబాల షణ్ముఖరావు, సింగుపల్లి జ్యోతి, పేర్ల గురులక్ష్మ, కొవిరి పార్వతి, వాసుపల్లి కామరాజు చింతకాయల రమణ, నూకరాజు, సరళ, బడే నూకరాజు, గుంటు నూకరాజు, సంఘం కార్యవర్గ సభ్యులు ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వివిధ మత్స్యకార నాయకులతో పాటు ప్రతినిధులు, తమవంతు సహాయ సహకారాలు అందజేసి కార్యక్రమం జయప్రదం చేశారు.

## జనవరి 30న విశాఖ ఉక్కు గర్జన మహాసభ జయప్రదం చేయాలి

### ఉక్కు అఖిలపక్ష నాయకులు

అగనంపూడి, జనవరి 29, ప్రభాతవార్త



విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇప్పటికి 717 రోజులురిలే నిరాహారదీక్ష చేస్తున్నప్పటికి కేంద్రంలో ఎటువంటి చలనం కనబడట లేదు, రేపుజరగబోయే విశాఖుక్కు గర్జన సమావేశం విజయవంతం చేయడానికి అగనంపూడి ఉక్కు నిర్వాసితులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, పురప్రజలు స్వచ్ఛందంగా వేలాదిమంది ఉక్కు గర్జనసభకు రావాలని అఖిలపక్ష నాయకులు జీవిఎంసి 79, 85 వార్డు ప్రజల అనుసంధానంగా ఉన్న ఉక్కు పునరావాలస కాలనీలో పురవీధుల్లో భారీ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 85 వార్డు వైఎస్సార్సీపి ఇన్‌చార్జి ఇల్లపు ప్రసాదు 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రిదేవేంద్ర, 85 వార్డు జనసేన పార్టీ ఇన్‌చార్జి గవర సోమశేఖర్, ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, వీర మహిళ గొన్నరమాదేవి, విశాఖుక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జై అయోధ్యరామ్‌కరణం సత్యరావు, కరణం పైడిరాజు మోటూరు వెంకటరమణ, గెద్దాడ అప్పలరాజు, అట్ట అప్పారావు,డిఎస్‌వి.నర్సింగరావు,మింది కన్నారావు, జెర్రిపోతుల నర్సింగరావు,శిరంశెట్టి గోవిందరావు,ఉప్పల కన్నారావు,డిక్కారమేష్‌ర, బలిరెడ్డి సోమినాయుడు, బొట్ట గంగరాజు, చట్టనర్సింగరావు, జెర్రిపోతుల రమణ వంకరరాము, పామలవసంత వీరమహిళ గొన్నరమాదేవి ఉక్కు నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివ శివాని స్కూల్‌లో సంబరాలు




పరవాడ, జనవరి 29, ప్రభాతవార్త

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా,సంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనపర్చాలని స్టీల్‌ప్లాంట్ సియండి అతుల్ భట్ అన్నారు. ఆదివారం స్టీల్‌ప్లాంట్ శివశివాని పాఠశాల సిబియస్‌సి వార్షికోత్సవ సంభరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు చేసిన నృత్యాలు అహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉషా,జనరల్ సెక్రటరీ సుధీర్,జాయింట్ సెక్రటరీ సాక్షి,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనువాసరావు తదితరులతో పటు పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళంతో వైసిపి నేతలకు ముచ్చెమటలు

### 'ఇదేమి ఖర్మ'లో టిడిపి సీనియర్లు - కార్యకర్తలకు ఆర్థికసాయం

కొయ్యూరు, జనవరి 29, ప్రభాతవార్త



టిడిపిరాష్ట్రయువనేత నారాలోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రను చూస్తే వైసిపినేతలకు ముచ్చెమటలు పడుతున్నాయని టిడిపిసీనియర్‌నేత, మాజీమంత్రి ఎం.మణికుమారి, జిసిసిమాజీ చైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపినేతలు బొర్రానాగరాజు, మాజీజెడ్పీచైర్మన్ వంజంగికాంతమ్మ అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలంలోని ఆర్.కొత్తూరులో టిఎన్‌టియుసి పాడేరురియోజకవర్గ ప్రధానకార్యదర్శి అనిశెట్టిచిరంజీవి, దుచ్చరిచిట్టిబాబు, గాడిశ్రీరామ్మూర్తి, ఉపసర్పంచ్ అంకంరెడ్డి అప్పలనాయుడు, మాజీఎంపిటిసి బి.శివరామరాజు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికీ తిరుగుతూ వైసిపిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థలను వివరించారు. నిత్యావసరధరలను పెంచడంలో రాష్ట్రప్రభుత్వం దేశంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు.



యువతకు ప్రతీ ఏడాది ఉద్యోగాలు ఇస్తాననిచెప్పి సిఎంజగన్ మోసంచేసారని, ఉద్యోగులను దగాచేసారని విమర్శించారు. వైసిపిపాలనలో ఏఒక్క వర్గం సంతోషంగా లేరన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీకార్యకర్త నిమ్మ నాగేశ్వర్రావుకు నేతలు రూ.5వేలు ఆర్థికసాయంచేసి ఆదుకున్నారు. కార్యక్రమంలో ఐటిడిపి మండల కార్యదర్శి కురుజు శ్రీనుబాబు, టిడిపినేత జగిలె వెంకటరమణ, రమణ, గునపర్తిరాజుబాబు, రొంగలిగోవిందు,రెడ్డినాని, తదితరులు పాల్గొన్నారు.

## వేటూరికి గీతాభిషేకం

జగదాంబ, జనవరి 29, ప్రభాతవార్త



తెలుగుభాష ఉన్నంతవరకు వేటూరి పాటలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని విజయనిర్మాణ్‌సంస్థల అధినేత డాక్టర్ ఎ.విజయ్‌కుమార్ కొనియాడారు.ఆత్రేయ స్మారక కళాపీఠం వ్యవస్థాపకుడు గంటిమురళీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సినీ గేయరచయిత వేటూరి సుందరరామ్మూర్తి 88వ జయంతిని పురస్కరించుకుని ఆయన చేతినుండి జాలువారిని పాటలతో సినీ సంగీత విభావరిని నిర్వహించారు.. ఈ సందర్భంగా సినీ సంగీత దర్శకులు పాలగుమ్మి రాజగోపాల్ మాట్లాడుతూ సినీ కళామతల్లి నుంట సింధూరం వేటూరి అని, అలనాటి వాగ్గేయకారులు త్యాగయ్య, అన్నమయ్య భక్త రామదాసుల ఏక అవతారమే వేటూరి అని కీర్తించారు. ఈ సందర్భంగా ఝుమ్మంది నాదం పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని సంగీత లోకంలో విహరింపచేసింది.రాజేంద్రప్రసాద్, జోత్స్న పాడిన రాగాల మేళవింప, రమేష్‌పట్నాయక్‌శృతి పాడిన వేళా గోపెమ్మల్లా, ఎంవిఆర్ నాగేశ్వరరావు, సూర్యకుమారి పాడిన మనసులోని కోరిక, తదితరులు ఆలపించిన సినీ గీతాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు కొణతాలరాజు,ఫణిస్వామి, సన్‌మూర్తి, చెన్నాతిరుమలరావు, ఎస్ఎష్ఎన్‌రాజు, టి.రాధారాణి తదితరులు పాల్గొన వేటూరి సినీ ప్రపంచానికి చేసిన సేవలను కొనియాడారు.

## ఎంపీ సత్యవతమ్మ కుమారుడు యశ్వంత్ స్రవంతి దంపతులను ఆశీర్వదించిన టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ విష్ణుమూర్తి నివాసంలో నూతన వధూవరులు డాక్టర్ యశ్వంత్ డాక్టర్ స్రవంతి దంపతులని ఆశీర్వదించిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, విశాఖ, అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి వై వి సుబ్బారెడ్డి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్లరమేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాహితీ సభ నిర్వహణ

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



డా.వివిఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు విభాగం ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు అద్యక్షతన ఆత్మీయ సమాగతం పేరుతో సాహితీ సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ హాస్యరచయిత్రి పొత్తూరి విజయలక్ష్మీ విచ్చేసారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు మాట్లాడుతూ విద్యార్థులలో సాహిత్య పఠనాశక్తి పెంపొందాలని విద్యార్థులు పుస్తక పఠన ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు తెలుగు విభాగాధిపతి డా ఆర్ కుసుమకుమారి, పొత్తూరి విజయ లక్ష్మి రచనలను పరిచయం చేశారు. అనంతరం ముఖ్యఅతిధిగా విజయలక్ష్మీ మాట్లాడుతూ జీవితంలో హాస్యం యొక్క ప్రాముఖ్యతను, సాహిత్యం ప్రాముఖ్యతను వివరించారు. మానవసికానందేమే కాక ఆరోగ్యానికి కూడా మంచిదని అందువలనే తను నవలారచనలో గాని కథారచనలలో గాని హాస్యానికి పెద్దపీట వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్యామ్యూల్, డా.ఎన్ శారద, డా.డి ప్రవీణ, ఈశ్వరరావు, పిఆర్ వాణి, ఉమామహేశ్వరరావు, డా.జయ, తదితరులు పాల్గొన్నారు.

## గురుశిష్యుల సంబంధం ఎంతో పవిత్రమైనది

### వేడుకగా 'గురువందన-చాత్రాబినందన్'

జగదాంబ, జనవరి 29, ప్రభాతవార్త



భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో ద్వారకానగర్ శ్రీకృష్ణవిద్యా మందిర్ వేదికగా నిర్వహించిన 'గురువందన-ఛాత్రాబినందన్' పేరిట నిర్వహించిన కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ విశ్రాంత ఆచార్యులు పిఎస్ అవధాని హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ సృష్టిలో గురుశిష్యుల సంబంధానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. స్వచ్ఛంద సంస్థలతో సామాజికసేవలతోపాటు ప్రగతికూడా సాధ్యపడుతుందని తెలిపారు.భారత్ వికాస్‌పరిషత్ విశాఖపట్నం శాఖ ద్వారా దేశభక్తితో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలనుప్రశంసించి నిర్వాహకులను అభినందించారు. వీరితోపాటు అతిధులుగా విచ్చేసిన రమేష్ చంద్‌జైన్, వంకాయల సన్యాసిరాజు, ఎం.వి.వి.సత్యనారాయణలు పాల్గొని ప్రసంగించారు. గురువందనం చాత్రాభినందన్ పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులుగా శ్రీకృష్ణ విద్యామందిర్ ఉపాధ్యాయుని ఎస్‌ఎల్‌ఎన్ సౌజన్య, జివిఎంసి ఉపాధ్యాయులు జి.వెంకటరమణ, వాగ్దేవి స్కూల్ ఉపాధ్యాయులు ఎస్.వెంకటరమణలను ఘనంగా దుశ్శాలువ, ప్రశంసాపత్రం జ్ఞాపికలతో సత్కరించారు. వీరితోపాటు ఉత్తమ విద్యార్థులుగా శ్రీకృష్ణవిదాయమందిర్ విద్యార్థి ఎం.అశ్రితవర్మ,జివిఎంసి విద్యార్థి హేమచంద్ర సాయిలను దుశ్శాలువా, ప్రశంసాపత్రం జ్ఞాపికలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో బివిపి విశాఖపట్నంశాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం కన్వీనర్ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సంస్థ సంయుక్త కార్యదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జివిస్వీ మాణిక్యాలరావు, ప్రతినిధులు సిహెచ్‌వి సత్యనారాయణ, పి.రవికుమార్,కొణతాలరాజు, వి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సత్కారగ్రహీతలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి మండల కమిటీకి ఏడాది పూర్తయ్యింది

### మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి సమక్షంలో నేతల సంబరాలు



కొయ్యూరు, జనవరి 29, ప్రభాతవార్త

టిడిపి మండలకమిటీ నియామకం జరిగి ఏడాది పూర్తయిన సంధర్భంగా ఆదివారం మండలటిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి బంటులక్ష్మణ్ ఆధ్వర్యంలో మండలంలోని బాలారంలో నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ముఖ్యఅతిధిగా పాల్గొని కేక్‌కట్ చేసారు. ఈ సంధర్భంగా మండలకమిటీ అధ్యక్ష,కార్యదర్శులు, సభ్యులు మాట్లాడుతూ-పార్టీలో పదవులు చేపట్టిన ఏడాదికాలంగా పార్టీఅధిష్టానం ఆదేశించిన ఆత్మగౌరవం, బాదుడేబాదుడు, ఇదేమిఖర్మ వంటి కార్యక్రమాలను మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇకపై కూడా ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా పార్టీబలోపేతమే లక్ష్యంగా విజయవంతంగా కొనసాగిస్తామన్నారు. అటుపై టిడిపినేత నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరితో కలిసి స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీఅధ్యక్షులు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, ఉపాధ్యక్షులు ఉల్లివెంకటేశ్వర్లు, రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శి కొర్రురామమూర్తి, మండలమహిళా అధ్యక్షురాలు బోనంగిసత్యవతి, నేతలు కోడావెంకటసురేష్, జగదీష్. ఏలూరిరత్నం, కురుజుశ్రీనుబాబు, పొటుకూరి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం ట్రాఫిక్ సమస్య తీర్చడంలో పోలీసుల విఫలం

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

అనకాపల్లి రూరల్ పరిధిలో రాజుపాలెం గ్రామంలో సూర్యనారాయణస్వామి రథసప్తమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం పరస సందర్భంగా ఐదు గ్రామాల ప్రజల బంధువులు రాక సందర్భంగా జనసందోహం ఎక్కువగా ఉంది.పోలీసు స్బింది కిలోమీటర్ ముందు వాహనదారులను అడ్డుకోవడం వల్ల పండగకు వచ్చే ప్రజలు పిల్లాపాపలతో నాన్న ఇబ్బందులు పడ్డారు.పండగక ముందే పోలీస్ వ్యవస్థ ట్రాఫిక్ సమస్యపై గ్రామస్థలతో చర్చించి తగిన చర్యలు చేపడితే బాగుండునని, హైవే నుండి గ్రామానికి ఒకే రోడ్డు వెడల్పు ఎక్కువగా లేకపోవడం ఎక్కడ విద్యుత్తు లేకపోవడం, ఎక్కడ విద్యుత్ ఏరాప్రటు చేయడంలో గాని వాహనదారులకు రోడ్డువెడల్పుచేయడంలో గాని అన్ని శాఖల సమన్వయ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేదు, కనుక ప్రశాంతంగా పండగల జరిగాయని పోలీసులు ఉన్నతాధికారులకు నివేదిక అందచేసారు. ప్రనమాదం జరిగి ఉంటే ప్రత్యేక మార్గాలు లేకపోవడం దాని పరిణామం ఊహించలేము. పండుగలు జరిగేటప్పుడు పోలీసువ్యవస్థ ఎంతో చాకచక్యంగా ముందుగానే ప్రత్యేక మార్గాలను ప్రజలకు వివరించాల్సిన భాధ్యత ఉంది రూరల్, అర్బన్ ఉన్నతాధికారులు పట్టించుకోలేదని ప్రజా సంఘాలు ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. జిల్లా అయిన అనకాపల్లి పండుగలపై ముందుగానే ప్రజలకు ప్రత్యేక మార్గాలుచూపిస్తూ ఒక మ్యాప్‌ను పత్రికా ప్రతినిధులకు, సోషల్ వేదికగా రిలీజ్ చేసి ఉంటే బాగుండేదని పలువురు వాపోతున్నారు. ఎప్పటికైనా క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ పర్యటించి ట్రాఫిక్ సమస్యపై పండుల సమయంలో తీసుకోవాల్సి జా గ్రత్తలపై సూచనచేస్తే బాగుంటుందని ప్రజా సంఘాలు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### పత్రికా ప్రకటన

అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం డివిజన్, నక్కపల్లి మండలం, నల్లమట్టిపాలెం గ్రామములో సర్వే నెం.151/2 విస్తీర్ణం య.8.33 సెంట్లుకి సంబంధించి వరహ ఆక్వా పార్క్స్ మేనేజింగ్ పార్టనర్ మల్ల అప్పలనాయుడు గారు సదరు భూమి 22-a రిజిస్టర్ నందు ప్రభుత్వ భూమిగా నమోదైనందున, సదరు భూమిని 22-a రిజిస్టర్ నుండి తొలగించవలసినదిగా మీసేవ నందు దరఖాస్తుచేసినారు. కావున సదరు భూమికి సంబంధించి 22-a రిజిస్టర్ నుండి తొలగించుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నట్టయితే ఈ రోజు నుండి అనగా 30.01.2023 నుండి 10 రోజుల లోపు నక్కపల్లి తహసిల్దారు వారి కార్యాలయమునందు మీ యొక్క అభ్యంతరములు లికిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

ఇట్లు

తహసీల్దారు (ఎఫ్ఎసి)
నక్కపల్లి మండలం
అనకాపల్లి జిల్లా

## కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక వనభోజన కార్యక్రమం



మాధవధార, జనవరి 29 ప్రభాతవార్త

విశాఖ జిల్లా కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక వనభోజన కార్యక్రమం ఆదివారం మాధవధార తోటల్లో నిర్వాహకురాలు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలింగ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఉదయ గోదావరి జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలతో పాటు అనేక రాష్ట్రాల్లో కలింగ అసోసియేషన్లు ఉన్నాయని ఆయా ప్రాంతాల్లో ఉన్న కళింగులు సమస్యలను అసోసియేషన్ తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కలింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పేడాడ రమణకుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి చైర్మన్ మూల వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్, శ్రీకాకుళం జడ్పీ చైర్మన్ పిరియా విజయ, చౌదరి బాబ్జి, 50వ వార్డ్ కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి నంబాల ఈశ్వరరావు, సనపల శ్రీకాంత్, పేడాడ నరసింగరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు పైడి శ్రీనివాసరావు, సనపల రవీంద్ర భరత్, కళ హాస్పిటల్ ఎండి డాక్టర్ పైడి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవధారులో గల శ్రీ మాధవ యువజన సమాజం మాజీ అధ్యక్షులు ఘనంగా సత్కరించారు.

## పోర్టుల ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

మాధవధార, జనవరి 29 ప్రభాతవార్త



భారతదేశంలో ఉన్న అతి పెద్ద ప్రభుత్వ పరిశ్రమలైన పోర్టులను ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని పోర్టు పింఛన్ దారులందరూ అడ్డుకోవాలని విశాఖపట్నం పోర్ట్ మాజీ ట్రస్ట్ బిసిహెచ్ మసేను తెలియజేశారు. హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ వనభోజన కార్యక్రమం మాధవధార తోటల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసిహెచ్ మసేను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పరిశ్రమలన్నీ గుజరాత్ కార్పొరేట్ సంస్థలకు మోడీ తెగ నమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రపంచంలో చమురుదారులన్నీ తగ్గుతూ వస్తుంటే మనదేశంలో మాత్రం పెరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా పింఛన్‌దారులందరికీ ఆసుపత్రి సౌకర్యాలు ప్రైవేట్ పరం చేస్తున్నారని అన్నారు. మోడీ ఎన్నికల్లో నిరుద్యోగులకు రెండు కోట్లకు పైగా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పారని అన్నారు. కానీ దేశంలో నిరుద్యోగం బాగా పెరుగుతుందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రానున్న రోజుల్లో పింఛను వచ్చే అవకాశం తగ్గుతుందని పింఛన్ దారులంతా ఒకే తాటిపై ఉండి ధర్నాలు చేపడితేనే సాధించుకోగలమని చెప్పారు. ఈ సందర్భంగా హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ సనపల బంగారు రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు, ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ రావు, అడ్వైజర్ అన్నెపు నారాయణరావు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ దినపత్రిక దినోత్సవం



చోడవరం, జనవరి 29 ప్రభాతవార్త

స్థానిక ఆడమ్స్ స్కూల్ యందు జాతీయ దినపత్రిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడమ్స్ స్కూల్ కరస్పాండెంట్ బద్రి మహంతి పాల్గున్, ఆహ్వానం మేరకు వివిధ పత్రికలకు సంబంధించిన చోడవరం జర్నలిస్ట్ ఫోరం సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాల్గున్ మాట్లాడుతూ 1779వ సంవత్సరంలో ఐరిష్ దేశస్థుడైన జేమ్స్ ఆగస్టు హికిన్స్ అనే ఆంగ్లేయుడు ద్వారా హికిన్స్ బెంగాల్ గెజిట్ అనే దినపత్రిక మొట్టమొదటిసారిగా బెంగాలు రాష్ట్రం నుండి జనవరి 29వ తారీకు 1779న వెలువడిందని తెలియజేశారు. కనుక ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ దినపత్రిక దినోత్సవం జరుపుకుంటున్నారని తెలియజేశారు. దినపత్రికలు ప్రతి పౌరుడు రోజూ చదవవలసిందిగా పేర్కొంటూ, విద్యార్థులకు చాలా ఉపయోగకరమని తెలియజేశారు. దినపత్రికలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధులుగా ఉంటారని, వీరి వృత్తి కత్తి మీద సాము వంటిదని తెలియజేశారు. విలేకరులకు అటు పాలకుల నుండి ప్రభుత్వం నుండి క్రిమినల్ నుండి బ్యూరోక్రాట్స్ నుండి రిస్క్ ఉంటుందని తెలియజేశారు. అయినా వాటిని అధిగమించి జర్నలిస్టులు దినపత్రికలలో వారు ఏదైతే తెలియజేయాలి అనుకున్నారో ఆ విషయాన్ని నిక్కచ్చిగా ప్రజలకు అందేటట్లు సమాచారాన్ని చేరవేస్తారని అందుకు విలేకరులు విజ్ఞానంతో పాటు పరిసరాల మీద అవగాహన, రాజకీయాల మీద వివిధ రంగాల్లో నిష్ణాతులై ఉంటారని తెలియజేశారు. వీరు ప్రజాస్వామ్యాన్ని రక్షించుటకు రాజ్యాంగాన్ని పరిరక్షించుటకు కంకణం కట్టుకుంటారని తెలియజేశారు. తదనంతరం విలేకరులకు ఆటల పోటీలు పెట్టారు. గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడమ్స్ స్కూలు డైరెక్టర్ బద్రిమహంతి వెంకట్రావు, ప్రధానోపాధ్యాయులు వివి సుబ్బారావు పాల్గొన్నారు.

## రేపు యూకె అడ్మిస్సిన్స్ డే ఎడ్యుకేషన్ ఫెయిర్

పీఎం పాలెం, జనవరి 29 ప్రభాతవార్త



విదేశీ విద్యను అభ్యసించాలి అనుకునే వారికి యూనివర్సిటీస్ సంస్థ వాళ్ళు అవకాశం కల్పిస్తున్నారని దీనికి సంబంధించి యూకె అడ్మిషన్స్ డే ఎడ్యుకేషన్ ఫెయిర్ మంగళవారం నిర్వహిస్తామని వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్ము రాజు తెలిపారు. ఆదివారం ద్వారకా నగర్‌లోని యూనివెక్స్‌పర్ట్స్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11గం.ల నుండి ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రారంభం అవుతుందన్నారు. ఈ ఫెయిర్‌లో 30కి పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ ఫెయిర్‌కి హాజరు కావడం ద్వారా అప్లికేషన్ ప్రాసెస్ వీసా సర్వీస్ స్కాలర్‌షిప్ ఎంపికలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఐఈఎల్‌టిఎస్ లేకుండా వెళ్ళవచ్చని 5 లక్షల వరకు స్కాలర్ షిప్ పొందే అవకాశం ఉందని విద్యార్థులు పూర్తి చేసిన చదువు పని అనుభవాల ప్రకారం ఇన్‌స్టాంట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందుతారన్నారు. ఈ ఫెయిర్‌కి హాజరు అయ్యే విద్యార్థులు నేరుగా విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మాట్లాడవచ్చు అన్నారు. ఈ సమావేశంలో బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ రావాద నాయుడు శరణ్ సైదా రేఖ పాల్గొన్నారు.

## సమాజ సేవలో క్రేన్ ఆపరేటరు...





నక్కపల్లి, జనవరి 29 ప్రభాతవార్త

క్రేన్ ఆపరేటర్ల సంఘం ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఉన్న అనాధలకి అభాగ్యులకి రిపబ్లిక్ డేని పురస్కరించుకొని, ఉత్తరాంధ్ర క్రేన్ ఆపరేటర్స్ కార్మిక సంక్షేమ సంఘం అండగా నిలుస్తుంది. జాతీయ రహదారిపై ఎక్కడ అభాగ్యులు కనిపించిన వారికి నిత్యం అవసరమైన సరుకులతో పాటు భోజన వసతులు కల్పిస్తున్నారు. సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఓనర్స్ ఆర్థిక ప్రోత్సాహంతో పెద్ద ఎత్తున సుమారుగా 300 మందికి అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ సమాజంలో ఎందరికో స్ఫూర్తిని నింపాలని కార్యవర్గ సభ్యులందరూ ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో ఈ కార్మిక సంక్షేమం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వచించాలని, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.







**మండలంలోని చిన్న దొడ్డిగళ్ళులో సూక్ష్మ కళాకారులు గెట్టం వెంకటేష్ తయారు చేసిన వివిధ రూపాలను తన ఆర్ట్ గ్యాలరీలో క్షేణ్ణంగా వీక్షించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి ఉన్న దృశ్యాలు. (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## జీవితంలో అనుకున్న లక్ష్యానికి చేరుకోవడమే లక్ష్యం కావాలి

### పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు



ఎస్.రాయవరం, జనవరి29 (ప్రభాతవార్త)

ప్రతి విద్యార్థి జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే కష్టపడి చదివినప్పుడే సాధించగలుగుతామని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం అడ్డురోడ్డులోని ఉన్న ప్రజ్ఞ జూనియర్ కాలేజీ, ఎస్‌విఎస్ డిగ్రీ కాలేజ్ ఫేర్ వెల్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ఉద్యోగంలో కంటే రాజకీయ జీవితంలోనే ప్రజా సేవచేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. తాను రాజకీయాల్లోకి రావడానికి దివంగతనేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలే కారణమన్నారు. వారి ప్రోద్భలంతోనే రాజకీయరంగ ప్రవేశం చేశానన్నారు. రాజకీయంలోకి వచ్చాక నా కుటుంబం కంటే ప్రజలే తన కుటుంబమని అభిప్రాయపడ్డారు. మూడుసార్లు గెలిచినా మంత్రి పదవి రాలేదని నిరాశ పడలేదని, అవకాశాలు అందరికీ అంత తొందరగా రావన్నారు. ఉన్న అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాయకులుగా ఎదగాలంటే ధనం ముఖ్యం కాదని, పేదలకు మంచి చేసే లక్షణాలుండాలన్నారు. రాజకీయం మంచిదే కాని నాయకులు మంచివారుగా ఉండడంలేదన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నమ్మి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. జాతీయస్థాయి స్వామి వివేకానంద, రాష్ట్ర స్థాయి నాయకుల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితోపాటు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సిపిఎం నాయకుడు బివి రాఘవులు వారు ఇష్టమైన నాయకులన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ శీలామంతుల వీరభద్రరావు, కళాశాల చైర్మన్ ఆదిత్య దంపతులు, ప్రిన్సిపాల్ రాపర్తి రాము, సహచర లెక్చరర్లు, వైకాపా నాయకులు మామిడి చంటి, శ్రీపతి రాజు, పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, అద్దేపల్లి నాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రామ సేవ



నక్కపల్లి, జనవరి 29 ప్రభాతవార్త

సత్య సాయి భజన మండలి (నక్కపల్లి) ఆధ్వర్యంలో మండలంలోని పెద దొడ్డిగళ్ళు శివారు సీతంపాలెంలో గ్రామ సేవ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో చిన్నారులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సత్య సాయి భజన మండలి కన్వీనర్ కక్కిరాల సురేష్, కొత్త భగవాన్, విశ్వేశ్వరరావు, నవర నూకరాజు శర్మ, కొత్త రాము, గౌర్నాయుడు, అప్పల నాయుడు, కృష్ణలు ఉన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతను కలిసిన తోట నగేష్

### డాక్టర్ చంద్రశేఖర్‌కు సత్కారం



నక్కపల్లి, జనవరి 29 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీకి ఎంపిక చేసిన కాకినాడ జిల్లా సంక్రాంతి ఫౌండేషన్ కిరణ్ కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ చంద్రశేఖర్‌ను బీజేపీ రాష్ట్ర నేత, మాజీ విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తోటనగేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడలో ఉన్న డాక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని, సేవకు తగ్గ ప్రతిఫలం దక్కిందని తోట నగేష్ అంటూ ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో పేద ప్రజలకు మరింతగా సేవలందించే విధంగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

## విస్తృతంగా వాహనాలను ముమ్మర తనిఖీలు

చింతపల్లి జనవరి 28ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ ఏజెన్సీలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ కూడలి వద్ద ఏఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు సీఐ రమేష్ పర్యవేక్షణలో ఎస్సై అరుణ్ కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే ప్రయాణీకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, బండికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు ఉండాలని ప్రయాణీకులకు సూచించారు. అదేవిధంగా గ్రామాలలో ఆసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకొంటామన్నారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. కొత్త వ్యక్తుల సమాచారాన్ని తమకు తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మారుమూల గ్రామాలలో గంజాయి, నాటు సారా వంటి వాటిని నిషేధానికి గ్రామస్తులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే ప్రయాణీకుల నుంచి ఆధార్ కార్డుతో పాటు వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను పరిశీలించి, వివరాలు నమోదు చేసుకొని విడిచి పెడుతున్నారు.

## కాఫీ రైతులకు ప్రోత్సాక నిధుల బకాయిలను వెంటనే చెల్లించాలి

చింతపల్లి జనవరి 29ప్రభాతవార్త



మండలంలోని గిరిజన కాఫీ రైతులకు ప్రోత్సాహక నిధుల బకాయిలను వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. చింతపల్లి, చౌడుపల్లి పంచాయితీ కేంద్రాల్లో గిరిజన కాఫీ రైతులతో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులకు వివిధ దశల్లో చేపట్టిన పనులకు సంబంధించి ప్రోత్సాక నిధులు మూడేళ్లుగా ప్రభుత్వం చెల్లించలేదని ఆయన ఆరోపించారు. దీంతో ఏజెన్సీ వ్యాప్తంగా రూ.72 కోట్లుకు బకాయిలు పేరుకుపోయాయన్నారు. ఐటిడిఏ పిఓ నిర్లక్ష్యం వలననే గిరి రైతులకు ప్రోత్సాహక నిధులు అందలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అందవలసిన బకాయి సొమ్ము చెల్లించాలని లేనిపక్షంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో కాఫీ రైతులతో ఆందోళన చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన కాఫీ రైతులు ఎం.సామలింగం, బోడయ్య, కె.మోహన్‌రావు, వంతల బిస్ నాథ్, బిస్నాద్, కెమత్తు రాజు, త్రినాథ్, చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం

### అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించిన ఆలయ కమిటీ చైర్‌పర్సన్, పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి -అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే -అమ్మవారి చీరలకు వేలం



పాడేరు, జనవరి29,ప్రభాతవార్త

గిరిజనుల ఆరాధ్య దైవం, ఉత్తరాంధ్ర ఇల వేల్పు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఆదివారం ఉదయం నుంచి అంగరంగవైభవంగా ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్‌పర్సన్, పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమ సమర్పించి తీర్థ మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అందించే అన్నదాన వంట పనులను పరిశీలించారు. అన్నప్రసాదాలు అందించి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను వేలం కార్యక్రమాన్ని భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజనుల ఇలవేల్పు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయని ఉదయం నుంచి భక్తులు రావడం ప్రారంభమైందని చెప్పారు. ఆ అమ్మవారి ఆశీస్సులు గిరిజనులు అందరిపైనా ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగరావు, శ్రీ మోదకొండ అమ్మవారి ఆలయ కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఎంపీపీ కుమారి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రమణమూర్తి, పిన్నపాత్రుడు, నాగేంద్ర, రాము, శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.





**విశాఖ జిల్లా పరిషత్‌లో ఆదివారం జరిగిన ఎంపీ పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన సత్తిబాబు, దెందుకూరి సీతారామరాజులను సత్కరిస్తున్న సాటి ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు ఉన్న దృశ్యం (విశాఖపట్నం, ప్రభాతవార్త)**

## యువగళం రాష్ట్ర యువతకు, ప్రజలకు భరోసా: మాజీ మంత్రి కిడారి



పాడేరు, జనవరి29,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం పార్టీ తరుపున ఇచ్చే భరోసా అని, అది రాష్ట్ర ప్రజల బ్రతుకులకు బంగారు బాట అని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. నేటి జగన్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న అనాలోచిత నిర్ణయాలవల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తమ ఇళ్లల్లో ఆర్థిక పరిస్థితి బాగులేక గంజాయి, సారా మొదలైన మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని రాష్ట్రం ప్రజల క్షేమం గాని యువతకు భరోసా గాని ఈ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో కనుచూపుమేర కనిపించడం లేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రజల బ్రతుకులు బాగుచేయక పోగా ప్రజల బ్రతుకులతో వ్యాపారం చేసుకొని కోట్లకు పడగలేస్తున్నారని రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితి అద:పాతాలానికి చేరుకుందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం ఖాయమని యువత, రాష్ట్రం ప్రజలకు రానున్నవి మంచిరోజులేనని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## రాజీవ్ క్రీడా మైదానం వేదికగా రెండో రోజు హాకీ టోర్నీ

### నేడు ఫైనల్ మ్యాచ్‌లకి పోటీ పడనున్న టీమ్‌లు



యలమంచిలి, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణ రాజీవ్ క్రీడా మైదానం వేదికగా శనివారం ప్రారంభమైన 13వ అంతర్ జిల్లాల ఉమెన్ హాకీ టోర్నమెంట్ ఆదివారం రెండో రోజు కూడా ఉత్కంఠ భరితంగా సాగింది. లీగ్ కమ్ నాటౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ పోటీలలో యలమంచిలిలో జరుగుతున్న హాకీ ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఉమెన్ రాష్ట్ర పోటీల రెండవరోజు జరిగిన మ్యాచ్‌లలో ఆతిధ్య టీం హాకీ అనకాపల్లి జట్టు లీగ్ మాచెస్ పోటీలలో కడప జట్టుపై గెలిచి సెమీ ఫైనల్స్‌కి అర్హత పొందింది. అలాగే కాకినాడ, విశాఖపట్నం, అనంతపురం జట్లు లీగ్ మ్యాచెస్ గెలిచి సెమీ ఫైనల్స్ అర్హత పొందినట్టు అనకాపల్లి జిల్లా జట్టు కో-ఆర్డినేటర్ కొఠారు నరేష్ తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జరుగుతున్న మ్యాచ్‌లలో ఉత్తమ ప్రతిభ చూపే బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది మాచెస్ పురస్కారంగా మెమెంటో బ్యాక్ ప్యాక్ బాగ్స్‌ను అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ ఆడారి వీరునాయుడు, అతని మిత్రులు 1993-96 డిగ్రీ బ్యాచ్ కొణతాల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆధ్వర్యంలో స్పాన్సర్ చేశారని తెలిపారు.

## గిరిజన గ్రామాలలో విత్తనాల పండుగలు ప్రారంభం



గూడెంకొత్తవీధి జనవరి 29 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో ఆదివాసీ గిరిజన ప్రాంతాలలో విత్తనాల పండుగ ప్రారంభం అయింది. ఈ సందర్భంగా అనేక గ్రామాలలో విత్తనాల పండుగ జరుపుకుంటారు. ఈ విత్తనాలు పండుగలో భాగంగా ఆదివాసి గిరిజన గ్రామాలలో తమ పూర్వీకులు ఆచరిస్తున్న సిద్ధాంతాలను పాటిస్తుంటారు. ఈ సందర్భంగా రంపులు వీధి తీయమామిడి గ్రామంలో విత్తనాలు పండుగ జరుపు కోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సాంప్రదాయం ప్రకారంగా థింసా, కోలాట నృత్యాలతో అందర్నీ ఆహ్లాదపరచి చాలా సంతోషకరమైన అనుభూతిని నిచ్చిందని మండల వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్ అన్నారు. ఈ థింసా నృత్యం గిరిజన గ్రామాల్లో సాంప్రదాయంగా ఆచరిస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం, పెదవలస గ్రామ పంచాయితీ పరిధిలో రంపులు గ్రామంలో స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ, గ్రామస్తులు ఆహ్వానం మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులను, గ్రామ పంచాయితీ నాయకులను, మండల వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, పెదవలస పంచాయితీ సచివాలయం కన్వీనర్ ఎల్.రమేష్, వార్డు సభ్యులు దేశెట్టి, రాంబాబు, దొరబాబు (దొర, పండు), స్నేహితుడు శ్రేయోభిలాషి, అప్పుడు పెదవలస గ్రామ పంచాయితీ ప్రత్యేక పరిశీలకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అన్నయ్య నాని, కంకిపాట్టి శరభన్నపడాల్, మాజీ సర్పంచులు ఎం.రాంబాబు, భాస్కర్, గ్రామ పెద్దలు, పెదవలస వర్తక సంఘం నాయకులను మహమ్మద్, శ్రీను, వాలంటీర్స్‌ని ఈ విత్తనాల పండుగకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మాడుగుల జనవరి 29 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలం మేడిచర్లలో ఆదివారం శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామాల భక్తులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దానిలో భాగంగా మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పైలాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆదిరెడ్డి మహేష్,ఆదిరెడ్డి వెంకట్రావు, బొడ్డు వెంకట్రావు, బొడ్డు కృష్ణారావు, నరసింహమూర్తి, వేచలపు చినబాబు, సూర్రెడ్డి బాబూరావు, ఏ.కోడూరు మాజీ సర్పంచ్ లెక్కల మల్లేష్, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సృజన వాణి గ్రాండ్ టెస్ట్‌కు అపూర్వ స్పందన



మాడుగుల జనవరి 29 ప్రభాతవార్త

సృజనవాణి స్వచ్ఛంద సంస్థ, స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) మాక్ గ్రాండ్ టెస్ట్ అపూర్వ స్పందన లభించింది. సుమారు 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభ పాఠవాలను చాటిచెప్పారు. ఈ మాక్ గ్రాండ్ టెస్ట్ వ్రాసిన తరువాత విద్యార్థులకు వచ్చే వారం నిమ్స్ ఓఎంఆర్ షీట్ ఎలా ఫిల్ చేయాలి, ఎలా బబుల్ చేయాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. పరీక్ష మూడు గంటల్లో ఎలా వ్రాయాలి, ఏ విభాగాలకు ఎంత టైం కేటాయించాలి, ఎన్ఎంఎంఎస్ యొక్క ప్రాముఖ్యత, ఎంపిక అయిన విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎలా రెన్యువల్ చేసుకోవాలి వంటి వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. టాప్ పది మంది విద్యార్థులకు సృజనవాణి పాలకవర్గ సభ్యులు ఐ.సురేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సృజనవాణి సభ్యులు ఐ.సురేష్, గ్యాని, జాన్సీ, లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాత్రలకు వెళ్లిన మేలుకొలుపు భక్తులు

మాడుగుల జనవరి 29 ప్రభాతవార్త



ప్రతి ఆడ డిసెంబరు 15 నుంచి ఈ ఏడాది జనవరి 15 వరకు జరిగిన ధనుర్మాసంలో నిర్వహించిన మేలుకొలుపు కార్యక్రమంలో నిత్యం చురుకుగా పాల్గొన్న భక్తులను ఆదివారం పలువురు దాతలు విశాఖ జిల్లాలో గల పలు యాత్రలకు ప్రత్యేక వాహనంలో పంపించారు. ప్రతిరోజు ఉదయం 5గం.ల నుంచి ఆరున్నర గంటల వరకు శ్రీ సీతారామస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో గ్రామ పుర వీధుల్లో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించేవారు. దీంతో వారందరినీ సింహాచలం పుణ్య క్షేత్ర యాత్రకి, ఋషికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి, అడ్డూరు మజ్జిగరమ్మ తల్లి దర్శనానికి తవ్వ సన్యాసిశెట్టి పర్యవేక్షణలో సుమారు 50 మంది భక్తులు యత్రకు బయలుదేరి వెళ్లారు. ఇందుకుగాను చోడవరం ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ రమణ వాహన సౌకర్యం కల్పించగా, మాడుగుల సహకార సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ వెంకట్రావుతో పాటు పి బలరాం బలిరెడ్డి అప్పలరాజు, భారత నిర్మాణాసంస్థ తదితరులు సహకారం అందించారు. ఈ యాత్రకి బి.అప్పలరాజు, సాధన శ్రీను, టి కొండజీ, వై లక్ష్మి, జి.దేవి ఆధ్వర్యం వహించారు.

## బహుజన రాజ్యాధికార బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ

నర్సీపట్నం జనవరి 29 ప్రభాతవార్త

ఈ నెల 30న నర్సీపట్నం సిబిఎం కాంపౌండ్ వద్ద జరుగు బహుజన రాజ్యాధికార బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఎస్పీ అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు కోరారు. ఆదివారం ఈ బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నర్సీపట్నం, పరిసర ప్రాంతాల్లో ఉన్న బహుజనులైన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అందరూ ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మండల అధ్యక్షులు రాజు, మౌళి, సూర్య, సూరిబాబు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలకు ప్రోత్సాహాన్నివ్వడానికి పలు సమస్యలపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామ్‌కు చాంబర్ ఆఫ్ కామర్స్ వినతి

7వపేజీ తరువాయి

రాజకీయాలను ప్రోత్సహిస్తు, తక్కువ సమస్మతి ఖర్చులు, ఎగుమతులు పెండం, పొదుపు వ్యాపారంచేయడం ఖర్చు తగ్గించడం రాబోయే బడ్జెట్, మా ఎనామిక్ ఫోరమ్ నుండి వ్యాఖ్యల కోసం కొన్ని సూచనలతో ఫారెక్స్ గ్లోబల్ అనిశ్చితులు, గట్టిఆర్థిక పరిస్థితులను సాధ్యమైన ప్రపంచ మాంద్యం, కోవిడ్ తర్వాత పెరిగిన ఖర్చులు మన పరిశ్రమకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి తక్షణ శ్రద్ధ అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఒక విజ్ఞప్తి చేశారు. జిఎస్టీటికి జరిమానా రేటు 12 శాతం ఉండాలని, ప్రస్తుతం, జిఎస్టీ ఆలస్యంగా చెల్లింపులకు సంవత్సరానికి 18-24 శాతం వడ్డీ వర్తిస్తుంది. జిఎస్టీరిఫండ్ విషయంలో ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీరేటు మాత్రమే 6శాతం అందువల్ల వ్యాపార సౌలభ్యంకోసం, జిఎస్టీకి జరిమానా రేట్లు తప్పనిసరిగా ఉండాలని ఎపి ఛాంబర్‌ఆఫ్ కామర్స్ నుండి అభ్యర్థిస్తున్నామని తెలిపారు. ఐటి శాఖకు అనుగుణంగా 12 శాతానికి తగ్గింపు ఉండాలని, జిఎస్టీటీ చెల్లింపు రసీదుపై చెల్లించాల్సి ఉంటుందని. ఇన్వాయిస్‌పై చెల్లింపు అందుకోకపోతే జిఎస్టీ చెల్లింపు ఆర్థిక వ్యాపారంలో భారం. ప్రత్యేకించి ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు ఇది జరుగుతందన్నారు. ఇన్వాయిస్‌లు సమర్పించిన రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ రంగ పనులు బిల్లు స్వీకరించబడిందా లేదీ అనేదానితో సంబంధం లేకుండా, వ్యాపారం చెల్లింపును ముగిస్తుంది జిఎస్టీ అని వివరించారు. మీ పరిశీలనకోసం మేము ఈ కింది ప్రతిపాదనలను ఇక్కడ సమర్పిస్తున్నాము. సిజిఎస్టీ నిబంధనలు, 2017లోని రూల్-37లో పేర్కొన్న 180 రోజుల సమయం కస్టమర్ బిల్‌మొత్తాన్ని చెల్లించడానికి వీలు కల్పించే విధంగా 30 రోజులకు తగ్గించబడింది 30 రోజుల్లోనేనని తెలిపారు. రెండో అంశంగా వ్యాపారాలు మరింత శ్రమతో కూడినసేవా పరిశ్రమకు సంబంధించి,రివర్స్ చార్ట్ మెకానిజం వంటి పద్ధతిని ప్రభుత్వం తీసకురావాలని (ఆర్సీఎం), వినియోగదారులు జిఎస్టీలో కొంత శాతంచెల్లించే టిడిఎస్ నిబంధనలు నేరుగా ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వడం. ఒకే జిఎస్టీ రేటు సమ్మతి భారం తగ్గిస్తుందని ఎంతో సహాయపడుతుందని ఎంఎస్‌ఎంఈలు తమ వ్యాపారాలపై దృష్టి సారించాయని విజ్ఞప్తిచేసారు. ఇది ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. బ్యాంకులు తమ వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా వడ్డీ రేటు తగ్గింపును ఆమోదించలేదని ఆర్బీఐ, ప్రభుత్వ ఆదేశాలు, ఎంఎస్‌ఎంఈలకు రుణ ఖర్చులు అధికంగా ఉంటాయని, ఎంఎస్‌ఎంఈ ఎగుమతి దారులందరికీ ఆటోమేటిక్ ఇన్సూరెన్స్ కవర్, 50శాతం ప్రీమియం చెల్లించాలని శ్రీమతి నిర్మాలా సీతారాంను ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ కోరారు.

ఎగుమతిదారులందరికీ కేంద్రం శిక్షా ప్రయోజనాలు, జరిమానాలు, అరెస్ట్ వారెంట్ నిబంధనలు పునరుద్ధరించాలి, సాధారణ కోసం జాప్యాలు, వ్యాపార పరిస్థితులు నుంచి చెల్లింపులు కాని రసీదులు కారణంగా అకౌంటింగ్ డిఫాల్ట్ రాష్ట్రం అన్ని అదనపు చార్జీలు, జరిమానాలు మినహాయింపు కోసం బలమైన నిబంధన ఉండాలి. అన్ని ఎంఎస్‌ఎంఈ యూనిట్లకు మానవీయంగా పరిగణించబడుతుంది ఇది సరైన మార్గాల ద్వారా ప్రోత్సహించబడాలని, అప్పీలేట్ ప్రక్రియలో వ్యాపార గదులు చేర్చడం యంత్రాంగాలు అది వదలకుండా కేవలం బౌలర్లు, ఏ ఆదేశాలు జారీ చేసినా, స్థానిక సభల సభ్యులు తప్పనిసరిగా సభ్యులుగా ఉండాలి. ఈఎస్ఐ, పీఎఫ్, టిడిఎస్, ఐటి, జీఎస్టీ, కస్టమ్స్ ఎక్సైజ్ అన్ని విభాగాల్లో తుది విచారణ, అప్పీల్ మొదలైనవి.

ప్రభుత్వ టెండర్లు ఇ ప్రోక్యురేషన్ నుంచి ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్లేస్ (జిఇఎం)కు వలస వచ్చాయని, రత్నంలో, రివర్స్ వేలం ఉంది. ధర ఎల్ 1 ధర నుంచి 30 శాతం తక్కువగా ఉంటుంది. ఇది అసాధారణమైనది, తక్కువ ధర వద్ద ప్రజలు నాణ్యతపై రాజీ పడవచ్చు. మరొకటి రత్నం ఇష్యూ మీరు బిడ్ గెలుచుకున్న ఒకసారి మీరు జారీ చేసే ముందు వాటికి ముందస్తు రుసుము చెల్లించాలి. పోవో, మళ్ళీ ఇది ఎంఎస్‌ఎంఈ రంగానికి భారం, అదే బిల్లు టు బిల్ మీద తీసివేయవచ్చు.లేకపోతే పూర్తిగా తొలగించండి. ఈ కామర్స్ దిగ్గజం.. ఈ రెండు సంస్థల మధ్య ఎలాంటి ఒప్పందాలు కుదరలేదన్నారు.

ఐటి పరిమితిలో మినహాయింపు :

వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 6 లక్షలకు పెంచాలి

జీవన వ్యయం, సామాజిక భద్రత

ఉద్యోగాల విస్తరణ, నికర సృష్టి కోసం ఖర్చు చేసే కంపెనీల కోసం, మొత్తం ఇఎస్ఐ, పిఎఫ్ కంపెనీల వాటాను 3 సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు.. ఇదిసామాజిక ఉత్సాహాన్ని పెంచుతుంది. భద్రత కూడానని వివరిస్తు విజ్ఞప్తి చేసారు. ఈఎస్ఐ, పిఎఫ్, చట్టబద్ధమైన చెల్లింపులు (ఎ) ప్రిన్సిపల్ మొత్తం, జరిమానాలు రెండూ ఖర్చుగా అనుమతించబడవు. చట్టబద్ధమైన బకాయిల చెల్లింపు తప్పనిసరి, వ్యాపారం లేకుండా జీవించలేని మార్గం, చట్టబద్ధమైన బకాయిల చెల్లింపు. కొన్ని సందర్భాల్లో, ఆర్థిక ఒత్తిడి, నగదు ప్రవాహం కారణంగా సమస్యలు వ్యాపారాలు వంటి సకాలంలో చెల్లింపులు, చట్టబద్ధమైన బకాయిలు చెల్లించడానికి స్థితిలో లేదు. జిఎస్టీ, పిఎఫ్, ఈఎస్ఐ, టిడిఎస్ మొదలైనవి. ఇలాంటి సందర్భాల్లో జాప్యం జరిగితే జరిమానాలు విధిస్తారు. నగదు ప్రవాహనం మెరుగుపడినప్పుడు, వ్యాపారం సహా చెల్లింపులను చేస్తుంది. విధించిన శిక్షలు ట్రెజరీ ఇన్ ఇలాంటి కేసుల్లో శిక్షలు ఎలా ఉంటాయో, చెప్పలేం ఆదాయపు పన్ను శాఖ ఖర్చులు, ఇది పరిగణనలోకి తీసుకోవచ్చు. ఎందుకంటే 40-1-144, 3వ ఫియోర్, కార్పొరేట్ భవనం, మురళీ జంక్షన్, ఎంజిఆర్ రోడ్, విజయవాడ 520010.

ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ పెడరేషన్ కొనసాగించడానిక ఎదైనా వ్యాపారం కొనసాగించానికి, చట్టబద్ధమైన బకాయిల చెల్లింపు తప్పనిసరి, ఆ సమయంలో బిజినెస్ జరిమానా వడ్డీ లెవీ ద్వారా జరిమానా విధించబడుతుంది. జరిమానాలను ఖర్చుగా పరిగణించదు, పన్ను విధించదగిన ఆదాయానికి ఈ భాగాన్ని జోడించడం వ్యాపారానికి డబుల్ నష్టం. అందుకే మనం దయచేసి మీరు ఖర్చులు వంటి చట్టబద్ధమైన చెల్లింపులు జరిమానాలు పరిగణలోకి అభ్యర్థించవచ్చునని

ఆదాయపు పన్ను

అకౌంట్స్ బుక్ పునఃప్రారంభం

3 సంవత్సరాలు దాటిన పుస్తకాన్ని పునఃప్రారంభించడం రద్దు చేయాలి. పరిమితం సమీక్ష కోసం ఖాతా పుస్తకాలు తిరిగి తెరవడం, పునరావృత పన్నుల పరిమితం ఐటి, జీఎస్టీ, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర అన్ని విభాగాల్లో గరిష్టంగా 3 సంవత్సరాలు ఏదైనా డిపార్ట్‌మెంట్ ఆడిట్, సర్వే మాత్రమే ఈ కాలానికి పరిమితం చేయవచ్చునని, ఇప్పటివరకు 5, 7 సంవత్సరాలు కాదు. ప్రచారం డిజిటల్ లావాదేవీలు డిజిటల్ మోడ్‌లో మాత్రమే బంగారం, మద్యం అమ్మకాలు చేయడం ద్వారా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలి. దేశ వ్యాప్తంగా లేదా నగదులో విక్రయించినట్టయితే వారు ప్రత్యేక నగదు లెవీని 10 శాతం ఆకర్షిస్తారు.

గ్రీన్ ఎనర్జీ

వేగవంతమైన రుణాల ద్వారా గరిష్ట పరిమితికి ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించడం పరిశ్రమ, వాటిని చెల్లించడం లీటరుకు అదనపు దిగుమతి ఖర్చు కంటే ఎక్కువ అవసరమైతే చమురు 5 నుంచి 6 సంవత్సరాల్లో వారి రుణాలను తిరిగి చెల్లించడం, ఫారెక్స్ అవుట్ ప్రవాహాన్ని తగ్గించడం. కొత్త ఆకుపచ్చపై తగ్గిన పన్నుల ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల కోసం గ్రీన్ బ్యాటరీలను ప్రోత్సహించండి

టిక్ 30 శాతం మూలధన వ్యయ సబ్సిడీ, పన్నురాయితీలు, ప్లస్ పెరిగిన తరుగుదల అభ్యర్థన. గాలి, నీటి కాలుష్యం తగ్గించడానికి పరికరాలు కొనుగోలు అన్ని యూనిట్లు

వాహనం, స్క్రాపింగ్ విధానం : వాహనం స్క్రాప్ విధానం మంచి అయితే ఆఫ్ తీసుకోలేదన్నారు. దయచేసి ఇది అము చేయబడిందని నిర్ధారించుకోండి తక్షణమే ఉపయోగించిన పాత వాహనాల విక్రేతలు, మరింత తరుగుదలతో అందంగా బహుమతి పొందుతారు. ఒక సంవత్సరంలో వంద శాతం కొత్త ఎక్స్చేంజ్డ్ వాహనానికి ప్రయెజనాలు మినహాయింపు సహా 50 శాతం జిఎస్టీ, ఎక్సైజ్ కొత్త వాహనం కోసం వాహన సర్టిఫికేట్, పాత దశలో ఇది రోడ్డు పన్ను మినహాయింపు వాహనాలు, ఉపాధి కల్పన వేగవంతం, కాలుష్యం తగ్గించడానికి, 12 బహుళ స్థాయి పార్కింగ్ కోసం అవస్థాపన అన్ని ప్రధాన నగరాలూ కన్ఫ్యూజన్‌లో ఉన్నాయి. మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటుకు కేంద్రం నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి వంద స్మార్ట్ సిటీల్లో ప్రవేశాలు పార్కింగ్ సామర్థ్యంతో ప్రతి నగరంలో కనీసం 10 కొత్త సౌకర్యాలు కనీసం 3 శాతం వాహనాలు అక్కడ నమోదు చేయబడ్డాయి. ఉపయోగంలో ఉన్నాయి.

భారీ ప్రైవేట్, పబ్లిక్ వ్యయం అవసరం వందే భారత్ రైళ్లకు నూతన రైల్వే లైన్ల ఏర్పాటు రాబోయే 50 శాతం నుంచి వంద శాతం వరకు 3 సంవత్సరాల్లో జనాభా పెరుగుదల అవసరాలు అధిక నాణ్యత తక్కువ ఖర్చు ప్రయాణం. నగదు తగ్గించడానికి మార్కెట్ విలువ పైన ఉన్న వాటిపై రిజిస్ట్రేషన్ చార్జ్ జీరో శాతం చేయండి మేము నమోదు మార్గదర్శకత్వం విలువ పూర్తి నమోదు ఖర్చు చెల్లించే లావాదేవీ, కానీ ఉంటే డాక్యుమెంట్ విలువ ఎక్కువ, వారు అదనపు ఛార్జ్ ఉండదు. ఇది రాష్ట్రం ప్రభుత్వ సమస్య కానీ అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకత్వం, సలహాగా ఇవ్వవచ్చు.

పెట్టుబడి అవసరం : అణు, సౌర, ప్రత్యామ్నాయ శక్తి వ్యయాన్ని తగ్గించడానికి భారీ పెట్టుబడి అవసరం ఉంది. భౌగోళిక రాజకీయ శక్తి స్వాతంత్ర్యం, విదేశీ కరెన్సీ అవసరాన్ని తగ్గించడానికి శక్తులు. మన జనాభా అధికంగా ఉన్నందన ఆహార భద్రతలో భారీ పెట్టుబడి అవసరం ఉంది. మనం దాదాపు ప్రతి పంటలో ఎకరానికి ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. పరిశోధనలో పెట్టుబడులు పెట్టాలి ఎకరానికి ఉత్పాదకతను పెంచండి.

నిరుద్యోగ బీమా : నిరుద్యోగ బీమా కోసం ప్రభుత్వం ప్రణాళిక వేయాలి. యుఎస్ఎ మోడల్కు అనుగుణంగా తగ్గించడానికి భారీ తొలగింపులు, కంపెనీలు పోటీ ఉంటుంది. ఉన్నప్పుడు మాంద్యం ప్రభావం. వ్యాపారం చేయానికి ఖర్చు ప్రతి సంవత్సరం వ్యాపారంలో విద్యుత్ ఖర్చులు పెరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం విక్రయలు ప్రారంభించాలని సూచన ప్రైవేట్ ఆటగాళ్లకు అధికారం, పంపిణీ. రాష్ట్ర మాత్రమే స్థిర పంపిణీ చార్జీలు వసూలు చేస్తోంది. విద్యుత్ ఖర్చులో పది శాతం లేదా ప్రసార, పంపిణీ ఖర్చులను ఉపయోగించడానికి యూనిట్లు గరిష్టంగా 50 పైసలు, ఈ ఇందన వ్యయాన్ని 50 శాతం తగ్గిస్తాం.. విద్యుత్ వ్యయాలు, బ్యాంక్ వడ్డీ రేట్లు, ప్రత్యక్ష, పరోక్ష పన్నులు, సమ్మతి ఖర్చులు గణనీయంగా తగ్గించాలి. ఇఒడిబిని మెరుగుపరచడానికి, వ్యాపారం చేసే వ్యయాన్ని తగ్గించడానికి మీ రకమైన పరిశీలనను అభ్యర్థించడం.

మూలధన లాభం : ఆదాయం పెట్టుబడి పెట్టినప్పుడు భూమిపై మూలధన లాభం సున్నా చేయమని మేము అభ్యర్థిస్తున్నాము. స్టార్టప్లు లేదా స్టాక్స్ మార్కెట్ కంపెనీలకు మూలధన వ్యయాన్ని తగ్గించడానికి, ప్రోత్సహించడానికి పెద్ద ప్రాజెక్టులకు సులభంగా క్యాపిటలైజేషన్, ఇది భూమి నుంచి ఉత్పాదక ఆస్తులకు డబ్బును తరలిస్తుంది. ఉత్పాదకత.

మూలధన లాభాల పన్ను మినహాయింపు :

మేము రాజధాని లాభాలు మినహాయింపు అభ్యర్థించవచ్చు. ఒక వ్యాపార వేత్త లేదా వ్యాపారం ఆస్తిని విక్రయిస్తుంది. ఉపయోగిస్తుంది. బ్యాంక్ రుణాన్ని క్లియర్ చేయడానికి అదే చర్యలు. అందుకే క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ బ్యాంక్ రుణం తిరిగి చెల్లించాల్సిన అవసరం ఎంత వరకు ఉందో మినహాయింపు ఇవ్వబడింది. ఎందుకంటే చాలా కొద్దిమంది వ్యాపారాలు ఆర్థిక ఒత్తిడికి గురయ్యాయి. ఎన్పిఎలుగా మారుతున్నాయి. బయటకు రావడానికి దీంతో కొన్ని కంపెనీలు, ఆస్తులను లిక్విడ్ చేసి ఎన్పీఎల నుంచి బయటకు రావాల్సి వచ్చింది. పైన పేర్కొన్న సూచనలను సానుకూలంగా పరిగణించాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పైడా కృష్ణప్రసాద్ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామ్‌కు విజ్ఞప్తి చేశారన్నారు.

# సచివాలయాల సేవల్లో రికార్డు

7వపేజీ తరువాయి

పెగుతుండటం ప్రపంచంలోని 70శాతం పులులు భారతదేశంలోనే ఉండటం విశేషమే కానీ 133 రకాల జంతువులు సరీసృపాలు మరియు పక్షులు ఒకే కొమ్ము గల ఖడ్గమృగం, ఆసియాటిక సింహం, ఘరియల్, గంగా డాల్ఫిన్, అడవి గుడ్లగూబ వంటివి ప్రమాదంలో ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జీవులను కాపాడేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# 86వ వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన దామా

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

86వ వార్డులో డాక్‌యార్డ్ సచివాలయం, దువ్వాడ సచివాలయములను రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు సందర్శించి సచివాలయం సిబ్బంది వాలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి పనితీరును మెరుగుపరుచుకోవాలని ప్రభుత ం మీపై సచివాలయమునకు ముగ్గురు కన్వీనర్లు నయిమించినది అని తెలియజేశారు. సచివాలయ సిబ్బందికి పరిచయం చేశారు. ఇకపై వీరితో పాటు మీ అందరూ కలిసి పనిచేయాలవలసి వుంటుందని తెలిపారు. త్వరలో ఒక వాలంటీర్కు ఇద్దరూ (మగ, ఆడ) గృహసారధులను నియమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలతో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, కన్వీనర్లు చేగొండి శ్రీను, పత్తిపాటి శ్రీను, రాజ్యలక్ష్మీ గుండాసు రాజు, నాగమణి, అప్పారావు, యోహాను, కాసిం, శ్రీనివాస్‌పట్నాయక్, జీవన్, సచివలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఆధునీకరణ పనులు

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మండల కేంద్రంలో ప్రత్యేక చొరవతో చేపడుతున్న బస్ స్టాఫ్ ఆధునీకరణ పనులను ఆదివారం పర్యవేక్షించారు. బస్టాప్ ప్రాంగణంలో ఉన్న స్థలంలో ప్రయాణీకుల సౌకర్యార్థం భవనానికి మెరుగు పరుస్తున్నామని మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కర్ తెలిపారు. అతి త్వరలో దేవరాపల్లి బస్ స్టాండ్ అందరికి అందుబాటులో వచ్చేలా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశారు.

# మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వట్టి వసంతకుమార్ కన్నుమూత

7వపేజీ తరువాయి

పర్యాటక శాఖల బాధ్యతలను ఆయన నిర్వర్తించారు. 2014 ఎన్నికల తర్వాత నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆయన భౌతికకాయాన్ని విశాఖపట్నం, నుంచి స్వగ్రామానికి తరలించారు.

# 39వ వార్డులోని అబూ సారంగ్ మసీదును సందర్శించిన వాసుపల్లి

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

39వ వార్డు అబూసారంగ్ మసీదునకు అన్ని మతాల వారిని ఆహ్వానం మేరకు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి ఆదివారం మసీదును సందర్శించారు. భారతదేశంలో ఉన్న అన్ని మతాలవారు ఐకమత్యంగా ఉండాని ముస్లింలపట్ల ప్రజల్లోని అపోహలు తొలగిపోవాలని అందుకునే ఇటువంటి సాంప్రదాయాన్ని కొనసాగించడం మసీదుకి అందరూ వచ్చి ఇక్కడ ఏం జరుగుతుంది. ఈ కట్టడాలు ఎలా కట్టారు. ఇవన్నీ తెలుసుకోవడం కోసం మిగిలిన మతాల వారిని కూడా మసీదుకు ఆహ్వానించడం జరిగిందని కమిటీ వారు తెలియజేయడం జరిగిందని కమిటీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు ఆనీఫ్ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు అబ్దుల్ కపూర్ లడ్డూ భాయ్, రాష్ట్ర కమిటీ చిన్న రెహమాన్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌తో జాగ్రత్త

విశాఖపట్నం, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళు జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్త్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్త్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్త్రైటిస్ అంటారు. సోరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్త్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్త్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ అర్త్రైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ అర్త్రైటిస్(కీళ్ళవాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయమవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టిపీడించే ఈకీళ్ళవాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తాగిరి హాయిగా జీవితం గడిపేలా తీడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సా విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకీ కీళ్ళనొప్పులతో ప్రభుత్వ, ప్రయివేటు అసుపత్రులను ఆశ్రయిస్తున్న వేళ ఈకీళ్ళవాతానికి సంబంధించిన సమగ్రవివరాలను ప్రభాతవార్త మీముందుకు తెస్తోంది.

అద్భుతమైన రక్షణ వ్యవస్థ: మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణవ్యవస్థ ఉంది. దీని పేరు రోగనిరోధకవ్యవస్థ. మనం వ్యాధుల బారినపడకుండా ఎటువంటి సూక్ష్మక్రిములు మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారాకాస్తుందీ వ్యవస్థ. రేయింబవళ్ళు ఈబాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వహిస్తుంది. కాని ఒక్కోసారి ఇది పొరబడుతుంది. ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో తెలుసుకోలేని సందిగ్ధంలో పడిపోతూ, ఏకంగా మనశరీర భాగాలమీదే దాడిచేస్తోంది. ఫలితమే రకరకాల ఆటో ఇమ్యూన్ సమస్యలు. కీళ్ళవాతం (రుమటాయిడ్ అర్త్రైటిస్) కూడా ఇలా తలెత్తే సమస్యే.

ఇది ఎలావస్తుంది: ఇది మనకీళ్ళలో ఎముకలమధ్య ఉండే మృధువైన సైనోవియం పొరను చూసి, దాన్ని హానికారక శత్రువుగా పొరబడి, దానిపై దాడిచేసి దెబ్బతీయటం అరంభిస్తుంది. దీంతో కీళ్ళు ఎర్రగా వాచిపోవటం, నొప్పులువంటి బాధలన్నీ అరంభమవుతాయి. అయితే ఇది ఎందుకిలా ప్రవర్తిస్తోందో, ఎవరిలో ఇటువంటి సమస్యలు తెచ్చిపెడుతుందో చెప్పటంకష్టం. ఇప్పుడిప్పుడే దీనివెనుక ఉన్న జన్యుపరమైన, జీవనశైలిపరమైన కారణాలను అర్థంచేసుకుంటున్నారు. మొత్తానికి దీన్ని ఎంత త్వరగా, వీలైతే ఇంకాముందుగానే గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభిస్తే కీళ్ళు దెబ్బతినకుండా రక్షించుకోవటం, సాధారణ జీవితంగడపటం సాధ్యమవుతుంది. నిర్ధారణ ఎలా: రుమటాయిడ్ అర్త్రైటిస్ విషయంలో రక్తపరీక్షలు వంటివాటి కంటే కూడా వైద్యులు విచక్షణకి ప్రాధాన్యత ఎక్కువ.లక్షణాలతీరు, కొన్ని పరీక్షల సహాయంతో వైద్యులు ఖచ్చితంగా నిర్ధారిస్తారు. కీళ్ళవాతం లక్షణాలు: కీళ్ళ వాతం లక్షణాలు చాలా రూపాలలో కనిపిస్తాయి. జాయింట్లు ఎర్రగా వాచిపోయి నొప్పి కలిగి ఉండడం, వాటిని ముట్టుకుని చూస్తే వేడిగా ఉండడం,కీలు కదలికలు కష్టంగా తయారవటం, ఉదయం లేస్తూనే కీళ్ళ కదలికలు బాధాకరంగా ఉండడం, వాపు,నొప్పి తీవ్రత ఎపుడూ పెరుగుతూ, తగ్గుతూ ఉండడం ప్రధానమైనవి. ఇవేకాక చాలామందిలో రక్తహీనత, ఆకలి సరిగా లేకపోవడం, నిస్సత్తువ, బరువు తగ్గిపోతుండడం, బాధలు ఉన్నపుడు కొద్దిపాటి జ్వరం, మోచేయి,మణికట్టు ప్రాంతములో చిన్న బుడిపెలు(వీటినే రుమాటాయిడ్ నాడ్యూల్స్ అంటారు)ఉండొచ్చు. ఇవి ఉన్నవారిలో వ్యాధితీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ కీళ్ళు వాయడం, రెండువైపులా ఒకేరకం కీళ్ల ప్రభావితం కావటం, నొప్పి తదితర లక్షణాలు 6వారాలుకన్నా ఎక్కువ కాలం ఉంటే దాన్ని కీళ్ళవాతంగా భావించవచ్చు.

సకాలంలో స్పందించాలి: కీళ్ళవాతాన్ని అరుదైన సమస్యగా భావిస్తుంటారుగాని ఇది చాలామందిలో కనిపిస్తుంది. మన జనాభాలో సుమారు ఒకశాతం మంది దీనితో బాధపడుతున్నట్లుగా వైద్యనిపుణులు చెబుతున్నారు. కాని చాలామంది దీన్ని కీళ్ళవాతంగా గుర్తించలేక ఏదో మామూలు కీళ్ళనొప్పులేనని భావిస్తూ, సమస్య ముదిరిపోయే వరకు తాత్సారం చేస్తున్నారు.

# ఉమ్మడి జిల్లాల పంచాయితీ రాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక అధ్యక్షులుగా సత్తిబాబు

## ప్రధాన కార్యదర్శిగా దెందుకూరి



నక్కపల్లి, జనవరి 29 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయితీ రాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక రాష్ట్ర సంఘం నాయకులు పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగింది. విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశమైన మినిస్ట్రీరియల్ ఉద్యోగులు ముందుగా సంఘ మూడేళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం రాష్ట్ర సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.మోహన్, విజయనగరం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఎపిఎన్‌జివో ఈశ్వరరావు, సత్యనారాయణ, ప్రకాష్‌ల పర్యవేక్షణలో ఎన్నిక జరిగింది. ఉమ్మడి జల్లాల అధ్యక్షులుగా ఎన్.సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి నక్కపల్లి ఎండివో (ఎఫ్‌ఎసి) దెందుకూరి సీతారామరాజులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అసోసియేట్ అధ్యక్షులుగా వి.రమణబాబు, ఉపాధ్యక్షులుగా ఆర్‌వి నాగరాజు, యుఎన్‌వి శ్రీనివాసరావు, ఎల్.పూర్ణయ్య, సహాయ కార్యదర్శులుగా కె.సత్యనారాయణమూర్తి, కె.ఆనంద్‌కుమార్, వై.రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డివిఎన్ గౌరిపతిరావు, వి.రాధ, డి.కొండలరావు, జెసీసీ సభ్యులుగా సిహెచ్ ఫ్లోరెన్స్‌నైటిగిల్, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా జి.గంగాధర్, ఎ.సత్యనారాయణ, సిహెచ్ సింహాచలం, జిఎల్ నర్సింహారావు, కోశాధికారిగా ఎస్.త్రినాథ్‌లను ఎన్నుకున్నట్లు సభ్యులకు సత్తిబాబు, సీతారామరాజులు పరిచయం చేశారు. ఈ మేరకు ఎన్.సత్తిబాబు, దెందుకూరి సీతారామరాజుల నాయకత్వంలో ఎన్నికైన నూతన




పాలకవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావుతో పాటు కె. మోహన్, ఈశ్వరరావు, ప్రకాష్, సత్యనారాయణలు పువ్వులమాలతో అభినందించి ఘనంగా ఇరువురిని సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాకు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారని, సత్తిబాబు, సీతారామరాజులు ఈ దఫాతో నాలుగు దఫాలుగా సంఘ జిల్లా నాయకులుగా కొనసాగుతూ వస్తున్నారంటే ఉద్యోగుల సమస్యలపై పటిష్ఠంగా పనిచేయబట్టేనని అన్నారు. ఉమ్మడి జిల్లా నాయకత్వంలో సభ్యులందరూ కష్టపడి పనిచేసి సంఘ ఐక్యతకు కృషి చేయాలని, అందుకు రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నికైన జిల్ల ప్రధాన కార్యదర్శి దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ పంచాయితీరాజ్ ఉద్యోగులంటే సమాజంలో మంచి గుర్తింపు ఉందని, నిత్యం ప్రజల్లో ఉండి సేవలందించే భాగ్యం కలిగిందన్నారు. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పంచాయితీ రాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగులందరం ఒక కుటుంబ సభ్యులమని, ఎవరికి ఏ కష్టం వచ్చినా జిల్లా సంఘం ఆదుకునేందుకు సిద్ధమేనని దెందుకూరి అన్నారు. భవిష్యత్తులో జరిగే ఉద్యోగ భద్రతకై సంఘటితంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు జి.సత్తిబాబు మాట్లాడుతూ ఏ సమస్యనైనా ఎదుర్కొనేందుకు, సాధించేందుకు ఎప్పుడు మీతో ఉంటామని అన్నారు.

# శబ్దకాలుష్యంతో అనారోగ్య సమస్యలు

## అవగాహనా లోపం - అధికారుల అలసత్వం

విశాఖపట్నం, ప్రభాతవార్త

పల్లెలతోపాటు నగరాలలో కూడా శబ్దకాలుష్యం రోజు రోజుకీ నరకాలను చూపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అధికారుల అలసత్వం, పార్టీలపేరిట కొన్నివర్గాలవారే కారణమని వీరు అరోపిస్తున్నారు. ప్రభుత్వం కాలుష్యనియంత్రణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటుచేసినా, సదరు మండలి అధికారులుగాని, సభ్యులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వీరు అగ్రహం వ్యక్తంచేస్తూన్నారు. శబ్దకాలుష్యాలబారిన పడి చాలామంది వినికిడి శక్తిని కోల్పోవడంతోపాటు పలు అరోగ్యసమస్యలకు గురవుతున్నారని వెల్లడవుతుందని వీరు ఉదహరిస్తున్నారు. శబ్దకాలుష్యంవల్ల ఏర్పడే వివిధ అంశాలను గురించి తెలుసుకుందాం దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఈ సమస్య గురించి, దీనివలప ఏర్పడుతున్న అరోగ్యసమస్యలను గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. మన నిత్యజీవితంలో శబ్దం అనేది ఒక సాధారణాంశం. శబ్దం లేకుండా జీవించడమనేది కష్టం. ఈ అంశం మనకు సమాచార చేరవేతకు, వినోదానికి ఉపకరిస్తుంది.ఇది మనకు పలు సందర్భాలలో తట్టిలేపేందుకు కూడా ఉపకరిస్తుంది. అయితే అది శృతిమించకూడదుకదా? గత మూడు దశాబ్దాల క్రితంవరకు పరిశ్రమల వలన,రవాణావాహనాల వలన,



బహిరంగసభలవలన, వ్యవసాయ మోటార్లవలన, చిన్న చిన్న చిన్నతరహా పరిశ్రమల వలన, ఆటోమొబైల్ షాపులవలన ఈ శబ్దకాలుష్యం ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలుకూడా ఆయా రంగాలనుబట్టి వారికి నివాసప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు జారీచేసేవారు. ప్రస్తుతం రోడ్డుమీదకు వెళితే బస్సుల మోత కన్నా ఆటోలలో ఏర్పాటు చేస్తున్న స్పీకర్ల వలనే ఎక్కువగా శబ్దకాలుష్యం ఏర్పడుతుంది. ముగ్గురితో ప్రయాణించాల్సిన ఆటోలు పది నుంచి పదిహేనుమందితో ప్రయాణించడమే ఒక తప్పిదమయితే, దానిలో చిన్నపాటి మైకు సెట్ల సా యిలో శబ్దాలతో పాటలు వేస్తుండడంతో అందులో ప్రయాణించే వారితో పాటు, వాటివెనుక వెళ్తున్న వారికి కూడా దాని ప్రభావం పడుతుంది. కొన్ని సమయాలలో వెనక వెళ్తున్న భారీ వాహనాల డ్రయివర్లు హరన్ కొట్టినా వినిపించక వాటికి అడ్డంగా రావడంతో ప్రమాదాలకు గురై వారితోపాటు ప్రయాణికులనుకూడా మృత్యువాతన పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం మనం సమాజంలో మన వినికిడికి కావాల్సిన శబ్దంకన్నా వందరెట్లు ఎక్కువగా వినవల్సి వస్తుంది. పెళ్ళి ఉన్నా, గృహప్రవేశం ఉన్నా, పుట్టినరోజు ఉన్నా చివరకు ప్రార్ధనలపేరిట కూడా రోజులుతరబడి అధిక శబ్దాలతో మైకులుమోతతో అదరగొడు తున్నారు. ఎవరైనా శబ్దం తగ్గించమని అడిగితే వారితో తగాదాలకు దిగుతున్నారు. వీటికి తోడు రానున్నవి ఎన్నికల సీజన్ కావడంతో వీటి గోల మరింతపెరిగి ఎక్కడ తమకు ప్రాణసంకటంగా మారుతాయోనన్న ఆందోళనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటికి పోలీసు, కాలుష్యమండలి అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వమే కారణమని వీరు ఆరోపిస్తున్నారు. ఒక మైకుసెట్ ఏర్పాటు చేయాలంటే పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని, రాత్రి 10గంటలకల్లా అపివేయాలని, పాఠశాలలకు, అసుపత్రులకు, చిన్న పిల్లలతో కూడిన గృహాలకు సమీపంలో మైకు సెట్లు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నా అధికారులు వాటి అమలుకు, అధిగమించేవారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడంలేదని వీరు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతోషంకోసం మ్యూజిక్ ఏర్పాటు చేసుకోవడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరని, కాని ఎదుటవారు మానసిక,శారీరక రుగ్మతలకు గురికాకుండా అవి ఉండాలని వీరు గుర్తు చేస్తున్నారు.కనుక ఇప్పటికైనా పోలీసు అధాకారులు ఆటోల యజమానులతోను, మైక్‌సెట్ల యజమానులుతోను సమావేశం ఏర్పాటు చేసి, వారికి చైతన్య పరచాలని, అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవడం, వారి మైక్ సెట్లను, స్పీకర్‌బాక్స్‌లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నారు.

### శబ్దకాలుష్యం వలన కలిగే అరోగ్యపరమైన అనర్ధాలు

శబ్దకాలుష్యం వలన పలు అరోగ్య సమస్యలు ఏర్పడతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. వాటిని గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరమని వీరు చెబుతున్నారు. వాటి గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. శబ్దకాలుష్యం వలన మెదడులోని సున్నిమైన నరాలు ఒత్తిడిగి గురై తలనొప్పి ప్రారంభమవుతుంది. ఈ శబ్దాల ఒత్తిడి మరింతగా పెరిగితే తలలోని నరాలు చిట్లి రక్తస్రావంతోపాటు, మరణానికి కూడా దారి తీయవచ్చని వైద్యులు చెబుతున్నారు. అదేవిధంగా శబ్దాల తీవ్రత పెరిగేకొలది గుండె స్పంన పెరిగి గుండెపోటుకు, మరణానికి దారితీమవచ్చని అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా శబ్దాల ఒత్తిడివలన రక్తంలోని కొలస్ట్రాల్ శాతం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రక్తప్రసరణ వేగం తగ్గిపోయే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. అదేవిధంగా గుండెలో నొప్పి ప్రారంభమై, గుండెపోటుకు దారితీసే ప్రమాదంకూడా ఉందంటున్నారు.ఈ రక్తప్రసరణలో మార్పు రావడంతో కళ్ళకు అందాల్సిన రక్తం అందక కంటిచూపుపై రాత్రి సమయాలలో ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కండరాలపై కూడా ప్రభావం చూపే అవకాశంకూడా లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. నిద్రలేమికి కూడా దారి తీసే అవకాశముందంటున్నారు. ఈ నేపథ్యంలో అందరూ ఈ విషయాలపై అవగాహన పెంపొందించుకొని, వారి గృహాలలో గోడగడియారాలు, టెలిఫోను, కాలింగ్ బెల్‌ల శబ్ద తరంగాలపై కూడా శ్రద్ధ తీసుకుని, వాటి శబ్దాల పరిమితి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

# బహుజన రాజ్యాధికారానికై చైతన్య యాత్ర

### – బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.పరంజ్యోతి పిలుపు



**కొత్తవలస, జనవరి 29 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో బిసిలను ముఖ్యమంత్రి చేసే ఆలోచన ఏపార్టీకి లేదని.. వారిని ఓటు బాంకుగా మార్చుకుని అత్యంత కీలకపదవులు పొందిన వైఎస్ఆర్‌సీపీ, దేశంలో ఇతర పార్టీలు బడుగు, బలహీన మైనార్టీ సామాజిక వర్గాలను వాడుకుంటున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరం జ్యోతి ఆరోపించారు. కొత్తవలసలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన బిఎస్పీ బహుజన రాజ్యాధికార చైతన్య యాత్రలో భాగంగా ఆయన ప్రసంగించారు. ముందుగా శృంగవరపుకోట నియోజకవర్గంలో ధర్మవరం మొదలుకొని శృంగవరపుకోట, లక్కవరపుకోట మీదుగా కొత్తవలస చేరుకొని బహుజన, బీసీ, మైనార్టీ ఇతర బలహీనవర్గాల సముదయంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ... బిఎస్పీ రాజ్యాంగ పరిరక్షణకు, రాజ్యాధికారానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ చైతన్యం వారిలో తీసుకు వచ్చేందుకు చైతన్య యాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. నానాటికి బహుజనుల ఆర్థిక, సామాజిక పరిస్థితులు దిగజారాయని, బహుజనులు రాజకీయ చైతన్యవంతులైతే ఏ పార్టీలు నిలబడవలని యూపిలో రుజువైందన్నారు. ఇతర ఏపార్టీలు కూడా కనీసం బిసిలను ముఖ్యమంత్రులని కూడా చేయవని.. అందుకే బిఎస్పీ రాజ్యాధికార లక్ష్యంతో బహుజనులను చైతన్యపరిచి వారికి రాజ్యాంగంలో చోటు కల్పించడమే కాకుండా ముఖ్యమంత్రి పదవి కూడా ఇస్తామన్నారు. సభలో పాడేరు మాజీ ఎమ్మెల్యే రాజారావు మాట్లాడుతూ రిపబ్లిక్ డే నుంచి చైతన్యయాత్ర ప్రారంభించామని, అన్ని జిల్లాల్లోనూ సభలు నిర్వహిస్తామన్నారు. అత్యధిక ఓటు బాంకు ఉన్న బహుజన బలహీన, బీసీ, మైనార్టీలందరిని పార్టీలకు అతీతంగా సామాజిక చైతన్యంతో ఒకటిగా చేసి బిఎస్పీ ఎన్నికల్లో నిలుస్తుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోము రాంబాబు మాట్లాడుతూ బిఎస్పీ చైతన్యయాత్రలో భారీగా పాల్గొంటున్నారని, ఎంతో స్ఫూర్తితో సాగుతున్న ఈయాత్రల వల్ల చైతన్యవంతులై రాజకీయంగా బలహీనవర్గాలు ముందుకు వస్తాయన్నారు. ఇకపై పరిశ్రమలు, వ్యవసాయ, సహజ వనరులను ఆదాని.. అంబానీలకు దోచిపెట్టే మనువాద పార్టీలకు బహుజనులు సమాధానం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కొత్తవలస నుండి చింతలపాలెం మీదుగా పెందుర్తి నుండి వైజాగ్‌కు బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు రాజారావు, ఆర్.జె.మలికల్, బాలయ్య, కోశాధికారి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతి రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోము రాంబాబు, కార్యవర్గ సభ్యులు పి.ప్రకాష్ రావు, శృంగవరపు కోట నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరావు, ఉపాధ్యక్షులు చైతన్యకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జామి మండల అధ్యక్షులు, యువజన నాయకులు ఎర్ని బాబు, కార్యకర్తలు, యువజనులు తదితరులు పాల్గొన్నారు.

# సరాఫ్ పాఠశాలలో ఘనంగా తైక్వాండో పోటీలు ప్రారంభం





**గరివిడి, జనవరి29 (ప్రభాత వార్త) :** శ్రీరంనగర్‌లోని గోదావరి దేవి సరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాలలో ఆదివారం జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు అట్టహసంగా ప్రారంభమ య్యాయి. పాఠశాల యాజమాన్యం సౌజన్యంతో ప్రిన్సి ఎల్‌బి.రవి ఆధ్వ ర్యంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సి.హెచ్.వేణుగోపాలరావు, శ్రీకాకుళం జిల్లా కోచ్ భాస్కరరావుల నేతృత్వంలో తైక్వాండో ఎంపిక పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. జిల్లాలో 15 క్లబ్బుల నుండి 200 పై చిలుకు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. జూనియం క్యాడెట్, సబ్ జూనియ్‌విభాగాల్లో విద్యార్థులు పోటీల్లో తలబడ్డారు. పోటీల్లో విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. అలాగే విజేతలకు బంగారు పతకాలు, జ్ఞాపికలు అందివ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి, ఫేకం డిజిఎం టి.కమలాకరరావు, ఎఫ్.జి.ఎస్.ఎస్.ఎస్. పాఠశాల ప్రిన్సిపాల రవి, వైస్ ప్రిన్సిఎల్ ఎన్.జయ, ఎ.ఎస్.ఆర్.జె. ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలన్నారు. ఆటలు ఆరోగ్యానికి, ఉల్లాసానికే కాకుండా విద్యార్థుల మెదడు చురుకుదనానికి తోడ్పడతాయని వక్తలన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర, పద్మావతీ దేవి కళ్యాణం



**గుర్ల, జనవరి 29 (ప్రభాత వార్త) :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మ వారి కల్యాణం అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. రాజమండ్రి శ్రీ అమ్మ వడి సేవా తరంగని వారి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతీ శ్రీనివాసుని కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. 50 జంటలతో కళ్యణోత్సవాన్ని జరిపించారు. సాయంత్రం గ్రామంలో తిరు వీధి ఉత్స వం జరిగింది. జానపద కళారూపాలు నిర్వహించి శ్రీవారిని ఇరువురు దేవేరులతో ఊరేగించారు. వేదపండితులు నడుమ వేద మంత్రోచ్చారణలతో కళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా జరిపించారు. నూతనంగా నిర్మించిన బండారు అమ్మాజీ కల్యాణ మండపంలో బండారు కామేశ్వరరావు దంపతులు స్వామివారికి కల్యాణం గావించి తమ భక్తిని చాటుకున్నారు. శ్రీనివాసుని కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బొత్స ఝాన్సీ లక్ష్మి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, కె.వి.సూర్యనారాయణ రాజు, ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతి రావు, మాజీ ఎంపీపీ వరదా ఈశ్వర రావు, బెల్లాన బంగారునాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు 'జగనన్న చేదోడు'

### – నేడు మూడో విడత సహాయం విడుదల

**విజయనగరం, జనవరి 29 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలోని కులవృత్తుల వారికి ఆర్థికంగా అండగా నిలిచే లక్ష్యంతో వై.ఎస్.ఆర్.నవశకంలో భాగంగా చేపట్టిన 'జగనన్న చేదోడు' పథకం కింద మూడో విడత ఆర్థిక సహాయం పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రారంభిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా వినుకొండలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్సు హాలులో జిల్లా స్థాయిలో లబ్ధిదారులకు సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే వీడియో కాన్ఫరెన్సు అనంతరం ఆర్థిక సహాయం అందజేస్తారని వెల్లడించారు. షాపులు కలిగి వున్న నాయీ బ్రాహ్మణులు, రజకులు, అన్ని కులాలకు చెందిన షాపులు కలిగి వున్న టైలర్లకు జగనన్న చేదోడు పథకం ద్వారా ఒక ఏడాదికి రూ.పది వేలు ఆర్థిక సహాయంగా అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడో విడతలో ఈ పథకం కింద 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 17,245 మంది వృత్తి పని వారికి రూ.17.24 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. టైలర్ వృత్తిలో వున్న 7501 మందికి రూ.7.501 కోట్లు, 6854 మంది రజకులకు రూ.6.854 కోట్లు, 2890 మంది నాయీ బ్రాహ్మణులకు రూ.2.890 కోట్లు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలో తొలివిడతలో చేదోడు పథకం కింద 16359 మంది వృత్తి పనివారికి రూ.16 .35 కోట్లు, రెండో విడతలో 13,311 మందికి రూ.13.31 కోట్లు సహాయంగా అందజేసినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగే మూడో విడత చేదోడు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, పలువురు లబ్ధిదారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# అశోక్ గజపతిరాజు కలిసిన నాగవంశం సాధికార సమితి సభ్యులు



**విజయనగరం (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీ నాగవంశం సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ఎరుబోతు రమణారావు ఆదివారం విజయనగరం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోకగజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగవంశం సాధికార సమితి కమిటీలు ఏర్పాటు నిమిత్తం కలిసి చర్చించారు. వీరితో పాటు ఉత్తరాంధ్ర, కృష్ణ జిల్లా నాగవంశం నాయకులు ఉన్నారు.

# పిల్లల్లో ఆధ్యాత్మిక భావనలు పెంచాలి

### – ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి



**గరుగుబిల్లి, జనవరి 29 (ప్రభాత వార్త) :** పిల్లల్లో ఆధ్యాత్మిక భావనలు పెంచాలని కురుపాం శాసన సభ్యురాలు పాముల పుష్పశ్రీవాణి అన్నారు. తోట పల్లి టెంపుల్ డెవలప్‌మెంట్ సేవా ట్రస్ట్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ దేవుని సేవలో ప్రతీ ఒక్కరూ తరించాలన్నారు. వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా తోటపల్లి దేవాలయానికి పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఒక గొప్ప దేవాలయాన్ని తిరిగి పునర్ వ్యవస్థీకరణ చేయాలని వందలాదిమంది సంకల్పం చేయడం, ట్రస్టీలుగా ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు 60 ఏళ్ల క్రితం దేవాలయ నిర్మాణంలో కృషి చేసిన 100 మంది దాతలకు సన్మానం చేయడం అపూర్వమైన సంఘటనగా అభివర్ణించారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది దాతలు ముందుకు రావడానికి ప్రోత్సాహం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 101 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రొక్కం సత్య నారాయణను సన్మానించారు. వెంకటేశ్వరస్వామి వేషధారణలో 3 ఏళ్ల బాలుడు చేసిన ఏకపాత్ర అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ డి.ధనుంజయరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, మండలాధ్యక్షులు ఉరిటి రామారావు, సర్పంచులు ఆవాల సింహాచలమమ్మ, అంబటి రాంబాబు, ఎంపిటిసిలు మరడాన సింహాచలం, శ్రీనివాసరావు, గోపాల్ పూర్ పోర్ట్ సీఈఓ జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో 18 కుటుంబాలు చేరిక



**బొబ్బిలి, జనవరి29 ప్రభాతవార్త :** బాడంగి మండలం రామచంద్రాపురానికి చెందిన 18 కుటుంబాలు వైఎస్ఆర్‌సిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబి నాయన) ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బేబి నాయన కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం బాడంగి మండల పార్టీ అద్యక్షుడు తెంటు రవిబాబు, సింగిరెడ్డి భాస్కరరావు, తెంటు లక్ష్మంనాయుడు, గర్భాపు చిన్నారావు, మోహనరావు, శాంతమ్మ, పైడమ్మ, బోగి అచ్యుతరావుతో పాటు 18 కుటుంబాలకు చెందినవారు పాల్గొన్నారు.


# అమ్మలా ఆకలి తీరుస్తున్న నవజీవన్ చిన్నమ్మలు



**సాలూరు, జనవరి 29 (ప్రభాతవార్త) :** సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్ ఆర్గనైజర్ సి.హెచ్.చిన్నమ్మలు (శాంతి) వసతి గృహంలో ఉన్న అనేక మంది నిరుపేద విద్యార్థులకు ఆకలి తీర్చడమే కాకుండా అనేక మందికి సహాయం చేస్తూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న 80 మంది రోగులకు, జైపూర్ రోడ్డులో ఉన్న తంగరాజ్ ఆసుపత్రిలో 50 మంది ఫ్లేస్‌మెంట్లకు పళ్ళు, బ్రెడ్ ఆమె చేతుల మీదగా అందిం చారు. ఈ మధ్యనే ఆమె సేవలను గుర్తించి బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర చేతుల మీదుగా ఉత్తమ సేవలకుగాను సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ఫౌండర్ డాక్టర్ శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయంతో నవజీవన్ ఆశ్రమాన్ని నడుపుతున్నామని, ఈ విధంగా పిల్లలకు, పేదలకు సేవ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

### అభ్యుదయ ప్రిన్సిపాల్ చింతడ శారదకు

# జాతీయ సంక్రాంతి పురస్కారం



**బొబ్బిలి, జనవరి 29 (ప్రభాత వార్త) :** సంక్రాంతి జాతీయ పురస్కారాన్ని అభ్యుదయ ప్రిన్సిపాల్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కార్పొరేషన్ ఉమెన్ సెల్ ప్రెసిడెంట్ డాక్టర్ చింత శారదకు అవార్డు బహుకరించారు. ఆదివారం వరంగల్‌లో కన్నతల్లి ఫౌండేషన్ రాజన్ బాబు వారి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్పొరేటర్ మరు పల్లి రవి, మహబూబాబాద్ చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నాగమణి, రిటైర్డ్ ప్రొఫెసర్, ఆయుర్వేదిక్ వైద్యుడు రామారావు, భక్తరామదాసు 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వచ్చిన సుమారు 90 మందికి అవార్డులు బహుకరించారు.

# ప్రగతి వాకర్స్ అసోసియేషన్ ఏకగ్రీవం




**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** ప్రగతి వాకర్స్ అసోసియేషన్‌కి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం వాకర్స్ గవర్నర్ డిస్టిక్-102 కరోతు సత్యం సమక్షంలో ప్రెసిడెంట్‌గా దారపు శ్రీనివాస్‌రెడ్డి, సెక్రటరీగా నీలాపు అప్పల రాజు రెడ్డి, ట్రెజరర్‌గా సూరంపల్లి కోటేశ్వరరావులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 30 జనవరి 2023

# ఐఐఎంలో ప్రసంగించిన కలెక్టర్ సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :** విశాఖపట్నంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ప్రసంగించారు. మహాత్మాగాంధీ నేషనల్ ఫెలోస్ నుద్దేశించి, ఆమె స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా సిటిజెన్ చార్టర్ అమలుకు సంబంధించిన అంశాలను వివరించారు. ఐఐఎం ఎంజిఎన్ఎఫ్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ మొహ్మద్ షమీమ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్కసారి గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా!

### – జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ నాగమాధవి – నియోజక వర్గంలో భారీ బైక్ ర్యాలీ



**నెల్లిమర్ల, జనవరి 29 (ప్రభాతవార్త) :** నెల్లిమర్ల నియోజక వర్గం నుంచి ఒక్కసారి తనను ఎంఎల్ఎ గా గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం నాగమాధవి అన్నారు. నాగమాధవి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది జనసే కార్యకర్తలు నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ బైక్ ర్యాలీ నెల్లిమర్ల మండలంలోని సతివాడ లో ప్రవేశించి అనంతరం గుషిణి, అలుగోలు, జోగిరాజుపేట, పినతరిమి, మల్యాడ గ్రామాల మీదుగా తిరిగి పూసపాటిరేగ మండగ మండలం కనిమెల్ల వైపు కొనసాగింది. ఈ ర్యాలీలో భాగంగా జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం నాగ మాధవి పలు చోట్ల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నియోజకవర్గం నుంచి గతంలో ఎంతో మంది అభ్యర్థులను ఎంఎల్ఎలుగా గెలిపించారని, కానీ అభివృద్ధి కానరాలేదని అన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే తానేంటో, అభివృద్ధి ఏమిటోచేసి చూపిస్తానని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో అవినీతి పాలన సాగుతున్నదని అన్నారు. అసమర్థ పాలన కొనసాగుతున్నదని ఆమె విమర్శించారు. అరాచకాలు పెచ్చుమీరిపోయాయని ధ్వజమెత్తారు. తనకు పదవులతో పనిలేదేని, చివరి వరకు ప్రజలతోనే ఉండి, ప్రజలకోసం పోరాడుతానన్నారు. ప్రజా పక్షాన నిలబడతామనే సంకేతం ఇచ్చేందుకే వెయ్యి మందితో బైక్ ర్యాలీ నిర్వహించినట్లు నాగమాధవి వెల్లడించారు. ఈ ర్యాలీలో నాలుగు మండలాల నాయకులు, వెయ్యి మంది యువకులు పాల్గొన్నారు.

# ఆదిత్యుని దర్శించుకున్న మంత్రి బొత్స





**శ్రీకాకుళం, జనవరి 29 (ప్రభాత వార్త) :** కలియుగ ప్రత్యక్ష దైవం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. అనంతరం ఆలయ అనివెట్టి మండపంలో ఆలయ అర్చకులు మంత్రికి ఆశీర్వచనం పలుకగా, జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ స్వామివారి చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి.హరి సూర్య ప్రకాష్, రాష్ట్ర తూర్పుకాపు, కాళింగ, కళింగ వైశ్య కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, పేరాడ తిలక్, అంధవరపు సూరిబాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ప్రత్యేక కలెక్టర్ డా.జి.జయ దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి జి.పగడాలమ్మ, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త డా.ఆర్.జయ ప్రకాష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లువాడలో గడ్డివాములు దగ్ధం



**జియ్యమ్మవలస, జనవరి 29 (ప్రభాత వార్త) :** మండలంలోని అల్లువాడ గ్రామంలో ఆదివారం గడ్డివాములు దగ్ధమయ్యాయి. 15 రోజుల క్రితం కూడా ఇదే గ్రామంలో గడ్డివాములు దగ్ధమైన ఘటన మరువక ముందే మళ్లీ నిప్పంటుకోవడంతో రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. సమీపంలో ఉన్నటువంటి ధాన్యాన్ని ఊరంతా కలిసి లాగేయడంతో ధాన్యం బస్తాలు అగ్నికి ఆహుతి కాలేదు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామం సమీపంలో కల్లాలు ఉండడంతో ప్రమాదం నుంచి బయట పడినట్లు రైతులు అంటున్నారు. గడ్డివాములు దగ్ధమవడంతో పశువుల మేతకు ఇబ్బందులు పడతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆటో నుంచి జారిపడి వ్యక్తి మృతి



**శృంగవరపుకోట, జనవరి 29 (ప్రభాత వార్త) :** ఆటోలో వెళ్తుండగా జారి పడి అల్లు చిన్నకృష్ణ (52) ఆదివారం మృతి చెందాడు. ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలం లోని ధర్మవరం గ్రామానికి చెందిన చిన్నకృష్ణ ఎస్.కోటలో ఆదివారం జరిగిన ఒక ఫంక్షన్‌కు వచ్చి భోజనాలు ముగిసిన అనంతరం తిరిగి స్వగ్రామమైన ధర్మవరం ఆటోలో వెళ్తుండగా మారుతీనగర్ వద్ద గల ప్లైవుడ్ పరిశ్రమ ఎదురుగా జారి రోడ్డుపై పడి పోయి తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన స్థానికులు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అతతను అప్పటికే మృతిత చెందినట్లు వైద్యాధికారి నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాకి ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి కావాలి

## – జేఏసీ చైర్మన్ భీశెట్టి బాబ్జి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రతి 50 ఇళ్ళకి ఒక క్యాన్సర్ రోగి ఉన్నట్టు సర్వేలు చెపుతున్నాయని ముఖ్యంగా మహిళల్లో గర్భాశయ, రొమ్ము, క్యాన్సర్‌లు పెరిగిపితున్న పరిస్థి కనిపి స్తోందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద మనసుతో విజయనగరం జిల్లాకు ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిని వెంటనే మంజూరు చేయాలని జిల్లా క్యాన్సర్ ఆసుపత్రి సాధన సమితి చైర్మన్ భీశెట్టి బాబ్జి కోరారు. ఆదివారం కంటోన్మెంట్ గురజాడ స్కూల్లో జిల్లాలోని ప్రజాసంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి క్యాన్సర్ రోగి కీమోథేరఫీ, రేడియో థేరఫీ, కోసం విశాఖపట్నం వెళ్లి పడరాని పాట్లు పడుతున్నారని, ముఖ్యంగా మన్యం జిల్లా గిరిజనుల పరిస్థితి మరింత విషమంగా ఉందని ఆర్థిక ఇబ్బందులతో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని వాస్తవ పరిస్థితులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పెట్టేందుకు మూడ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు కృషిచేయాలని కోరారు. జిల్లాకి అత్యవసర క్యాన్సర్ ఆసుపత్రి ఎందుకో పాలకులు గుర్తించాలని కోరారు. జేఏసీ కన్వీనర్ మమ్ముల తిరుపతి రావు మాట్లాడుతూ క్యాన్సర్ ఆసుపత్రి అవసరాన్ని జిల్లాలోని ప్రజా సంఘాలు గుర్తించి ఆసుపత్రిని సాదించేవరకూ జేఏసీ చైర్మన్ భీశెట్టి ఆధ్వర్యంలో పని చెయ్యాలని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 4న జేఏసీ చైర్మన్ భీశెట్టి నేతృత్వంలో ఒక్క దీక్ష ఏర్పాటు చేశామని, ఈ దీక్ష ద్వారా ప్రజల డిమాండ్‌ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఇది పూర్తిగా ప్రజలకోసం స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల సహకారంతో జరుగుతున్న ప్రజా ఉద్యమంగా వర్ణించారు. దీక్షకి అన్నిరాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నేతలను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానిస్తామన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ రాకుండా, వస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపుతూ కరపత్రాలు విడుదల చేసారు. ఈ సమావేశంలో కోకన్వీనర్ ఇప్పలవలస గోపాలరావు, హ్యాండ్ సంస్థ అధినేత సొంగ మనోజ్ కుమార్, విజయ పోసిటివ్ నెట్ వర్క మజ్జి పద్మావతి, స్ఫూర్తి మహిళా సంఘ అధ్యక్షురాలు బలగ రాధ, ప్రవల్లిక, కనకాచారి, కాంచన, న్యూవిజయనగరం యూత్ ఫౌండేషన్ అధినేత అంబులెన్స్ శివ, వికలాంగుల సేవా సంస్థ మజ్జి సత్యనారాయణ, అమ్మా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దుక్క శేఖర్, మానవ హక్కుల సంఘం నేత ప్రసాద్, శ్రీను, ప్రముఖ న్యాయవాది కూరెళ్ల శ్రీనివాస్, శిమ్మ శ్రీను, జలంత్రి రామచంద్ర రాజు, ఉమా శంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వంగర మండలంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

## – పాల్గొననున్న మాజీ మంత్రి కోండ్రు మురళి

**వంగర, జనవరి 29 (ప్రభాత వార్త) :**
నేడు జరిగే ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీమంత్రి కొండ్రు మురళి పాల్గొనను న్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోండ్రు మురళీ మోహన్ సోమవారం సాయంత్రం 4 గంటలకు వంగర మండలంలోని వి.వి.ఆర్.పేట గ్రామం లోను, 6 గంటలకు రాజులగుమ్మడ గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. వంగర మండలంలో ఉన్న అన్ని గ్రామాల నాయకులు, పెద్దలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆధ్మాత్మికతకు కేరాఫ్ 'దమలపాటి' కుటుంబం

## -నేటి నుంచి చిదిమిలో ప్రారంభమైన శివలింగ ప్రతిష్టా మహోత్సవాలు



**వీరఘట్టం, జనవరి 29 ప్రభాతవార్త :**
'దమలపాటి' మండలంలో ఇదొక బ్రాండ్.. దమలపాటి వెంకటరమణ నాయుడు. ఈయన ప్రస్తుత వీర ఘట్టం మండల ఎంపీపీ, ఆధ్యాత్మిక తకు కేరాఫ్‌గా వీరి కుటుంబం నిలిచింది. ఆయన సొంత గ్రామం చిదిమిలో ఆయన సతీమణి స్వర్గీయ దమలపాటి విజయలక్ష్మి జ్ఞాపకార్థం తన సొంత స్థలంలో సొంత నిధులతో పార్వతీ సమేత కాశీ సుందర విశ్వేశ్వరస్వామి దేవాలయాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఒట్టిడెడ్డ ప్రక్కనే విశాలమైన ప్రదేశంలో ఎంతో సుందరంగా నిర్మించి తమ సేవానిరతిని చాటుకున్నారు. చిదిమి సర్పంచ్, పెద్ద కుమారుడు దమలపాటి ఉమామహేశ్వరరావు అకుంటిత దీక్షతో దగ్గరుండి అతి తక్కువ కాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి కానిచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మిగిలిన సోదరులు వేణుగోపాలరావు, రవికుమార్, సురేష్‌లు కూడా ఎంతో సహకారాన్ని అందించి చేదోడు వాదోడుగా నిలిచారు. ఈ ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలను ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మూడు రోజులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించి చివరి రోజున భారీ అన్నదానాన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలతో పాటు భారీ ఎత్తున రాజకీయ ప్రముఖులు, నాయకులు, ప్రజలు, భక్తులు హాజరు కానున్నారు. ప్రతిష్టా మహోత్సవాన్ని సర్వాజ్యోష్యుల వెంకటరమణశాస్త్రి ఆధ్వర్యంలో జరగనుంది.

# కుళాయి వద్ద గొడవ.. మస్థాపంతో మహిల ఆత్మహత్య!



**బొబ్బిలి, జనవరి 29 (ప్రభాతవార్త) :**
కుళాయి వద్ద గొడవతో మనస్థాపం చెందిన మహిళ ఆత్మ హత్యకు పాల్పడ్డాది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణ పరిధిలోని 7వ వార్డు సంఘంవీధి సచి వాలయం పరిదిలో సిరిపురపు వీధికి చెందిన శతపతి హైమా వతి (48) శనివారం ఆత్మహత్యకు పాల్పడిందని సిఐ నాగేశ్వర రావు తెలియజేసారు. ఈమెకు ఇద్దరు కుమారులు నవీన్ నరేంద్ర ఉన్నారు. ఇంటిముందు కుళాయితో చుట్టపక్కల ఉన్నవారు తరుచుగా గొడవపడంతో శనివారం ఆమె మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోద చేసి దార్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జాతీయ స్థాయిలో పాలకొండకు గుర్తింపు తేవాలి



**పాలకొండ, జనవరి 19 ప్రభాతవార్త :**
వాలీబాల్ పోటీల్లో పాలకొండకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని సీనియర్ జర్నలిస్టు ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు జె.కామేశ్వరరావు, అధ్యక్షులు ఎన్.గాంధీ పేర్కొన్నారు. ఆది వారం పాలకొండ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో స్వర్ణపథకం సాధించిన పదోతరగతి విద్యార్థి యామల అభిషేక్‌కుమార్‌ను సన్మాన కార్యక్రమం జరిగింది. అభిషేక్ క్రీడల్లో ఇంకా రాణించి పాలకొండ పేరును ఇనుమడింప చేయాలని ఆకాంక్షిస్తున్నట్టు వెల్లడించారు. గోల్డ్ మెడల్ సాధించిన అభిషేక్ తండ్రి పాలకొండ కథనం పేపర్ ఎడిటర్‌గా పనిచేస్తు న్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు శివ, శ్రీదర్, చంటి, నిరంజన్, మన్మధ, సాయి, కెవి.రమణ, సుబ్రహ్మణ్యం, గౌరీశంకర్, లోకేష్, బాలక్రిష్ణ, జెమినీ ప్రసాద్, తదితరులున్నారు.

# హైడ్రామా నడుమ పోస్టుమార్టం





**పాలకొండ, జనవరి 29 (ప్రభాత వార్త) :**
ఈ నెల 28న పట్టణంలో స్టేట్‌బ్యాంకు వద్ద నగర పంచాయతీ వాటర్ ట్యాంకర్ ఢీకొని కొండవీధికి చెందిన శ్రావణ్ మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం పోస్టు మార్టం నిర్వహించడంలో హైడ్రామా కొనసాగింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య సాయంత్రం 4.30 గంటలకు పోస్టుమార్టం నిర్వహించారు. ముందుగా ఉదయం శ్రావణ్ భార్య, తల్లి, బంధువులు ఏరియా ఆస్పత్రికి చేరుకుని తమకు న్యాయం చేసే వరకు పోస్టుమార్టం నిర్వహించవద్దని పట్టుబట్టారు. దీంతో ఎస్ఐ శివప్రసాద్ పోలీస్‌స్టేషన్‌లో ఉదయం నుంచి చర్చలు జరిపారు. విశ్రాంత కమిషనర్ లిల్లీపుష్పనాథం, వార్డు నాయకులు ఆకుల కుమార్, తదితరులతో మాట్లాడారు. శ్రావణ్ మృతితో ఆ కుటుంబం రోడ్డున పడిందని, రెండేళ్ల పాప ఉందని, మృతుడి భార్య ప్రవల్లికకు నగర పంచాయతీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై కమిషనర్ సర్వేశ్వరరావు అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడారు. నగర పంచాయతీ ట్రాక్టర్ ఢీకొట్టడంతో బాధ్యత వహించి, మానవీయ కోణంలో ఆలోచించి ఉపాధి కల్పించాలని పట్టుబట్టారు. దీనిపై కమిషనర్ స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ఈ విషయంపై లిఖిత పూర్వకంగా తమకు హామీ ఇవ్వాలని, అప్పుడే పోస్టుమార్టం జరుగుతుందని చెప్పారు. దీనికి కమిషనర్ అంగీకరించలేదు. డిఎస్‌పి జి.వి.కృష్ణారావు జోక్యం చేసుకుని మృతుడి బంధువులు, పెద్దలతో మాట్లాడారు. ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పారు. కమిషనర్‌తో మాట్లాడి ఉద్యోగం ఇప్పిస్తామని లిఖిత పూర్వకంగా అంగీకార పత్రం ఇవ్వాలని సూచించారు. అయితే ఇన్‌ఛార్జి మేనేజర్ నాయుడు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ దేవ్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇక్కడ పరిస్థితిని వివరించారు. సాయంత్రం వరకు కమిషనర్ లిఖితపూర్వకంగా ఇవ్వకపోవడంతో బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్, ఎఇపై కేసులు నమోదు చేయాలని పట్టుబట్టారు. దీంతో కమిషనర్ ఇన్‌ఛార్జి మేనేజర్‌కు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని ఆదేశించారు. వెంటనే ఆ పత్రాన్ని డిఎస్‌పికి అందజేశారు. శ్రావణ్ కుటుంబ సభ్యులకు డిఎస్‌పి ఆ పత్రం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడొద్దని చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు



**పార్వతీపురం, జనవరి 29 (ప్రభాత వార్త) :**
గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్క రించేందుకు వీలవుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగా రావు తెలిపారు. ఆదివారం పార్వతీపురం మండలం పుట్టూరు సచివాలయం పరిధి లోని లచ్చిరాజుపేట గ్రామంలో వరుసగా నాలగవరోజు చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు, సచివాలయాలకు కేటాయించిన ప్రత్యేక నిధుల ద్వారా గ్రామలలో చిరకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాదికి నీటి ఎద్దడి లేకుండా జెజెఎం పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుంట్రెడ్డి సతీష్‌కుమార్, ఎంపిటిటి వై.లక్ష్మి, జెడ్‌పిటిసి బలగరేవతమ్మ, ఎంపిపి మజ్జి శోభారాణి, వైస్ ఎంపిపి సిద్ధ జగన్నాధ రావు, పూడి శంకరరావు, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం.బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై.తిరుపతి రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేడే మరియగిరి యాత్ర

## – సహాయమాత ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి
## – కుల,మతాలకు అతీతంగా ప్రతీ ఏటా మేరీ మాతను దర్శించుకుంటున్న భక్తులు



**వీరఘట్టం, జనవరి 29 (ప్రభాతవార్త) :**
వీరఘట్టంకు సమీపంలో యు.వెంకమ్మపేట జంక్షన్ వద్ద వున్న కొండపై వెలసిన శ్రీకాకుళం మేత్రాసనం పాలక పునీతురాలు మరియమ్మ ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీకాకుళం మేత్రాసనం బిషప్ రాయిరాల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరగనున్న యాత్రకు ఈ ఏడాది సుమారు 50వేలు పైబడి భక్తులు వీరఘట్టం మండలంతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు ఉత్సవ కమిటీ అంచనా వేస్తున్నారు. ఈ యాత్రకు 70 మంది పోలీసు సిబ్బందితో పాలకొండ డిఎస్‌పి జీవి కృష్ణారావు ఆధ్వర్యంలో సిఐ మురళీధర్ పర్యవేక్షణలో వీరఘట్టం ఎస్సై ఎం.హరికృష్ణ గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే పాలకొండ, శ్రీకాకుళం, పార్వతీపురం డిపోల నుంచి మరియగిరి యాత్రకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను కూడా నడపనున్నారు.

# కొండడాబా పండగొచ్చింది



**కొత్తవలస (ప్రభాత వార్త) :**
కొండడాబా యాత్రకు సర్వం సిద్ధమైంది. పండగకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయి. కొత్తవలస మండల కేంద్రానికి సుమారు ఏడు కిలోమీటర్లు దూరంలో కొండ డాబా వద్ద వ్యాకులమాత పుణ్యక్షేత్ర యాత్ర మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. సుమారు 133 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన యాత్రకు ఉత్తరాంధ్రలో విశిష్ట స్థానముంది. ప్రతి ఏటా ఫిబ్రవరి నెల మొదటి ఆదివారం జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాతరకు ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున యాత్రికులు వస్తుంటారు. రోమన్ కేథలిక్‌లు అమితంగా పూజించే వ్యాకులమాత జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఫిబ్రవరి 5న యాత్రకు కొండడాబాలు విచారణ కర్త డాక్టర్ గొంగాడ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**నవదిన పూజలు ప్రారంభం :** ఈ నెల 27న ప్రధానార్చకులు బవిరి సురేష్‌బాబు పతాకా విష్కరణతో జాతర ప్రారంభమైంది. ప్రతి రోజూ సాయంత్రం 4.30 గంటలకు కొండ దిగువన శిలువ చెంత వ్యాకుల మాత జపమాలలు, దివ్యబలిపూజ, నవదిన ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 4న శనివారం విశాఖపట్నంలోని జ్ఞానాపురం నుంచి పాప పశ్చాత్తాప మహా పాదయాత్ర ప్రారంభమవుతుంది. 5న ఉదయం 4 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు దివ్య మేత్రాసన నూతన గురువులు దివ్య బలిపూజతో యాత్ర ముగుస్తుంది.

**ప్రత్యేక పోలీసు బందొబస్తు :** కొండడాబా వ్యాకులమాత జాతరలో యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 150 మంది పోలీసు సిబ్బందితో గట్టి బందొబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ ఎస్.బాల సూర్యారావు తెలిపారు. శని, ఆదివారం రెండు రోజుల పాటు జాతర జరుగుతుందని, యాత్రికులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని, మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని కోరారు.

# బాక్సింగ్ పోటీలకు బయల్దేరిన జట్టు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
పది రోజులుగా విజయనగరంలోని రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఉన్న బాక్సింగ్ కోర్టులో జాతీయ పోటీలకు శిక్షణ పొందిన బాక్సింగ్ క్రీడాకారులు ఆదివారం బయలుదేరి వెళ్లారు. భోపాల్‌లో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి ఐదో తేదీ వరకు జరిగే ఖేలో ఇండియా జాతీయ బాక్సింగ్ పోటీలకు రాష్ట్రం తరపున వీరు ప్రాతినిధ్యం వహించను న్నారు. 48 కేజీల విభాగంలో జి.అచ్యుతరావు, 51 కేజీల విభాగంలో ఎస్.జ్ఞానేశ్వరరావు, పి.ప్రసాద్, 60 కేజీల విభాగంలో బి.ప్రకాశ్, జి.అంజన్ కుమార్ జాతీయ పోటీలకు వెళ్లారు. వీరికి బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.మన్మధరావు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర జట్టుకు కోచ్‌గా జిల్లాకు చెందిన బి.ఈశ్వరరావు వ్యవహరించనున్నారు.

# గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో కలపండి



**పార్వతీపురం, జనవరి (ప్రభాత వార్త) :**
మండల పరిధిలో గల గిరి జన పంచాయతీ లైన అడారు, డి.కె.పట్నం, బుదురువాడ, గోచెక్క, డోకిశీల, రావికోన, వెలగవలస, సంఘంవలస, గంగా పురం, పెదమరికి గిరిజన గ్రామా లను షెడ్యూల్డ్ ఏరియాలో కలపాలని స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులు, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పీడక రాజన్న దొరను కలిసి వినతి అందజేశారు. స్పందించిన రాజన్న దొర మాట్లాడుతూ జీవో నెంబర్ 3పై రివ్యూ పిటీషన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టులో వేశామని, షెడ్యూల్ ఏరియాలో కలిపేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి కార్యాలయానికి పంపిందని తెలిపారు. షెడ్యూల్ ఏరియాలో కలపడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదన్నారు. రాజన్నదొరను కలిసిన వారిలో గోచెక్క ఎంపిటిసి వాటక సుందరరావు, అడారు సర్పంచ్ తాడంగి దిబ్బన్న , డి.కె.పట్నం సర్పంచ్ సీదరపు ఎర్రప్ప, బుదురు వాడ సర్పంచ్ వాటక ఎర్రప్ప, రావికోన సర్పంచ్ కద్రక రామస్వామి, వెలగవలస సర్పంచ్ మెల్లిక వెంకయ్య, డి.కె.పట్నం సచివాలయ కన్వీనర్ సీదరపు సూరయ్య, ఆరిక ప్రభాకరావు, తాడంగి సాయిబాబు, గిరిజన సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ



**బొబ్బిలి, జనవరి 29 (ప్రభాత వార్త) :**
యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.శశిభూషణరావు ఆధ్వర్యంలో మెట్టవలసలో ఆది వారం పదోతరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ముద్రించిన మోడల్ టెస్ట్ పేపర్స్‌ను పంపిణీ చేశారు. స్పందన స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ కాజా వేణుగోపాల్‌రావు సౌజన్యంతో 40 పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యారంగంలో వస్తున్న మార్పులను, ప్రణాళిక బద్ధంగా చదవటం కోసం కార్యాచరణ, మంచి ఫలితాల కోసం యుటిఎఫ్ చేస్తున్న కృషిని యుటిఎఫ్ నాయకులు విజయగౌరి, ప్రసన్నకుమార్, కేశవరావు, శశిభూషణరావు, రమేష్, కృష్ణ దాసు మాష్టారు వివరించారు. యుటిఎఫ్ ముద్రించిన మోడల్ టెస్ట్ పేపర్స్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ పువ్వులు మాధవరావు, మండలం వైస్ ఎంపీపీ శంకరరావు, పిఎంసి చైర్మన్ లక్ష్మంనాయుడు, పెద్దలు తౌడు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శివశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్పందన స్వచ్ఛంద సంస్థ నాయకులు శశి తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా క్రీడా పోటీలు



**వేపాడ, జనవరి 29 (ప్రభాత వార్త) :**
వేపాడ, వల్లంపూడి జంట గ్రామాలలో పరదేశమ్మ ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం రాత్రి రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీ లలో 14 టీమ్‌లు పాల్గొనగా ఎస్.కోటకు చెందిన టీమ్ మొదటి బహుమతిగా రూ.5 వేలు, వేపాడ టీమ్‌కు రెండో బహుమతిగా రూ.3 వేలను కమిటీ సభ్యులు, సర్పంచ్ మెల్లిపాక అర్జునమ్మ, ఎంపిటిసి గాడి గంగతల్లి చేతుల మీదుగా అందించారు. అలాగే కుండల పోటీల్లో విజేతలకు కూడా బహుమతులు అందించారు.

**ఆకట్టుకున్న ఎడ్ల పరుగు :**
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పరుగు పందేలు ఆకట్టుకున్నాయి. ఎడ్ల బళ్ల పరుగు విజేతలకు గ్రామ సర్పంచ్ ఎం.అర్జునమ్మ, ఎంపిటిసి గంగ తల్లి, కమిటీ సభ్యులు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

**అలరించిన గుర్రపు స్వారీ :**
మండలంలోని జాకీర్ గ్రామంలో ఆదివారం జరిగిన పైడమ్మ చిన్నమ్మలు పేరంటాలు, శ్రీ వీరాంజనేయ స్వామి 60వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గుర్రపు పరుగు పోటీలు హోరెత్తాయి. ఈ పోటీల్లో 11 మంది పాల్గొని తలబడ్డారు. విజేతలకు డిసిసి చైర్మన్ వి.వి.చిన్న రామనాయుడు, గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు, గ్రామ పెద్ద బుద్ధ అప్పలనాయుడు, ఎంపిటిసి టి.వి.రమణ, బుద్ధ కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బహుమతలను అందించారు. అనంతరం నిర్వహించిన సంగిడి రాళ్ల పోటీలు ఉర్రూతలూగించాయి.

# ప్రజల చెంతకే సంక్షేమ ఫలాలు



**పార్వతీపురం, జనవరి 29 (ప్రభాత వార్త) :**
ప్రజల చెంతకే నేరుగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. ఆదివారం పట్టణం లోని 6వ వార్డులో ఆయన పర్యటిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పథకం అమలులో భాగంగా ప్రజలకు అందుతున్న పలు సంక్షేమ పథకాలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ కింద ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. అక్కడ నిర్వహిస్తున్న అప్పడాల తయారీ, చేపల వ్యాపారం, నువ్వులు శుద్ధి చేస్తున్న వివిధ డ్వాక్రా సంఘల సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ఇతర డ్వాక్రా సభ్యులకు ఇటువంటివి తయారు చేయడంలో శిక్షణ ఇప్పిస్తుందని తెలిపారు. నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం, టిడ్కో హౌసింగ్‌పై అవగాహన కల్పిస్తూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ మజ్జి పారినాయుడు, పైదాప నాయుడు, రమణయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి



**వీరఘట్టం, జనవరి 29 ప్రభాతవార్త :**
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ప్రారంభించిన పాదయాత్ర పూర్తిగా విజయవంతం కావాలనీ మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు ఆకాంక్షించారు. ఆదివారం విలేకర్లుతో మాట్లాడారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4వేల కిలో మీటర్లు దూరం ఎటువంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని స్థానిక దుర్గమ్మ చెంతన పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుందని సైకో పోవాలి సైకిల్ రావాలని, ఎన్ని ఆంక్షలు విధించినా లోకేష్‌బాబు పాదయాత్ర ముందుకు సాగాలనీ, ఇందుకు తామంతా పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నామని ఆయన అన్నారు. యువగళం పేరు వింటేనే వైకాపా ముచ్చెమటలు పడుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు.

# మల్లమ్మగూడలో నాలుగిళ్లు దగ్ధం



**సీతంపేట, జనవరి 29 (ప్రభాత వార్త) :**
మండలంలోని కోడిశ పంచాయతీ మల్లమ్మ కొండ గూడలో శనివారం రాత్రి నాలుగు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.80వేల వరకు ఆస్తి నష్టం ఉంటుందని రెవెన్యూ అధికారులు అంచనా వేశారు. ఓ వృద్ధురాలు వంట చేస్తుండగా ఇంటికి నిప్పంటుకుందని గ్రామస్తులు తెలిపారు. సవర భారతి, సవర రామన్న, సవర మంగయ్య, సవర మొఖలింగం ఇళ్లు కాలిపోయాయి. ఇళ్లలో ఉన్న రూ.30వేలు నగదు, తిండి గింజలు కాలి బూడిదైనట్లు బాధితులు తెలిపారు. కుసిమి సర్పంచ్ సవర కూర్మారావు సందర్శించి బాధితులను ఓదార్చారు. తహశీల్దార్ నరసింహమూర్తి ఆదేశాల మేరకు విఆర్ఒ రవి సందర్శించి నష్టాన్ని అంచనా వేశారు.

## వినరో భాగ్యము విష్ణుకథ లిరికల్ సాంగ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరోభాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రంతో మురళీ కిషోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో కిరణ్ సరసన కశ్మీర పర్దేశీ నటిస్తోంది. ఇదివరకే



విడుదల చేసిన పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి దర్శన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతగా బాబు వ్యవహరిస్తున్నారు.. సత్యగమిడి, శరత్ చంద్రనాయుడు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఫిబ్రవరి 17న విడుదల కానుంది.


# గుండెల మీద చెయ్యేసుకుని వచ్చేయచ్చు ఈసినిమాకు: విశ్వక్‌సేన్

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓవైపు భారీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ చిన్న సినిమాలతో పెద్దవిజయాలను అందుకుంటుంది.. దానికి ఉత్తమ ఉదాహరణ డీజే టిల్లు.. గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన ఈచిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే.. ఈ ఏడాది కూడ ఆ స్థాయిలో అలరించటాఇకి సితార సంస్థ రెడీ అవుతోంది.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా 'బుట్టబొమ్మ'.. సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య నిర్మాతలు.. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన వినోదంలో కథేముందో పాటకు ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది.. యువత ఈసిఇమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది.. ఈనేపథ్యంలో ఇప్పటికే ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్న యూనిట్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది.. హైదరాబాద్‌లోని ఎఎంబి మాల్‌లో జరిగిన ట్రైలర్ లాంచ్ వేడకకు యువసంచలనం విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా విడుదలైన ట్రైలర్, టైటిల్‌కు తగ్గట్టే అందంగా ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. బుట్టబొమ్మ కథ ఆరకు ప్రాంతంలో జరుగుతుంది.. అరకులోని అందమైన లొకేషన్స్‌ను చూపిసూఇ ట్రైలర్ ఆహ్లాదకరంగా ప్రారంభమైంది.. ఇందులో అనిఖా సురేంద్రన్ ఒక సాధారణ మధ్యతరగతి యువతిగా కన్పిస్తోంది.. చిన్నచిన్న కోరికలు , కొన్ని బాధ్యతలు, వయసొచ్చిన ఆడపిల్ల ఉన్న తండ్రి పడే ఆందోళన మధ్య ఆమె పాత్ర పరిచయమైంది.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, నిజానికి ఈ చిత్రంలో తాను నటించాల్సి ఉందన్నారు. కానీ డేట్స్ కుదరకపోవటంతో చేయలేకపోయానని అన్నారు. ఇది నాకు




చాలా ఇష్టమైన కథ అన్నారు. గుండెల మీద చేయివేసుకుని వచ్చేయొచ్చు ఈసినిమాకు అంత బాగుంటుందని అన్నారు. అనిఖా, సూర్యలకు మొదటి సినిమాకే సితార బ్యానర్‌లో వంశీగారి నిర్మాణంలో నటించే అవకాశం రావటం అదృష్టమని అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ఇది ఒక మంచి పల్లెటూరి కథ అన్నారు. అయిదేళ్ల క్రితం ఉయ్యాల జంపాల అనే సినిమా చూశామని, అలాంటి సినిమాలో సస్పెన్స్‌లు, ట్విస్టులు ఉంటే ఎలా ఉంటుందో అలా ఉంటుందన్నారు. ఈ సినిమా ఈ మధ్య చిరంజీవి గారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరసింహారెడ్డి ఇలా ఎక్కువగా మాస్ చిత్రాలు చూశామని, ఇపుడు క్లాస్ సినిమా చూస్తారన్నారు. సస్పెన్స్‌తో కూడిన ఒక విలేజ్ లవ్‌స్టోరీ అన్నారు. కార్యక్రమంలో అనిఖా సురేంద్రన్, , సూర్య వశిష్ట, నటి నవ్యస్వామి మాట్లాడారు.

## మాస్ మహారాజా రవితేజ 'రావణాసుర' స్పెషల్ సాంగ్ రిలీజ్ డేట్



మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై ఇంటెన్స్ యాక్షర్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగం గా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. అభిషేక్ నామా, రవితేజ నిర్మాతలు. ఫస్ట్, స్పెషల్ ట్రాక్ గురించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ కలిసి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని మొదటి పాటను భీమ్స‌ కలిసి సంగీతం అందిస్తున్న ఈచిత్రంలోని మొదటి పాటను పాపులర్ మ్యూజిక్ వేదిక్ బ్యాండ్ శాంతి పీపుల్ చేతుల మీదుగా ఫిబ్రవరి 5న హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్ వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహిచని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈచిత్రం లో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కార్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవికి రావణాసుర ను థియేటర్లలో విడుదల చేయనున్నారు.




## వైరల్ అవుతున్న 'మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ' కవర్‌సాంగ్

పెళ్లిసందడి సినిమాలోని మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ... అనే పాట ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. వేటూరి రచన, కీరవాణి సంగీతంలో చిత్ర ఆలపించగా, అప్పట్లో కె.రాఘవేంద్రరావు అద్భుతంగా తెరకెక్కించారు. అప్పటి హీరోయిన్ రవళి అందంతోపాటు తన అభినయాన్ని కూడ




అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు.. దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఇదే పాటను మళ్లీ వర్ధమాన నటి రేఖా భోజ్ రీక్రియేట్ చేశారు.. అంతేకాకుండా ఈ కవర్ సాంగ్‌ను రాఘవేంద్రరావు చేతులమీదుగానే లాంచ్ చేయగా, యూట్యూబ్‌లో విడుదలైంది.. ఆ పాట పాట ఫ్లేవర్ ఎక్కడా పోకుండా చాలా అందంగా చిత్రీకరించిన ఈ పాటలో నటి రేఖా భోజ్ అభినయం , అందం హైలెట్‌గా నిలిచాయని నెటిజన్లు అంటున్నారు. స్వల్ప వ్యవధిలోనే ఈ పాట సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది..

## హీరో అరవింద్ కొత్త చిత్రం ఎస్.ఐ.టి ఫస్ట్‌లుక్

అరవింద్ కృష్ణ రతజ్ రామన్ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటించిన చిత్రం ఎస్ఐటి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఎస్ఎన్ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వైజాగ్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై అరవింద్ కృష్ణరజత్ రాఘవ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటిస్తున్నారు..



విబిఆర్ దర్శకత్వం వహిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. స్క్రీన్‌ప్లే హైలెట్‌గా నిర్మితం అవుతోంది.. కౌశిక్ మేకల అనిల్ రాథోడ్,రుచిత సాదినేని ముఖ్యపాత్రలు పోషించారు.. ఇప్పటికే విడుదలైన ఈ సిసిమా టైటిల్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ బంపర్ ఆఫర్

ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న దహనం అనే సినిమా మార్చి రెండో వారంలో విడుదలకు సిద్ధమైంది.. ఒక నాలుగు దశాబ్దాల క్రితం జరిగిన కొన్ని యదార్ధ సంఘటనలు ఆధారంగా నిర్మించబడిన ఈచిత్రం ఇప్పటికే ఆరు అంతర్జాతీయ ఫిల్మ్‌ఫేర్ అవార్డులను అందకుంది.. ఈచిత్రంలోని గరళం తాగినోడు గంగమ్మ మొగుడు అనే పాట పాట మంచి సాహిత్య విలువలతో ఆలోచింపజేసేలా ఉంది.. ఈ పాటను రిలీజ్ చేస్తూ పాడితే లక్ష, ఆడితే లక్ష మరియు తదుపరి



చిత్రంలో అవకాశం అనే పోటీని నిర్వహిస్తున్నట్టు నిర్మాత డాక్టర్ సతీష్ తెలిపారు. ఈ పాట ఒఎఫ్ఎం యూట్యూబ్ ఛానల్‌లో ఉంచటం జరిగింది.. ఈపాటను డౌన్‌లోడ్‌చేసుకుని తమదైన బాణీలో పాడి లేదామంచి డ్యాన్స్ కంపోజ్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు.. ఎవరి పోస్ట్‌కు ఎక్కువ వ్యూస్ వస్తే వారిని విజేతలుగా ప్రకటిస్తామన్నారు.. హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు.. ఫిబ్రవరి 28 వరకు పోటీ దారులు వారి పాటను పంపొచ్చని అన్నారు. కార్యక్రమంలో హీరో ఆదిత్యఓం. డైరెక్టర్ మూర్తిసాయి పాల్గొన్నారు.

## చెడ్డిగ్యాంగ్ తమాషా.. సంగతులు



అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ కానుంది.. ఈసినిమా టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ విడుదల చేశారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మా మూవీ టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ , టీజర్‌ను దర్శకుడు నాగ్‌అశ్విన్ , ట్రైలర్‌ను హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రిలీజ్ చేశారని తెలిపారు. టీజర్ ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. బిజినెస్ పరంగా కూడ చాలా హ్యాపీగా ఉన్నామన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈసినిమాను ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

## క్రీడాకారులకు యూనిఫామ్ డ్రస్సులు పంపిణీ



మందస, జనవరి 29 ప్రభాతవార్త

మందస మండలం లోహరిబంద పంచాయతీ గొల్లల పాలెం గ్రామంలో కబడ్డీ క్రీడాకారులకు యూనిఫాం డ్రస్సులు కావాలని స్థానిక గ్రామపెద్దలు, యువకులు జుత్తు తాతారావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జెటిఆర్ యువసేన సభ్యులను పంపించి ఆ గ్రామ కబడ్డీ క్రీడాకారులకు డ్రస్సులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ యువత విద్య, క్రీడల్లో రాణించాలని, యువతకు నా సేవలు ఎప్పుడూ అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోహరిబంద తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి అందాల రామారావు మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## అంతర జిల్లా ఫుట్‌బాల్‌లో ప్రతిభ చాటిన సెయింట్ క్లారెట్ విద్యార్థులు



నరసన్నపేట, జనవరి 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర జిల్లాల 66వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 బాలబాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ 2022-23 తాడేపల్లిగూడెంలో జరిగిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో శ్రీకాకుళం జిల్లా 3వ స్థానం కైవసం చేసుకుంది. దానిలో స్థానిక నరసన్నపేట సెయింట్ క్లారెట్ స్కూల్ విద్యార్థులు కోలా జోష్ రత్నాకర్ మరియు బొమ్మాళి గౌతమ్ సాయి పాల్గొని విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విద్యార్థులలో ఒకరైన బొమ్మాళి గౌతమ్ సాయి అండర్ 14లో జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీల్లో వీరిద్దరూ గెలుపొందడం పలువురు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ బాలాకుమార్ మాట్లాడుతూ ఈ విధంగా గెలుపొందడం వీరి కృషికి నిదర్శమని మరియు వెన్నంటి ఉండి ఫుట్‌బాల్ క్రీడను ప్రోత్సహించిన తల్లిదండ్రుల యొక్క గొప్పతనం అని అన్నారు. అదే విధంగా వీరికి తర్ఫీదు ఇచ్చిన పిఇటి మాస్టర్స్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ ఫాదర్ బాలకుమార్, మేనేజర్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ జేమ్స్, అడ్మినిస్ట్రేటర్ పాదర్ శిబు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## విజయగౌరి జ్ఞాపకార్థం ఎన్ఎంఎంఎస్ టెస్ట్



జలుమూరు, జనవరి 29 ప్రభాతవార్త



మండలంలోని కరవంజి పాఠశాలలో దేసూల విజయగౌరి జ్ఞాపకార్థం మండల పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఎన్ఎంఎఎంఎస్ మోడల్ టెస్ట్ నిర్వహించినట్లు మాధవరావు, దుర్గా ప్రసాద్ తెలిపారు. ముఖ్య అతిథ ులుగా పిఆర్‌టియుకు చెందిన మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, గౌరవ అధ్యక్షులు బైరి అప్పారావు, డి.కేశవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముందుగా విజయగౌరి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎన్ఎంఎంఎస్ టెస్ట్‌లో 160 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను రావాడ హేమశిరీష (కరవంజ మోడల్ స్కూల్), ఎస్.చరణ్ (కవరంజ మోడల్ స్కూల్), చెంచల ప్రవీణ్ (జెడ్పీహెచ్ఎస్ యలమంచిలి), ప్రోత్సాహక బహుమతులు కంబకాయ, బుడితి జెడ్పీహెచ్ స్కూల్స్ కైవసం చేసుకున్నారు. ఈ బహుమతులను ముఖ్య అతిథులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు శాఖకు చెందిన రఘుమాస్టార్, ఆయా శాఖల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు, సిఆర్‌పి వైకుంఠరావు ప్రధానంగా గ్రామ సర్పంచ్ నేతాజీ పాల్గొన్నారు.

## గారలో రక్తదాన శిబిరం

గార, జనవరి 29 ప్రభాతవార్త

గార పంచాయతీలో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సంస్థకు ఈ రక్తంను అందిస్తున్నామని సాయి సేవకులు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన ఎంఎంసి మాజీ చైర్మన్ పి.వి.రమణమూర్తి రక్తదానం చేసిన యువకులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో బోరవానిపేట, గార సాయిభక్తులు పాల్గొన్నారు.

## జీవామృతంతో బహుళ ప్రయోజనాలు




ఆమదాలవలస, జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాకుళం మండలం సింగుపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఎన్.నరసింహులు రైతు చేత 500 లీటర్ల ద్రవ జీవామృతాన్ని తయారు చేయించారు. ఈ జీవామృతం తయారీకి ఖర్చు అనేది ఏమీ ఉండదని అలాగే దేశవాళీ ఆవుమూత్రం, పేడ, బెల్లం మరియు ఏదైనా పప్పుదినుసులుపిండి ఉపయోగించి ఈ జీవామృతాన్ని తయారు చేసుకుంటారు. ఈ విధంగా పూర్తిగా ప్రకృతి సేద్యపద్ధతిలో తయారు చేసుకున్న జీవామృతాన్ని పంటలకు ఉపయోగించడం వలన నేల సారవంతంగా మారి పంట పెరుగుదులకు అవసరమైన సూక్ష్మజీవులు మరియు పోషకాలు అన్నీ కూడా లభిస్తాయని అలాగే రసాయన వ్యవసాయంలో పంటలు పండిస్తే రైతులకు పెట్టుబడులు చాలా అధికంగా మారి నేల చౌడు బారిపోయి తద్వారా పంటలు దిగుబడి తగ్గిపోతుందని అందువలన రైతులందరూ ఈ ప్రకృతి వ్యవసాయం చేస్తే దిగుబడిపరంగా అద్భుతమైన మెరుగైన ఫలితాలు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ డైరెక్టర్ కొమ్ము రమణమూర్తి, కోఆర్డినేటర్ వై.అప్పన్న పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతత



కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతంగా ఉంటాయని ప్రముఖ ప్రవచనకారులు గంటా జగన్నాథంనాయుడు (విశాఖపట్నం) అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీపురం పంచాయతీ పూడికలపాడు శ్రీరామమందిర ప్రాంగణంలో సత్సంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషి భక్తితత్వాన్ని అలవర్చుకోవాలని ఆయన కోరారు. సనపల కరుణ్‌కుమార్ శ్రీరామకృష్ణ రమణ కరుణ గీతాశ్రమం వారి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు కోటబొమ్మాళి ఆర్య సమాజం వారిచే మహాయజ్ఞం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అమస్థానంద స్వామి, నర్సింహస్వామి, బొడ్డేపల్లి అప్పన్ననాయుడు, బాడాన వెంకటనాయుడు, బాడాన అప్పారావు తదితర ప్రవచనకారులు హాజరు కాగా చింతాడ పార్వతీశం, సంజీవమ్మ దంపతులు కుటుంబ సభ్యులు నేతింటి సిమ్మన్న, పుష్పలత దంపతుల వారిచే నారాయణసేవ (అన్నప్రసాదం) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంత గ్రామాల భక్తులు, గ్రామంలోని భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభావితం కలిగిన నాయకులుగా ప్రతిఒక్కరూ ఎదగాలి



కొత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త

ప్రభావితం కలిగిన నాయకులుగా ప్రతి ఒక్కరూ ఎదగాలని జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ సంస్థ ప్రతినిధి జేసీ రాజేష్‌కుమార్ ఉట్టి అన్నారు. ఆదివారం మండలంలోని గురండి గ్రామంలో స్థానిక సర్పంచ్ బోర సింహాద్రినాయుడు అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి జేసీ రాజేష్‌కుమార్ ఉట్టి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాయకులుగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. జేసీఐ సంస్థలో సభ్యులుగా చేరడం వలన ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లవచ్చున్నారు. అలాగే ఒక ప్రభావవంతమైన నాయకులుగా మరియు వాక్చాతుర్యం కలిగిన స్పీకర్ గాను, మంచి వ్యాపార లక్షణాలు కలిగిన వ్యక్తిగా ఎదగవచ్చున్నారు. సంస్థ ద్వారా ప్రతి ఒక్కరికీ మంచి వ్యాపార అవకాశాలు ఉంటూ చక్కని అవకాశాలతో కూడిన లబ్ధి పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, జేసీఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, జేసీ సంతోష్ దూసి గ్రామ యువత పాల్గొన్నారు.

## జనసందోహం మధ్య గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



పాతపట్నం, జనవరి 29 ప్రభాతవార్త

పాతపట్నంలో ఆదివారం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి నాయకత్వంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అత్యంత జనసందోహం మధ్య ఘనంగా జరిగింది. పాతపట్నం 1వ సచివాలయ పరిధిలో గల పిల్లివీధి, చాకలవీధి, రెల్లివీధి, దేవాంగులవీధి, కొత్తదేవాంగులవీధి, ఉప్పరవీధిల్లో ప్రతి ఇంట ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మహిళలు హారతులు ఇచ్చి పువ్వులను చల్లుతూ స్వాగతం పలికారు. ప్రతి ఇంట ఎమ్మెల్యేకి ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామసుందరరావు, పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీపీ దొరసావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ నీలమణిదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స నారాయణమూర్తి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, పాతపట్నం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సవిరిగాన మమత, మోడల్ స్కూల్ చైర్మన్ పొత్తరకండి ధనుంజయరావు, మజ్జి తిరుపతిరావు, బొంగు శ్రీరాములు, కుప్పిలి జానకమ్మ, కొరసవాడ సర్పంచ్ డొక్కర ఉమా, కోదూరు సర్పంచ్ పనుకు మోహనరావు, బూరగాం సర్పంచ్ ప్రతినిధి ప్రహ్లాద పొల్లాయి, పెద్ద లోగిడి సర్పంచ్ దకర చిన్నారావు, దశరథపురం సర్పంచ్ డొక్కర పురుషోత్తం, సవిరిగాన కృష్ణారావు, సవ్వాన మురళీధరరావు, కనకల రామయ్య, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కడుము గ్రామాన్ని సందర్శించిన విద్యావేత్త 'సిరిపురం'



కొత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం కడుము గ్రామంలో విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం పర్యటించారు. ఈ మేరకు గ్రామంలో ఉన్న పలు సమస్యల గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కావున మీ అందరి సహాయ సహకారాలు ఆదరాభిమానాలు కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాతపట్నం నియోజకవర్గం వెనుకబడిన నియోజకవర్గంగా ప్రస్తుతం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఒక్క అవకాశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే గ్రామాల్లో చదువుకున్న నిరుద్యోగ యువతకు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలకు నూతన సంవత్సర కేలండర్‌లను సిరిపురం తేజేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో సిరిపురం మిత్రబృంద సభ్యులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## పోలీసుల ఆధ్వర్యంలో పలువురు వాహనదారులకు అవగాహన



కొత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త

కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఐలు ఆర్.వేణుగోపాల్, మురపాక గోవిందలు సంయుక్తంగా వాహన చోదకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆదివారం సాయంత్రం కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో స్థానిక సిఐ ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపత్యంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేనిదే వాహనాలపై తిరగరాదన్నారు. అలాగే వాహనాలకు అవసరమైన అన్ని పత్రాలు ఫోర్సులో ఉండాలని లేని పక్షంలో చర్యలకు గురి కాక తప్పదని వాహన చోదకులకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాటు వాహన చోదకులు అడిగినపలు అనుమానాలను సిఐ ఎస్సైలు నివృత్తి చేయడం విశేషం. ప్రధానంగా యువత లైసెన్స్‌లు లేకుండా ఆరుబయట తిరిగితే చట్టపరమైన తీసుకుంటామన్నారు. యువత ఎటువంటి అనుమతులు లేకుండా ట్రిపుల్ రైడింగులు జరుపుతున్నారని అటువంటి వారిపై ప్రత్యేక నిఘా వేసినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక సిఐ చేపట్టిన అవగాహన కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని శ్రద్ధగా వినడం విశేషం. ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలన్న తదితర అంశాలపై ఇచ్చిన కౌన్సెలింగ్ పట్ల ప్రతి ఒక్కరి నుంచి పోలీసుల పనితీరుకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కార్యక్రమంలో సిఐ ఆర్.వేణుగోపాల్ ఎస్సై ఎం.గోవింద, కానిస్టేబుల్ యువతతో పాటు పెద్దఎత్తున వాహన చోదకులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాలను పరామర్శించిన గౌతు శిరీష



శ్రీకాకుళం, జనవరి 29 ప్రభాతవార్త

వజ్రపుకొత్తూరు మండలం బెండి పంచాయతీ మహాదేవిపురం గ్రామానికి చెందిన మెట్ట వాసుదేవరావు, గూన బృందావనం, శిష్టు సారథినాయుడు బాధితుల రైతుల అమ్మకానికి సిద్ధంగా ఉన్న వరి ధాన్యం ఇటీవలే అగ్నికి ఆహుతి అయిన విషయం తెల్సిందే. వారి కుటుంబాలను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల వద్ద నుంచి పోలీసులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు దర్యాప్తు చేసి వెలికి తీయాలని కోరారు. పోలీసులు సానుకూలంగా స్పందించారని త్వరలో బాధితులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోహనరావు, శశి, దుర్యోధన, మెట్టరమణ, ఉమామహేశ్వరరావు, దాసరి జేజేరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమూర్తిరెడ్డి సేవలకు సత్కారం

ఇచ్ఛాపురం, జనవరి 29 ప్రభాతవార్త



రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి సేవలకు సత్కారం లభించింది. రాజమండ్రిలో జరిగిన రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా కాన్ఫరెన్స్‌లో గవర్నర్ ఎ.కె.ఎస్.వి.భాస్కరం కృష్ణమూర్తిరెడ్డి సేవలను గుర్తిస్తూ సన్మానం చేశారు. 20 మంది మాజీ జిల్లా గవర్నర్లు, సుమారు 1500 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్మానంతో తన బాధ్యత మరింత పెరిగిందని, సేవలను విస్తృత పరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.త్రినాధరెడ్డి, కె.ఎం.వి.ప్రసాదరావు, నవీన్, దినేష్, తులసీదాస్‌రెడ్డి, రోహిత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన గాత్రకచేరి



ఇచ్ఛాపురం, జనవరి 29 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం బాపూజీ కళామందిర్‌లో జరిగిన త్యాగరాజ 176వ ఆరాధనోత్సవంలో నిర్వహించిన గాత్రకచేరి అలరించింది. మండలం టి.బరంపురం గ్రామానికి చెందిన ఆలిండియా కళారంగం కార్యనిర్వాహక సభ్యులు తిప్పన ధనుంజయరెడ్డి, కాతిల రుక్మిణిరెడ్డి, పటాన రాహిత్యరెడ్డిలు గాత్రకచేరి నిర్వహించారు. వినోద్‌కుమార్ మృదంగం అందించారు. సత్యన్నారాయణశర్మ, సూర్యప్రసాద్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మలు అభినందించారు.

## మృతుని కుటుంబానికి జనసైనికులు వితరణ



ఇచ్ఛాపురం, జనవరి 29 ప్రభాతవార్త

మండలం లొద్దపుట్టి గ్రామానికి చెందిన బుడ్డెపు వెంకటేష్ అనే జనసైనికుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ కుటుంబానికి జనసైనికులు 5వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. జనసేన నాయకులు దాసరి రాజు ఈ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో తిప్పన సురేష్, చలపతి, చింటు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ కలయిక

సారవకోట, జనవరి 29 ప్రభాతవార్త



1979-80 విద్యా సంవత్సరంనకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం, మరణించిన విద్యార్థులకు నివాళులు అర్పించారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది.

30-1Pg10:Layout 1 1/30/23 12:02 AM Page 1



ఆట

# భారత్ స్పిన్నర్ల ధాటికి కివీస్‌కు వణుకు



## 99 పరుగులకే ఆలౌట్ అయిన న్యూజిలాండ్‌జట్టు

### ఆరు వికెట్ల తేడాతో భారత్ విక్టరీ

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్

**లక్నో:** న్యూజిలాండ్‌తోజరిగిన కీలక రెండో టి20 మ్యాచ్‌లో ఆదివారం భారత బౌలర్లు ఈసారి సత్తాచూపించారు. న్యూజిలాండ్ బ్యాటర్లు మొత్తంచేతులెత్తేసారు. భారత్ స్పిన్ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడారు. దాంతోముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 99 పరుగులు మాత్రమేచేసి చెత్తరికార్డు తమపేరిట రాసుకుంది. టి20 ఫార్మాట్‌లో న్యూజిలాండ్‌కు ఇది అతితక్కువ స్కోరు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కెప్టెన్ మిచెల్‌శాంట్నర్ 19 నాటౌట్‌గా నిలిచాడు. ఒక్కడే టాప్‌స్కోరరుగా నిలిచాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ రెండు వికెట్లు తీయగా హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేంద్రచాహల్, దీపక్‌హుడా, కుల్దీప్‌యాదవ్ తలోవికెట్‌తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది.పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉండటంతో రెండో ఓవర్‌లోనే స్పిన్నర్‌ను రంగంలోకి దింపిన హార్థిక్ పాండ్యా ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో డేంజరస్‌ఫిన్ అలెన్‌ను యుజ్వేంద్రచాహల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా మరుసటిఓవర్‌లో సుందర్‌సూపర్‌ఫామ్‌లో ఉన్న డెవాన్‌కాన్వే 11 పరుగులకే క్యాచౌట్‌గా క్రీజును వీడేలాచేసాడు. దాంతో పవర్‌ప్లేలో న్యూజిలాండ్ 2 వికెట్లనష్టానికి 33 పరుగులేచేసింది. పవర్‌ప్లే తర్వాత దీప్‌హుడా స్టన్నింగ్ డెలివరీతో గ్లేన్‌ఫిలిప్స్ ఐదు పరుగులకే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బౌండరీతో జోరుచూపించిన డారిల్ మిచెల్‌ను కుల్దీప్‌యాదవ్ సూపర్‌స్పిన్‌తో విడదీసాడు డారిల్‌మిచెల్‌ఖు ఎనిమిదిపరుగులవద్దనే ఔట్‌చేసాడు. ఈ వికెట్ ఈమ్యాచ్‌కే హైలైట్ అని చెప్పాలి. ఈక్రమంలో ఆత్మరక్షణగా ఆడిన చాప్‌మాన్ 14ను కుల్దీప్ సూపర్‌ఫీల్డింగ్‌తో రనౌట్‌చేసాడు. ఈక్రమంలో నిదానంగా ఆడుతున్న బ్రేస్‌వెల్ 14ను పాండ్యా పెవిలియన్‌చేర్చగా అర్ష్‌దీప్‌సింగ్ తన 18వ ఓవర్‌లో సోధీ ఒకటి, ఫెర్గ్గూసన్ లను పరుగులులేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. 19వ ఓవర్‌లో జకోబ్ బౌండరీబాదడంతో 11పరుగులురాగా చివరి ఓవర్‌ను కట్టడిగా వేసిన అర్ష్‌దీప్‌సింగ్ ఐదు పరుగులు మాత్రమే ఇచ్చి కివీస్‌ను స్వల్పస్కోరుకు పరిమితంచేసారు. ఈమ్యాచ్‌లో 13 ఓవర్లు వేసిన భారత స్పిన్నర్లు 55 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లుతీసారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్ నిలిచాడు. రెండోమ్యాచ్ భారత్ విజయంతో టి20 సిరీస్ సమం అయింది. మూడో నిర్ణయాత్మక టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్ వేదికగాజరుగుతుంది. 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగినభారత్ 17 పరుగు లవద్ద గిల్ వికెట్‌ను కోల్పోయింది. రాహుల్ త్రిపాఠితోకలిసి మరో ఓపెనర్ ఇషాన్‌కిషన్ 32 బంతుల్లో 19 పరుగులుచేసి మెరుగుపరిచాడు. కానీ జట్టు స్కోరు 46 పరుగులవద్ద ఇషాన్ రనౌట్ అయ్యాడు. కాసేపటికే ఇష్‌సోధీ బౌలింగ్‌లో రాహుల్‌త్రిపాటి స్వీప్‌షాట్‌కు యత్నించి బౌండరీలైన్‌దగ్గరున్న గ్లెన్‌ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 10.4ఓవర్లలో 50 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. బ్రాస్‌వెల్‌వేసిన 13వ ఓవర్ చివరిబంతికి సూర్యకుమార్‌యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను ఫీల్డర్ అందుకోవడంలో విఫలం అయ్యాడు. గ్లెన్‌ఫిలిప్స్‌వేసిన మరుసటి ఓవర్‌లోడ్రామా చోటుచేసుకుంది. సూర్య రివర్స్ స్వీప్‌షాట్‌ఆడేందుకు యత్నించి విఫలం కాగా న్యూజిలాండ్ పీల్డర్లు అప్పీలుచేసారు. కానీ సూర్య సింగిల్‌కోసం పరుగెత్తి నాన్‌స్ట్రయికర్ ఎండ్‌లో ఉన్న వాషింగ్టన్‌సుందర్ వారించాడు. కానీ సూర్యపరిగెత్తుకుంట రావడంతో సుందర్ తన వికెట్ వదిలేసుకున్నాడు. దీనంతో భారత్ 70 పరుగులవద్ద నాలుగోవికెట్‌నష్టపోయింది. తర్వాత సూర్య 31 బంతుల్లో 26 నాటౌట్, హార్థిక్20 బంతుల్లో 15 నాటౌట్‌గా నిలిచారు. ఎలాంటి రిస్క్‌లేకుండా ఇద్దరూ ఐదో వికెట్‌కు 31పరుగులు జోడించారు. ఇక చివరి రెండు ఓవర్లలో టీమిండియా విజయానికి 13 పరుగులు అవసరం అయ్యాయి. ఫెర్గుసన్ వేసిన 19వ ఓవర్‌లో హార్థిక్ బౌండరీ బాదాడు. 47 బంతులతర్వాత ఫోర్‌రావడం ఇదే తొలిసారి. చివరిలో టీమిండియా విజయానికి ఆరుపరుగులు కావాల్సి వచ్చింది. 193.వ ఓవర్‌లోసూర్య ఇచ్చిన రిటర్న్‌క్యాచ్‌ను బౌలర్ టిక్నర్ అందుకోలేకపోవడంతో సింగిల్‌వచ్చింది. దీనితో భారత్ విజయానికి 3 బంతుల్లో నాలుగుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాత బంతికి సింగిల్‌రావడంతో రెండు బంతుల్లో మూడు పరుగులుగా మారింది. మిడాఫ్‌మీదుగా ఫోర్‌కొట్టిన సూర్య జట్టును గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో సూర్య బాదిన ఏకైక బౌండరీ ఇదేకావడం గమనార్హం.



## అండర్19 మహిళల టి-20

# ప్రపంచకప్ విజేతగా భారత్

### 68 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్

### భారత్ ఉమన్ బౌలర్ల సంచలన ప్రదర్శన

**పోచెఫ్‌స్ట్రూమ్:** అండర్19 మహిళల టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సంచలన ప్రదర్శనలతో టైటిల్‌దిశగా అడుగులు వేసింది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో భారత బౌలర్లు విజృంభించడంతో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 17.4 ఓవర్లలో కేవలం 68 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌ను ముద్దాడారు. 14.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సాధించారు. దీనితో మొట్టమొదటి అండర్19 టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. టిటాస్ సాధు, అర్చనాదేవి, పర్శవిచోప్రా తలో రెండు వికెట్లుతీసి ఇంగ్లండ్ వెన్ను విరిచేసారు. మన్నత్ కశ్యప్, షెపాలివర్మ, సోనమ్ యాదవ్ చెరోవికెట్‌తీసి తమ పాత్రలకు న్యాయంచేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో నియామ్ హోలాండ్ 10, ర్యానా మెక్‌డొనాల్డ్‌గే 19, అలెక్సా స్టోన్‌హౌస్ 11, సోఫీ స్మేల్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా కూడా ఆరంభంలోనే తడబడుతోంది. 3.4 ఓవర్లలోనే భారత జట్టు ఫామ్‌లో ఉన్న ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఐదు ఓవర్ల తర్వాత టీమిండియా స్కోరు 27/2గా ఉంది. షెపాలి వర్మ శ్వేత్‌సెహ్రావత్ ఐదు తక్కువస్కోర్లకే పవిలియన్‌చేరారు. తెలుగు అమ్మాయి గొంగడి త్రిషతో కలిసి మూడో నంబర్ బ్యాటర్ సైమ్యతివారి స్కోరుబోర్డును ముందుకుతీసుకెళ్లారు. పదిఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్లనష్టానికి 48 పరుగులుచేసిన భారత్ విజయానికి చేరువయింది. ఆరంభంలో అప్రమత్తంగా బ్యాటింగ్‌చేసిన త్రిష జట్టును సురక్షిత స్థితిలో నిలిపాక బ్యాట్‌ఝుళిపించింది. 29 బంతుల్లో 24 పరుగులుచేసిన త్రిష విజయానికి మూడు పరుగుల దూరంలో ఔట్ అయింది. హ్రిశిత బసుతోకలిసి సౌమ్య తివారి 37 బంతుల్లో 24 నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు. ఇంగ్లండ్ జట్టులో హన్నా బేకర్, కెప్టెన్‌గ్రేస్ స్కీవెన్స్ తలోవికెట్‌తీసారు.

# ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా నొవాక్ జకోవిచ్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా సెర్బియన్ టెన్నిస్‌స్టార్ నొవాక్ జకోవిచ్ నిలిచాడు. గ్రీస్‌కు చెందినమూడో సీడ్ సిట్సిపాస్‌తో ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో 6:3, 7:6, 7:6తేడాతో జకోవిచ్ వరుస సెట్లలో గెలుపొందాడు. దీనితో రికార్డుస్థాయిలో పదోసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించిన ఆటగాడిగా రఫెల్ నాదల్(22) రికార్డును జకోవిచ్ సమం చేసాడు. ఆస్ట్రేలియాఓపెన్ గెలవడంద్వారా జోకర్‌మరోసారి టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకోనున్నాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన ఫైనల్‌లో 35 ఏళ్ల జకోవిచ్ తన అనుభవాన్ని రంగరించి ఆడాడు. మూడోసెట్‌లోను ప్రత్యర్థిపై ఆధిక్యాన్ని కనబరిచాడు. 2021 ఫ్రెంచ్‌ఓపెన్‌ఫైనల్‌లో సిట్సిపాస్‌ను ఓడించిన జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్‌లోనూ అదేఫలితాన్ని పునరావృతంచేసాడు. దీనితో సిట్సిపాక్‌పై తన విజయాల రికార్డును జకోవిచ్ 11:2కు మార్చుకోగలిగాడు. ఆసీస్ ఓపెన్ ఫైనల్‌లో గెలవగానే జకోవిచ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లోజకోవిచ్‌వరుసగా 28 మ్యాచ్‌లు గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ గెలిచిన ఆటగాల్లపరంగాచూస్తే 22 టైటిళ్లతో నాదల్ తొలిస్థానంలో ఉన్నాడు. జకోవిచ్ ఇపుడు ఆతడినిసమం చేసాడు. రోజర్ ఫెదరర్ 20 గ్రాండ్‌స్లామ్ విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. కరోనా వ్యాక్సిన్ వేయించుకోలేదన్న కారణంతోయుఎస్ ఓపెన్‌కు దూరం అయ్యాడు. కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకుని జకోవిచ్‌ను అమెరికా దేశంలోకి అనుమతించలేదు. దాంతో తాను యుఎస్ ఓపెన్‌లో ఆడలేకపోతున్నట్లు జకోవిచ్ తెలిపాడు. జకోవిచ్ యుఎస్ ఓపెన్‌టైటిల్‌ఖు మూడుసార్లు గెలిచాడు. ఆరుసార్లు రన్నరప్‌గా నిలిచాడు.

# వన్డే ప్రపంచకప్ ఈ సారి భారత్‌దే

### బిసిసిఐ మాజీ ఛీఫ్ గంగూలీ ధీమా



**న్యూఢిల్లీ, జనవరి 29:** స్వదేశంలో ఈ ఏడాది జరగనున్న వన్డేప్రపంచకప్‌ను భారత్‌కచ్చితంగా గెలుచుకుంటుందని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయ పడ్డారు. భారత జట్టుకు అన్ని విభాగాల్లో సమంగా ఉందని ప్రపంచకప్‌లోకూడా అదరగొడుతుందని గంగూలీ జోస్యం చెప్పాడు. కాగా 2013లోఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటినుంచి ఒక్క ఐసిసి టైటిల్‌ను కూడా టీమిం డియా సొంతంచేసుకోలేకపోయింది. ఈ క్రమంలో వన్డేప్ర పంచకప్‌ను గెలిచి పదేళ్లనిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ప్రపంచ క్రికెట్‌లో భారతజట్టు ఎప్పటికీ బలమైన జట్టుగానే ఉంటుంది. భారత్‌వద్ద ఎంతోమందిప్రతిభ ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. ఎప్పటికీ టీమిండియా బలమైన జట్టుగారాదు. ప్రస్తుతం చాలామందిఆటగాళ్లకు ఆడేఅవకాశంకూడా రావడంలేదు. రాహుల్‌ద్రవిడ్, రోహిత్‌శర్మ, సెల్కక్టర్లకు నేను ఒకే సలహా ఇవ్వాల నిభావస్తున్నట్లు గంగూలీ చెప్పాడు.ప్రపంచ కప్‌వ రకూ అదే జట్టును కొనసాగించాలని, ప్రపంచకప్‌లాంటి మార్క్యీ ఇవెంట్‌లో ధైర్యంగా ఆడాలని, ట్రోఫీని గెలిచిన ఆటడినా ఫియర్‌లెస్‌క్రికెట్ కావాలని శుభ్‌మన్‌గిల్, రోహి త్‌శర్మ, విరాట్‌కోహ్లి, సూర్యకుమార్‌యాదవ్; హార్థిక్ పాం డ్యావంటిస్టార్ ఆటగాళ్లప్రస్తుతం భారత జట్టులో ఉన్నా రని, బుమ్రా జడేజా కూడా తిరిగి జట్టులో చేరుతున్నా రని కాబటి భారత జట్టుకు తిరుగుండదని గంగూలీ వెల్ల డించాడు. కాగా వన్డే, టి20ల్లో టీమిండియా నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# వచ్చే నెల నుంచి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** 2023 సంవత్సరం మొదటి నెల ముగియబోతోంది. ఆ తర్వాత కొత్త నెల కొత్త మార్పులతో ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 1 నుంచి అనేక నియమాలు మార బోతున్నాయి. వీటి ప్రభావం సామాన్య ప్రజలపై కూడా ఉంటుంది. దీనితో పాటు ఆర్థిక మంత్రి




నిర్మలా సీతారామన్ కూడా ఇదే రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇందులో అనేక ప్రకటనలు ఉండవచ్చు. కొన్ని నియమాలు కూడా మార వచ్చు. నివేదిక ప్రకారం జనవరి 31 నుంచి ట్రాఫిక్, ప్యాకేజింగ్, గేమింగ్, ఆదాయపు పన్ను శాఖ, వేతనానికి సంబంధించిన కొన్ని నిబంధనలు ప్రారంభమవుతాయి. ముందస్తుగా కొన్ని నిబంధనలు తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే ప్రతి నెల కొత్త క్తొ రూల్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు, వాహనాలు, ఆదాయానికి సంబంధించి ట్యాక్స్ విషయంలో నిబంధనలు మారుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరంకానున్నాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు నేరుగా ఖాతా నుంచి తీసివేయబడతాయి. రూ.10వేల వరకు జరిమానా విధించవచ్చు. లేన్ వెలుపల డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయ్యే అవకాశం ఉంది. దీంతో వాహనదారుల జేబులకు చిల్లులుపడే అవకాశం ఉండడంతో పాటు కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ కోసం కొత్త నిబంధనలు ముసాయిదాను విడుదలచేసింది. ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీని ప్రకారం స్వీయ నియంత్రణ సంస్థతో నమోదు చేసుకున్న అన్ని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు రిజిస్ట్రేషన్ సైన్ తప్పనిసరి. దీనితోపాటు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో నమోదు చేసుకోవడం కూడా అవసరం. గేమ్‌లో పాల్గొన్న గేమర్‌ల ఉపసంహారణలు, రీఫండ్‌లు, ఫీజుల గురించిన సమాచారం కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి కొత్త ప్యాకే జింగ్ నిబంధనలుఅమలు చేయనుంది. కొత్త నిబంధనల వల్ల ప్రజలకు కూడా ప్రయోజనం ఉంటుంది. ఎడిబుల్ ఆయిల్, మైదా, బిస్కెట్లు, పాలు, నీళ్లు, బేబీ ఫుడ్, సిమెంట్ బ్యాగులు, డిటర్జెంట్లు, బ్రెడ్, పప్పులు, తృణ ధాన్యాలు వంటి 19 రకాల వస్తువుల ప్యాకింగ్‌పై సమాచారం అందించడం తప్పనిసరి. ఇందులో మూలం దేశం, తయారీ తేదీ, బరువు ఉంటాయి. జనవరి 31 తర్వాత ఆదాయపు పన్ను శాఖలోని అనేక నిబంధనలు మారవచ్చు. 2023-24 బడ్జెట్‌లో ప్రకటించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సి కింద ప్రభుత్వ పథకాలపై పన్నుమినహాయింపు సౌకర్యం అందుబాటులో ఉంది. ఇందులో కూడా మార్పులు ఉండ వచ్చు. 2014 సంవత్సరం నుంచి, మినహాయింపు గరిష్టపరిపతి రూ.1.5 లక్షలు. కానీ నివేదిక ప్రకారం, దీని పరిమితి రూ.2.5 లక్షల వరకు పెరుగుతుంది. ఇది కాకుండా, గృహరుణ మినహాయింపును కూడా పెంచాలని భావిస్తున్నారు. 2023బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త అందించనున్నట్లుతెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతం ఫిట్‌మెంట్‌ఫ్యాక్టర్‌లో పెరుగుదలఉండవచ్చు. ప్రస్తుతం రూ.18వేలుగా ఉన్న కనీస వేతనం రూ. 26వేలకు పెంచవచ్చు.

# దిగిరానున్న గోధుమ పిండి ధర..

**ముంబై, జనవరి 29:** గత కొంత కాలంగా పెరుగుతూ వస్తున్న గోధుమల ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా క్వింటాల్ గోధుమలకు రూ.2,350 రిజర్వ్‌ధరతో పాటు రవాణా ఖర్చుతో పాటు ఫిబ్రవరి 1 నుంచి వారం ప్రకటించింది. ఈ గోధుమలతో చేసిన పిండిని కిలో రూ.29.50-30 కంటే ఎక్కువ ధరకు విక్రయించారు. ప్రస్తుతం కిలో పిండిధర రూ.36 -38గా ఉంది. ఈ కోణంలో చూస్తే పిండి రూ.6 నుంచి రూ.8 వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ 30లక్షల టన్నులలో ఎఫ్‌సిఐ 25 లక్షల టన్నుల గోధుమలను ఇ-వేలం ద్వారా పిండి మిల్లుల వంటి బల్క్ వినియోగదారు లకు అమ్మనుంది. గోధుమలను పిండిగా మార్చేందుకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతా లకు 2లక్షల టన్నులు, ఇతర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు 3 లక్షల టన్నులు సబ్సిడీపై ఇవ్వనున్నారు. ఇలా తీసుకున్న వారు కిలో రూ.29.50 కంటే ఎక్కువ ధరకు విక్రయించకూడదు. నేడో రేపో టెండర్లు పూర్తవుతాయని, బుధవారం ఇ-వేలం నిర్వహిస్తామని ఎఫ్‌సిఐ ఛైర్మన్ తెలిపారు. ఫిబ్రవరి 1న తొలి వేలం నిర్వహిస్తామని,మార్చి 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. క్వింటాల్‌కు రూ.2,350 రిజర్వ్ ధరతో పాటు సరుకు రవాణా ఛార్జీలతో గోధుమలను అంది స్తామని చెప్పారు. మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో సుమారు 5లక్షల టన్నులు, మహారాష్ట్రలో 4 లక్షల టన్నులు, రాజస్థాన్ లో 2.5 లక్షల టన్నులు, బీహార్‌లో 1.55 లక్షల టన్నులు, పశ్చిమ బెంగాల్‌లో 1.25 లక్షల టన్నులు, హార్యానాలో లక్ష టన్నులు గోధుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గోధుమలకు నిర్ణయించిన రిజర్వ్ ధర సముపార్జన ధరకు సమానమని, క్వింటాల్‌కు ఆర్థిక వ్యయం రూ.2,654 కంటే తక్కువగా ఉంటుం దన్నారు.

వారీ ఇ-వేలాన్ని ప్రారంభిస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలిపింది. దీని కింద 25 లక్షల టన్నుల గోధుమలను బల్క్ వినియోగదారులకు విక్రయించాలని ఎఫ్‌సిఐ భావిస్తోంది. పెరుగుతున్న గోధు మలు, గోధుమ పిండి ధరలను నియంత్రించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద బహిరంగ మార్కెట్ లో తన బఫర్ స్టాక్ నుంచి మూడు మిలియన్‌టన్నుల గోధుమలను విక్రయిస్తామని ప్రభుత్వం



వాణిజ్యం

# గూగుల్ ఆండ్రాయిడ్ ఫోన్లలో మార్పులు

**వాషింగ్టన్, జనవరి 29:** ఇప్పటి వరకు స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఇంటర్‌నెట్‌లో ఏమైనా సమాచారం వెతకాలంటే డీఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా గూగుల్ ఉంటోంది. కానీ ఇప్పుడు ఏ సర్వీస్ ద్వారా సమాచారం శోధించాలనేది పూర్తిగా వినియోగదారుని ఐచ్ఛికం కానుంది. ప్రస్తుతం ఈ అవకాశం ఉన్నా, వినియోగించుకోవాలంటే సెట్టింగ్స్ లోపలికి వెళ్లి పలు మార్పులు చేయాల్సి ఉంది. ఈ తరహా మార్పులను యూరప్ దేశాల్లో ఇప్పటికే గూగుల్ అమలుచేస్తోంది. ఈ మార్పు ద్వారా ఫోన్ తయారీదారులు ఆమోదించబడిన ఆండ్రాయిడ్ ఫోర్క్‌డ్ వెర్షన్‌లను రూపొందించే వెసులుబాటు లభిస్తుంది. తద్వారా భారత్‌లో స్థానికంగా తయారు చేయబడిన బార్‌ఓఎస్ ఇన్‌స్టాల్ చేసుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. అంటే ఆపరేటింగ్ సిస్టమ్స్ రూపొందించే మార్కెట్‌లో భారీ పోటీకి తెరతీసినట్లే. ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ అయినా, యాంటీ-ఫ్రాగ్మెంటేషన్ ఒప్పందాలు (ఎఎఫ్‌ఎ) అమలు చేయాలని గూగుల్ ఇప్పటి వరకు స్మార్ట్ ఫోన్ల తయారీదారులపై ఒత్తిడి తెచ్చేది. అంటే ఎఎఫ్‌ఎ మీద సంతకం చేస్తే గూగుల్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందే. దేశంలోని స్మార్ట్‌ఫోన్ తయారీదారులు ఇప్పుడు వ్యక్తిగత గూగుల్ యాప్‌లకు లైసెన్స్ ఇవ్వగలరు. గతంలో జిమెయిల్, గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఫే స్టోర్ ఇన్‌స్టాల్ చేయడానికి గూగుల్ మొబైల్ సర్వీసెస్ (జిఎంఎస్) లైసెన్స్ తప్పదు. ఇప్పటి నుంచి గంపగుత్తగా అనవసరమైన యాప్‌అన్నీ ఇన్‌స్టాల్ చేయకుండా, కావాల్సిన వాటికి మాత్రమే లైసెన్స్ ఇవ్వచ్చు. జిఎంఎస్ లైసెన్సింగ్ ఫీజు తగ్గడం వల్ల చౌక ధరలకే ఫోన్లను




అందించే అవకాశం లభిస్తుంది. యాప్ స్టోర్‌లో కొనుగోళ్లు చేసేటప్పుడు దేశంలోని వినియోగదారులు గూగుల్ పే కాకుండా ఇతర బిల్లింగ్ సిస్టమ్‌ను ఎంచుకోవడానికి గూగుల్ అనుమతిస్తుంది. లాభాల్లో ఎక్కువ వాటాను పొందేందుకు యాప్, గేమ్ డెవలపర్‌లకు ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. సేవా రుసుమును మాత్రమే గూగుల్ వసూలు చేస్తుంది.

# 19 సంస్థలకు సెబి ఝలక్


**ముంబై, జనవరి 29:** సుపీరియర్ ఫిన్‌లీస్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) షేర్లలో మోసపూరిత ట్రేడింగ్‌కు పాల్పడినందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి 19 సంస్థలను సెక్యూరిటీల మార్కెట్ నుంచి నిషేధించింది. చట్టవిరుద్ధంగా రూ.3.89 కోట్ల లాభాలను సొంతం చేసుకున్న విషయం సెబిదర్యాప్తు చేసింది. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్‌లు, వాణిజ్య వివరాలు, కాల్ డేటా రికార్డులు, వాట్సాప్ చాట్‌లు, ఆడియో కాల్ రికార్డింగ్‌ల ఆధారంగా నిషేధం విధించింది. ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు మొదట మార్కెట్ ప్లాట్‌ఫారమ్ నుంచి కొనుగోలు చేశారు. తర్వాత టెలిగ్రామ్ ఛానెల్‌లను నిర్వహించే వ్యక్తుల సహాయంతో, ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లను కొనుగోలు చేయాలని తప్పుడు ప్రచారం చేయించారు. ఇది నమ్మిన చాలా మంది ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు కొనుగోలు చేశారు. దీంతో




స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. దీంతో వారు ప్రాఫిట్ బుక్ చేసుకున్నారని సెబి దర్యాప్తులో తేలింది. "మిలియన్ల మంది ప్రజలు ఉపయోగిస్తున్న టెలిగ్రామ్, వాట్సాప్ మొదలైన సోషల్ మీడియా మెసేజింగ్ అప్లికేషన్‌లనుఉపయోగించడం ద్వారా ఎవరైనా తప్పుడు ప్రచారం చేయడం వల్ల రిటైల్ పెట్టుబడిదారులు నష్టపోతారని సెబి పేర్కొంది. రెగ్యులేటర్, ప్రైమా ఫేసీ, 14 ఎంటిటీల ఖాతాలకు పెద్ద మొత్తంలో చట్టవిరుద్ధమైన లాభాలు వచ్చినట్లు సెబి కనుగొంది. మిగిలిన ఐదు ఎంటిటీలు వారి ట్రేడింగ్ ఖాతాలలో చట్టవిరుద్ధమైన లాభాలను పొందేందుకు వీలు కల్పించాయని తెలిపింది.

# హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, జనవరి 29:** దేశంలో అనేక కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే చాలా కంపెనీలు తమ ఉద్యోగాలను తొలగించగా, అదే దారిలో మరి కొన్ని కంపెనీలు వస్తున్నాయి. దానితో పాటు ఆ ఉద్యోగులకు మరో పెద్ద సమస్య రాబోతోంది. ఈ ఉద్యోగులను కంపెనీ అందించిన పర్సనల్ హెల్త్ కవరేజ్ ప్లాన్ ఇప్పుడు మూసివేసి అవకాశాలున్నాయి. ఉద్యోగం మానేసిన తర్వాత అటువంటి సమయంలో ఉద్యోగుల కోసం వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ ప్రణాళిక గతంలో కంటే చాలా ముఖ్యమైనది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, షేర్‌చాట్, స్విగ్గితో సహా అనేక పెద్ద కంపెనీలలో తొలగింపులు జరుగుతున్నాయి. కంపెనీలు వేలాది మందిని ఉద్యోగాల నుంచి దూరం చేశాయి. మీడియా నివేదికల ప్రకారం, ఈ రిట్రెంచ్‌మెంట్‌లో తొలగించబడిన ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. అలాగే యజమాని అందించే ఆరోగ్య బీమాను కూడా కోల్పోయారు. ఈ పరిస్థితులలో తొలగించబడిన ఉద్యోగులకు వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ గతంలో కంటే చాలా ముఖ్యమైనదిగా మారింది. కరోనా మహమ్మారి కాలంలో ఆరోగ్య బీమా అనేది ముఖ్యమైనదిగా మారిపోయింది.




కోవిడ్ తర్వాత చాలా మంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకుంటున్నారు. ఇంతకుముందు వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీ సహాయంతో ఏదైనా తీవ్రమైన అనారోగ్యం లేదా ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు ఆర్థిక భద్రతను పొందుతారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా అవసరం. వ్యక్తిగత ఆరోగ్య బీమా కవరేజీ లేకుండా ఏదైనా వైద్య ఖర్చుల భారాన్ని వారు స్వయంగా భరించాలి. మెటా, అమెజాన్, గూగుల్, ఐబిఎం, మైక్రోసాఫ్ట్ వంటి పలు టెక్ కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై నలుగురిలో ముగ్గురు ఉద్యోగులు కోల్పోవాల్సి వస్తోందని నివేదికలు వెలువడుతున్నాయి. నలుగురు భారతీయులలో ముగ్గురు ఉద్యోగాలు కోల్పోతామనే భయంతో ఉన్నారు. ఇందులో ధనిక వర్గాల్లో 32 శాతం, 36-55 యేళ్లలోపు 30శాతం, జీత భత్యాల తరగతిలో 30శాతం ఉద్యోగాలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.